www.prajasakti.com

ప్రజాశక్తి

శుక్రవారం 29 ఆగస్టు 2025

5

ఏలూరు

చిన వెంకన్న దేవస్థానానికి బ్యాటరీ కారు బహుకరణ

ప్రజాశక్తి - ద్వారకాతిరుమల

ద్వారకాతిరుమల ఆలయానికి వచ్చే యాత్రికుల సౌకర్యార్థం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తరపున సుమారు ఆరు లక్షల విలువైన బ్యాటరీ కార్‌ను విరాళంగా దేవస్థానం కార్యనిర్వాహణాధికారి ఎన్‌వి ఎస్‌వి.మూర్తికి అందజేశారు. బ్యాంక్ అధికారులు, దేవస్థానం కార్యనిర్వహణాధికారి బ్యాటరీ కార్‌ను గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధికారులు సీతాక్షి సింగ్, పి.కాళిదాసు, లంక శ్రీనివాస్, టి.మీనారావు తదతరులు పాల్గొన్నారు.

ముంపులో పంట పొలాలు..!

అల్పపీడన ప్రభావంతో రెండు జిల్లాల్లో భారీ వర్షాలు

రెండు వేల ఎకరాల్లో వరి పంట మునక..

రైతుల కంట కన్నీరు

గోదావరి ఉరకలు, భద్రాచలం వద్ద 40 అడుగులకు నీటిమట్టం

పొంగిపొర్లుతున్న తమ్మిలేరు జలాశయం

ఉంగుటూరు నియోజకవర్గంలో మునిగిన పంట పొలాలు

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

బంగాళాఖాతంలో అల్పపీడన ప్రభావంతో గడిచిన రెండు రోజులుగా ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు వరిపొలాలు పెద్దఎత్తున ముంపుబారిన పడ్డాయి. వర్షాలు మరో రెండు రోజులు ఇదేవిధంగా కురిస్తే పెద్దఎత్తున పంటపొలాలు ముంపునకు గురై రైతులు తీవ్ర నష్టాలను చవిచూసే ప్రమాదం ఉంది. నీట మునిగిన పొలాలను చూసి రైతులు నిర్వేదానికి గురవుతున్నారు. భారీ వర్షాలతోపాటు ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న వరద నీటితో గోదావరి ఉధృతంగా ప్రవహిస్తోంది. ఇక ఏజెన్సీ తదితర ప్రాంతాల్లో వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. తమ్మిలేరు జలాశయానికి భారీస్థాయిలో వరద నీరు వచ్చి చేరుతుండటంతో ఏ క్షణంలోనైనా నీరు దిగువకు విడుదల చేసే పరిస్థితి ఉంది. అదే జరిగితే తమ్మిలేరు ఉగ్రరూపం దాల్చి ఏలూరు నగరం, కొల్లేరుకు మరోసారి వరద ప్రమాదం పొంచి ఉంది. బుధవారం రాత్రి నుంచి గురువారం ఉదయం వరకూ ఏలూరు జిల్లాలో సరాసరి వర్షపాతం 48.7 మిల్లీమీటర్లు నమోదైంది. ముసునూరు మండలంలో 135 మిల్లీమీటర్లు, కామవరపుకోటలో వంద, పోలవరంలో 82 మిల్లీమీటర్ల అత్యధిక వర్షపాతం నమోదైంది. పశ్చిమగోదావరి జిల్లాలో సరాసరి వర్షపాతం 40.05 మిల్లీమీటర్లు నమోదవ్వగా, పాలకొల్లు మండలంలో 84.4 మిల్లీమీటర్లు, భీమవరంలో 78.8 మిల్లీమీటర్ల అత్యధిక వర్షపాతం నమోదైంది. అల్పపీడన ప్రభావంతో కురుస్తున్న వర్షాలకు డెల్టాలోని వరి పొలాలు నీట మునుగుతున్నాయి. గురువారం సాయంత్రానికి పశ్చిమగోదావరి జిల్లాలో 980 ఎకరాల్లో వరి పొలాలు ముంపుబారిన పడినట్లు అధికారులు తేల్చారు. ఇది మరింత పెరగనున్నట్లు అంచనా వేస్తున్నారు. నరసాపురం, భీమవరం, ఆకివీడు మండలాల్లో పొలాలు ఎక్కువగా ముంపుబారిన పడ్డాయి. ఏలూరు జిల్లాలో ఇప్పటి వరకూ 1,184 ఎకరాల్లో వరి పొలాలు ముంపునకు గురయ్యాయి. అత్యధికంగా ఉంగుటూరు మండలంలో 637 ఎకరాలు, నిడమర్రులో 44 ఎకరాలు, భీమడోలులో 263 ఎకరాలు, పోలవరంలో 76 ఎకరాలు, ముదినేపల్లిలో 133 ఎకరాలు, మండవల్లి, కామవరపుకోట మండలాల్లో 30 ఎకరాల చొప్పున పొలాలు ముంపులో ఉన్నాయి. మొత్తం 40 గ్రామాల్లో పంట పొలాలు నీటమునిగాయి. దాదాపు 1,389 మంది రైతులు తమ పంటను కోల్పోయే పరిస్థితి నెలకొంది. ముంపునకు గురైన పొలాలకు సంబంధించి నష్టం అంచనాలు రూపొందించాలని ప్రభుత్వం నుంచి ఆదేశాలు వచ్చినట్లు వ్యవసాయ శాఖాధికారులు చెబుతున్నారు. వర్షాలు ఆగకపోతే రెండు జిల్లాల్లో పెద్దఎత్తున పంటను రైతులు నష్టపోయే ప్రమాదం కన్పిస్తోంది. ఇప్పటికే ఎకరాకు రూ.15 వేల వరకూ రైతులు పెట్టుబడులు పెట్టారు. ఈ పరిస్థితుల్లో పంట మునిగితే తిరిగి నాట్లు వేసే పరిస్థితీ లేకుండాపోయింది. దీంతో రైతులు తీవ్ర నష్టాలను చవిచూడాల్సి వస్తోంది. ప్రభుత్వం రైతులను అన్నివిధాలుగా ఆదుకోవాలని అన్నదాతలు కోరుతున్నారు.

గోదావరి ఉధృతం.. తమ్మిలేరు ఉరకలు

కొద్దిరోజుల క్రితం గోదావరికి వరద పోటెత్తి తగ్గుముఖం పట్టింది. పట్టుమని పది రోజులు గడవకముందే గోదావరి మరోసారి ఉగ్రరూపం దాల్చింది. భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం గురువారం సాయంత్రానికి 40 అడుగులకు చేరింది. శుక్రవారం ఉదయానికి 43 అడుగులకు చేరితే మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసే పరిస్థితి కన్పిస్తోంది. పోలవరం ప్రాజెక్టు స్పిల్‌వే నుంచి ఏడు లక్షలకుపైగా క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. మరోసారి వరద పోటెత్తడంతో కుక్కునూరు, వేలేరుపాడు మండలాల్లోని పోలవరం నిర్వాసితులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. వరద ఉధృతి పెరిగితే గ్రామాలను ఖాళీ చేసే పరిస్థితి ఏర్పడనుంది. ఈ సీజన్‌లో గోదావరికి వరద రావడం మూడోసారి కావడంతో విలీన మండలాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నిర్వాసితులకు పరిహారం ఇచ్చి, పునరావాసం కల్పించకపోవడం వల్లే ఇటువంటి పరిస్థితి ఏర్పడిందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. భారీ వర్షాలకు తమ్మిలేరుపై ఉన్న నాగిరెడ్డిగూడెం ప్రాజెక్టు నీటిమట్టం 341.38 అడుగులకు చేరింది. ప్రస్తుతం 600 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉండగా 58 క్యూసెక్కుల అవుట్‌ఫ్లో ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. వర్షాలకు తమ్మిలేరు జలాశయం నిండుతోంది. దీంతో కొల్లేరుకు మరోసారి వరద వచ్చే పరిస్థితులు నెలకొన్నాయి. వరదల నేపథ్యంలో అధికారులు కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేసి 24 గంటలూ పర్యవేక్షిస్తున్నారు. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఏలూరుతోపాటు జిల్లాలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లన్నీ నీట మునగడంతో జనం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

మరో విద్యుత్ పోరాటానికి సిద్ధం కావాలి

నినదిస్తున్న వామపక్షాలు, ప్రజాసంఘాల నేతలు, కార్యకర్తలు, ప్రజలు

ప్రజాశక్తి - ఏలూరుఅర్బన్

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన విద్యుత్ సంస్కరణల చట్టం రద్దు, కూటమి ప్రభుత్వ విద్యుత్ భారాలకు వ్యతిరేకంగా మరో విద్యుత్ పోరాటానికి సన్నద్ధం కావాలని నేతలు పిలుపునిచ్చారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో బషీరాబాగ్ విద్యుత్ పోరాటంలో ప్రభుత్వ దాడిలో ప్రాణాలు కోల్పోయిన రామకృష్ణ, బాలస్వామి, విష్ణువర్ధన్‌రెడ్డిలకు ప్రజా సంఘాల ఐక్య కార్యాచరణ వేదిక ఆధ్వర్యంలో ఏలూరు పాత బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళు లర్పించారు. 2000వ సంవత్సరం ఆగస్టు 28న బషీర్‌బాగ్ కాల్పులకు, ప్రస్తుత విద్యుత్ భారాలకు నిరసనగా గురువారం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్నుద్దేశించి సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి, ఐఎఫ్‌టియు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి బద్దా వెంకట్రావు, సిపిఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణచైతన్య మాట్లాడుతూ పెంచిన విద్యుత్ ఛార్జీలను రద్దు చేయాలని కోరుతూ నాడు ప్రజలు ఉద్యమాన్ని చేపట్టిన నేపథ్యంలో అప్పటి టిడిపి ప్రభుత్వం పాశవికంగా విరుచుకుపడి ముగ్గురు ప్రాణాలను బలిగొందన్నారు. నాడు ప్రపంచ బ్యాంకు ఏజెంట్‌గా పని చేసిన చంద్రబాబు, నేడు అదానీకి జీతగాడిగా పని చేస్తున్నాడనటంలో అతిశయోక్తి లేదన్నారు. గద్దెనెక్కక ముందు ప్రజలకు స్మార్ట్ మీటర్లు వద్దు, పాత మీటర్లే ముద్దు అని నినదించిన బాబు సర్కార్ నేడు మాట మార్చి విద్యుత్ భారాలు మోపుతూ, స్మార్ట్ మీటర్లు బిగించడం దారుణమన్నారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా మరో విద్యుత్ ఉద్యమాన్ని చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కూటమి ప్రజలకు ఇచ్చిన ఎన్నికల హామీలను అమలు చేయాలని, మోడీ తీసుకొచ్చిన నూతన విద్యుత్ సంస్కరణలు చట్టాన్ని ఉపసంహరించుకోవాలని, ప్రజలపై భారం మోపుతూ బిగిస్తున్న అదానీ స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ఐఎఫ్‌టియు జిల్లా సహాయ కార్యదర్శి యర్రా శ్రీనివాసరావు, ఎఐటియుసి నాయకులు ఉప్పులూరి హేమశంకర్, సిఐటియు నాయకులు పంపన రవికుమార్ విద్యుత్ అమరవీరులకు ఘన నివాళులర్పిస్తూ వారి ఆశయ సాధన, లక్ష్యం కోసం పని చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో వివిధ సంఘాల జిల్లా నేతలు బండి వెంకటేశ్వరరావు, డిఎన్‌విడి.ప్రసాద్, పి.వి.రామకృష్ణ, కె.శ్రీనివాస్, జె.గోపీ, ఎ.శ్యామలారాణి తదితరులు పాల్గొన్నారు.

మిగిలిన వార్తలు 6లో

డ్వాక్రా సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేయాలి

సెర్ప్ కార్యక్రమాలను సమీక్షించిన కలెక్టర్ కె.వెట్రిసెల్వి

ప్రజాశక్తి - ఏలూరు

జిల్లాలో డ్వాక్రా సంఘాలను ఆర్థికంగా మరింత బలోపేతం చేయడం ద్వారా మహిళల సాధికారతకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్లోని గౌతమి సమావేశపు హాలులో గురువారం గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ వార్షిక రుణ ప్రణాళిక, డ్వాక్రా సంఘాల జీవనోపాధి కార్యక్రమాలపై అధికారులతో ఆమె సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో వ్యవసాయ, అనుబంధ రంగాల్లో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు అనువైన వాతావరణం ఉందని, ముఖ్యంగా ఉద్యానవనాలు, మత్స్య శాఖల ద్వారా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటులో డ్వాక్రా సంఘాల మహిళలకు ప్రాధాన్యత ఇచ్చేలా చూడాలన్నారు. జిల్లాలోని 41,525 స్వయం సహాయక సంఘాలకుగాను 39,396 సంఘాలు రూ.1688 కోట్లతో సూక్ష్మ రుణ ప్రణాళికలు అందించారని, వారికి రుణాలు అందించేలా చర్యలు తీసుకోవాలని, వారు దరఖాస్తు చేసిన స్వయం ఉపాధి యూనిట్లు వెంటనే ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

వ్యవసాయం, ఉద్యాన విభాగంలో ప్రకృతి వ్యవసాయంలో మహిళా రైతులను ప్రోత్సహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో డ్వాక్రా సంఘాల మహిళలతో ఫార్మర్ ప్రొడ్యూసర్స్ ఆర్గనైజేషన్స్ ఏర్పాటు చేసి, పాడి పశువుల కొనుగోలు, గొర్రెలు, మేకలు కొనుగోలుకు, ఆక్వా రంగంలో ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. డ్వాక్రా సంఘాల ఉత్పత్తులకు ఆన్‌లైన్ మార్కెటింగ్ సౌకర్యాలు మరింత మెరుగుపడేలా కృషి చేయాలన్నారు. వ్యవసాయంలో డ్రోన్ల వినియోగం పెరగాలని, రాష్ట్ర ప్రభుత్వం అందించే సబ్సిడీతో లబ్ధిదారులకు శిక్షణ అందించి డ్రోన్లు మంజూరు చేయాలన్నారు. సమావేశంలో డిఆర్‌డిఎ పీడీ ఆర్.విజయరాజు, వ్యవసాయాధికారి హబీబ్ భాషా, జిల్లా ఉద్యాన శాఖాధికారి రామ్మోహన్, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ సుబ్రహ్మణ్యేశ్వరరావు, పశుసంవర్ధక శాఖాధికారి డాక్టర్ గోవిందరాజులు, నాబార్డ్ ఏజిఎం అనిల్‌కాంత్, ఎల్‌డిఎం నీలాద్రి పాల్గొన్నారు.

గోదావరికి మళ్లీ వరద

కుక్కునూరు మండలంలో..

ప్రజాశక్తి - కుక్కునూరు రూరల్

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలోని వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. దీంతోపాటు ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు ప్రాజెక్టులు నిండుకుండలా మారాయి. ప్రాజెక్టుల్లో సామర్థ్యానికి మించి ఉన్న నీటిని గేట్లు ఎత్తి దిగువకు వదలడంతో గోదావరికి వరద నీరు పోటెత్తుతోంది. దీంతో గోదావరికి గంట గంటకు వరద ఉధృతి పెరుగుతుంది. ఇప్పటికే గత 13 రోజులుగా కుక్కునూరు-దాచారం మధ్య ఉన్న గుండేటి వాగు కాజ్‌వే ముంపులోనే ఉంది. దీంతో వాగు అవతల ఉన్న 12 గ్రామాలకు 13 రోజులుగా రాకపోకలు నిలిచిపోయే ఉన్నాయి. ఆయా గ్రామాల ప్రజలు, విద్యార్థులు, వ్యాపారులు, రైతులు మండల కేంద్రానికి రావాలంటే 15 కిలోమీటర్లు చుట్టు తిరిగి రావాల్సిన దుస్థితి ఏర్పడింది. భద్రాచలంలో బుధవారం 29 అడుగులు ఉన్న గోదావరి ఉధృతంగా పెరిగి గురువారం సాయంత్రానికి 38.6 అడుగులకు చేరుకుంది. గోదావరికి వరద పెరుగుతుండటంతో లోతట్టు ప్రాంతాల ప్రజలను మండల అధికారులు అప్రమత్తం చేస్తున్నారు.

వేలేరుపాడు రూరల్: మండలంలోని లోతట్టు ప్రాంతాలైన రేపాకగొమ్ము, రుద్రంకోట, తాట్కూరుగొమ్ము, కోయిదా తదితర గోదావరి పరివాహక ప్రాంతాలను వరద భయం వెంటాడుతోంది. మండల కేంద్రం నుంచి కొయిదా వెళ్లే మార్గంలో ఎడవల్లి వద్ద ఉన్న ఎద్దు వాగు కాజ్‌వే మరోసారి నీట మునిగింది. దీంతో యడవల్లి, కోయిదా, కట్కూరు తదితర సుమారు 15 గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి.

వేలేరుపాడు మండలంలో

పట్టణంలో శాశ్వత అభివృద్ధి కావాలి

తాత్కాలిక పనులతో ప్రయోజనం శూన్యం - మున్సిపల్ కౌన్సిలర్ల డిమాండ్

ప్రజాశక్తి - నూజివీడు టౌన్

పట్టణంలో శాశ్వత ప్రాతిపదికన అభివృద్ధి పనులు తక్షణమే చేపట్టాలని మున్సిపల్ కౌన్సిలర్లు డిమాండ్ చేశారు. మున్సిపల్ సమావేశ మందిరంలో ఛైర్‌పర్సన్ రామిశెట్టి త్రివేణి దుర్గ అధ్యక్షతన గురువారం సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వైస్ ఛైర్మన్ పగడాల సత్యనారాయణ, టిడిపి ఫ్లోర్ లీడర్ చెరుకూరి దుర్గాప్రసాద్ మాట్లాడుతూ చిన్నపాటి వర్షానికి నూజివీడు పట్టణంలో చెరువును తలపించే విధంగా నీళ్లు నిలుస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంజినీరింగ్ విభాగానికి చెందిన అధికారులు తక్షణమే పట్టణంలో పరిశీలన సాగించాలన్నారు. ప్రణాళికాబద్ధంగా శాశ్వత ప్రాతిపదికన అభివృద్ధి పనులు చేపట్టాలని సూచించారు. అవసరం మేరకు మంత్రి కొలుసు పార్థసారథి సహాయ సహకారాలు తీసుకునేందుకు ముందడుగు వేయాలన్నారు. మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు రామిశెట్టి మురళీకృష్ణ కుమార్ స్పందిస్తూ పట్టణంలోని దాదాపు అన్ని ప్రాంతాల్లో ఇదే పరిస్థితి ఉన్నదన్నారు. లోతట్టు ప్రాంతాలను ముందుగా గుర్తించి, డ్రెయినేజీల్లో నీళ్ల నిలవకుండా తక్షణ చర్యలు చేపట్టేందుకు కార్యాచరణ రూపొందిస్తున్నట్లు చెప్పారు. పట్టణ సుందరీకరణ కోసం ప్రభుత్వం అందించే నిధులతో పనులను త్వరితగతిన చేపట్టనున్నట్లు వెల్లడించారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ వెంకటరామిరెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వైస్‌ఛైర్మన్ పగడాల సత్యనారాయణ

వైసిపి సభ్యుల వాకౌట్

మున్సిపల్ సమావేశం నుంచి వైసిపి కౌన్సిలర్లు వాకౌట్ చేశారు. సమావేశానికి మున్సిపల్ శాఖ మినహా మిగిలిన శాఖలకు చెందిన అధికారులు ఎవరూ హాజరు కాకపోవడంతో సమస్యలపై ఎవరు స్పందిస్తారని వైసిపి కౌన్సిల్ సభ్యులు నవుడు నాగమల్లేశ్వరరావు, మరో ఇద్దరు సభ్యులు వాకౌట్ చేసి వెళ్లిపోయారు.

వీడని వర్షం.. జనావాసాల్లోకి నీళ్లు

ముసునూరు: వలసపల్లి రోడ్డులో పొంగిన వాగు

ప్రజాశక్తి - ముసునూరు

అల్పపీడన ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు మండలంలో జనజీవనం స్తంభించింది. ముసునూరు, కొర్లగుంట తదితర ప్రాంతాల్లో వరి పొలాలు, అరటి తోటలు దెబ్బతిన్నాయి. రమణక్కపేటలోని లోతట్టు ప్రాంతంలోని ఇళ్లలోకి వర్షపు నీరు చేరింది.

కుక్కునూరు: ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలు జనజీవనాన్ని అస్తవ్యస్తం చేశాయి. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి.

ముదినేపల్లి: మండలంలో బుధవారం కురిసిన వర్షానికి పల్లపు ప్రాంతాలు జలమయమయ్యాయి. పల్లపు ప్రాంతాల్లో వర్షపు నీరు చేరి ప్రజల అవస్థలు పడ్డారు. పలు కాలనీలోని ఇళ్లల్లోకి, పల్లపు ప్రాంతాల్లోని ఇళ్లల్లోకి వర్షపు నీరు చేరింది. ముదినేపల్లితో పాటు మండలంలోని పలు గ్రామాల్లో వర్షానికి రోడ్లు జలమయమయ్యాయి.

డిఎస్‌సి అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

మెగా డిఎస్‌సి 2025 మెరిట్ లిస్ట్ ఆధారంగా కాల్ లెటర్స్ వచ్చిన అభ్యర్థులకు గురువారం స్థానిక సిఆర్‌రెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో సర్టిఫికెట్ల పరిశీలన ప్రారంభమైంది. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా 1074 పోస్టులు ఉండగా అందులో 420 సెకండరీ గ్రేడ్ టీచర్స్, 656 స్కూల్ అసిస్టెంట్ పోస్టులు ఉన్నాయి. గురువారం ఉదయానికి 804 మందికి మాత్రమే కాల్ లెటర్స్ వచ్చాయని, మిగిలినవారికి గురువారం రాత్రికి కాల్ లెటర్స్ వచ్చే అవకాశం ఉందని విద్యాశాఖాధికారులు చెబుతున్నారు. గురువారం సాయంత్రం 6 గంటల సమయానికి సుమారు 400 మందికి వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తయినట్లు, ఈ ప్రక్రియ శుక్రవారం కూడా కొనసాగనున్నట్లు అధికారులు తెలిపారు. అయితే కాల్‌లెటర్స్ విషయంలో అనేక అవకతవకలు జరిగినట్లు, మెరిట్ లిస్టులో ఉన్నప్పటికీ తమకు కాల్ లెటర్స్ రాలేదని, దీనిపై సమాధానం చెప్పే అధికారులే లేరని, జిల్లా విద్యాశాఖ అధికారులను అడుగుతుంటే మెరిట్ లిస్ట్ అంత కమిషనరేట్ పరిధిలో రూపొందించారంటున్నారని పలువురు అభ్యర్థులు వాపోతున్నారు. కాల్ లెటర్స్ వచ్చిన వారికి మాత్రమే ఇక్కడ సర్టిఫికెట్ వెరిఫికేషన్ చేస్తున్నారని తెలిపారు. మెరిట్ లిస్టులో తమకు వచ్చిన ర్యాంక్ ప్రకారం రిజర్వేషన్ ఆధారంగా కచ్చితంగా తమకు కాల్ లెటర్ రావాల్సి ఉందని, తమ కంటే ఎక్కువ ర్యాంకు వచ్చిన అభ్యర్థులకు కాల్ లెటర్స్ వచ్చాయని, రిజర్వేషన్లలోనే అవకతవకలు జరిగినట్లు అభ్యర్థులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంలో జిల్లా ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని తమకు న్యాయం చేయాలని కోరుతున్నారు. ఈ విషయంపై అధికారులను వివరణ కోరితే ఇంకా 200 మందికి పైగా కాల్ లెటర్స్ రావాల్సి ఉందని, శుక్రవారం నాటికి వచ్చే అవకాశం ఉందని చెబుతున్నారు.

సర్టిఫికెట్లు పరిశీలిస్తున్న డిఇఒ

యూరియా కొరత లేదు

జిల్లా వ్యవసాయాధికారి హబీబ్‌భాషా

ప్రజాశక్తి - భీమడోలు

జిల్లాలో యూరియా కొరత లేదని, రైతులు తమ అవసరాల మేరకు మాత్రమే యూరియా తీసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి హబీబ్ భాషా సూచించారు. యూరియా కొరతను నివారించేందుకు, అందరికీ అవసరమైన యూరియా అందుబాటులో ఉంచేందుకు ఒక ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను అమలు చేస్తున్నామన్నారు. ఆయన గుండుగొలనులో గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా ఎరువులు పురుగుమందుల దుకాణాలను తనిఖీ చేశారు. స్టాకు రిజిస్టర్లు, అమ్మకం బిల్లులతోపాటు క్షేత్రస్థాయిలో దుకాణాల్లో ఉండాల్సిన నిల్వలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల అవసరాల మేరకు, వ్యవసాయాధికారుల సిఫార్సు ప్రకారం దశలవారీగా అవసరమైన యూరియాను సరఫరా చేస్తుందన్నారు. సహకార సంఘాలు, ప్రయివేటు డీలర్ల వద్ద నిల్వలు సిద్ధంగా ఉన్నాయన్నారు. డీలర్లు సైతం రైతులకు వారికి గల పొలం విస్తీర్ణం ఆధారంగా అవసరం మేరకు మాత్రమే యూరియాను అందజేయాలని సూచించారు. భీమడోలు వ్యవసాయ అధికారి ఉషారాణి మాట్లాడుతూ మండలంలో ప్రస్తుతం 72 టన్నుల యూరియా సహకార సంఘాల వద్ద, ప్రైవేటు డీలర్ల వద్ద అమ్మకాలకు సిద్ధంగా ఉందని తెలిపారు.

తనిఖీలు నిర్వహిస్తున్న జెడి

కుంగిన రోడ్డు

లాల్వ డ్రెయిన్‌పై కుంగిన రోడ్డు

కలిదిండి-కైకలూరు మధ్య నిలిచిన రాకపోకలు

ప్రజాశక్తి - కలిదిండి

లాల్వ డ్రెయిన్‌పై రోడ్డు కూలిపోవడంతో కైకలూరు-కలిదిండి మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. నాలుగు వంతుల్లో మూడు వంతులు రోడ్డు భాగం కూలింది. మిగిలిన భాగంపై నుండి ద్విచక్ర వాహనదారులు ప్రమాదభరితంగా రాకపోకలు సాగిస్తున్నారు. మూడేళ్ల క్రితం కురిసిన అధిక వర్షాల సమయంలో 50 ఏళ్ల క్రితం నిర్మించిన వంతెన కూలిపోయింది. తూములు పెట్టి, దానిపై మట్టి పోసి, తారు రోడ్డు నిర్మించారు. అప్పటి నుండి శాశ్వత వంతెన నిర్మించాలని ప్రజలు కోరుతున్న పట్టించుకున్న నాథుడే కరువయ్యాడు. ఆటోలు, భారీ వాహనాలు కోరుకొల్లు మీదుగా కైకలూరు రాకపోకలు సాగిస్తున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతున్నారు.

లోతట్టు ప్రాంతాల్లో సబ్ కలెక్టర్ పర్యటన

ప్రజాశక్తి - నూజివీడు టౌన్

పట్టణ పరిధిలోని పలు ప్రాంతాలు, తుక్కులూరు గ్రామంలో లోతట్టు ప్రాంతాలను సబ్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న గురువారం పరిశీలించారు. నూజివీడు పట్టణంలోని రామాయమ్మారావుపేట, ఎన్‌టిఆర్ కాలనీ, ఎంప్లాయిస్ కాలనీ, డాక్టర్ ఎంఆర్.అప్పారావు కాలనీ తదితర లోతట్టు ప్రాంతాలను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ డ్రెయినేజీల్లో భారీగా నిల్వ ఉన్న సిల్ట్‌ను తక్షణమే తొలగించాలన్నారు. వర్షపు నీరు ఏమాత్రం నిల్వ లేకుండా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి, తక్షణ సాయం అందించాలని అధికారులను ఆదేశించారు.

ఇద్దరికి డెంగీ లక్షణాలు

ప్రజాశక్తి - ముసునూరు

మండలంలోని వేల్పుచర్ల గ్రామంలో ఇద్దరు బాలికలకు డెంగీ లక్షణాలు కనిపించినట్లు పిహెచ్‌సి వైద్యాధికారి షకీనా ఇవాంజిలిన్ తెలిపారు. గురువారం మండలంలోని వేల్పుచర్ల గ్రామానికి చెందిన దీక్షిత, గీతిక అనే ఇద్దరికి డెంగీ జ్వర లక్షణాలు కనిపించినట్లు వైద్యులు తెలిపారు.

చిన్న వెంకన్న సన్నిధికి వెళ్తుండగా..!

చెట్టు పడి మోటారు సైక్లిస్టు దుర్మరణం

ప్రజాశక్తి - ద్వారకాతిరుమల

చిన వెంకన్న దర్శనానికి వెళ్తున్న మోటారు సైక్లిస్టు అనూహ్య ప్రమాదానికి గురై ప్రాణాలు కోల్పోయిన ఘటన గురువారం చోటుచేసుకుంది. గురువారం ఉదయం మోటారు సైకిల్‌పై అత్తిలికి చెందిన కె.వెంకటసుబ్బారావు తన భార్య, కుమారునితో ద్వారకాతిరుమల బయల్దేరారు. వీరు సూర్యచంద్రరావుపేట వద్దకు వచ్చేసరికి భారీ వర్షం, గాలులకు రోడ్డుపక్కనున్న చెట్టు విరిగి వారిపై పడింది. ఈ ప్రమాదంలో మోటారు సైకిల్ నడుపుతున్న వెంకట సుబ్బారావు మెడపై చెట్టు బలంగా పడడంతో తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు హుటాహుటీన స్పందించి అంబులెన్స్‌లో ఏలూరులోని ఆశ్రం ఆసుపత్రికి తరలించారు. అయితే కొద్దిసేపటికే సుబ్బారావు మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. భీమడోలు సిఐ విల్సన్, ద్వారకాతిరుమల ఎస్ఐ సుధీర్ సంఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఫైర్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని రోడ్డుకు అడ్డంగా ఉన్న చెట్టును కట్ చేసి తొలగించారు.

అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలి

ఎంపీ పుట్టా మహేష్ కుమార్

ప్రజాశక్తి - ఏలూరు సిటీ

అల్పపీడనం – వాయుగుండం ప్రభావంతో వచ్చే మూడు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది, మరోవైపు గోదావరి వరద ఉధృతి పెరుగుతున్న నేపథ్యంలో ప్రజల ప్రాణాలు, ఆస్తులను రక్షించేందుకు సంబంధిత అధికార యంత్రాంగం ముందస్తు చర్యలు తీసుకోవాలని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఆదేశించారు. గోదావరి పరివాహక మండలాల్లోని గ్రామాల్లో నీటి మట్టం పెరుగుతున్న దృష్ట్యా, ప్రజలు నదీ తీరాలకు వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. భారీ వర్షాల నేపథ్యంలో గణేష్ మండపాల నిర్వాహకులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఏలూరు జిల్లాకు ఆరెంజ్ అలెర్ట్ జారీ, గత అనుభవాల నేపథ్యంలో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపీ అధికారులను కోరారు. కుక్కునూరు, వేలేరుపాడు సహా ఏలూరు జిల్లాలో వరద ప్రభావిత మండలాలు, లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. ఏలూరు పట్టణంతో పాటు జిల్లా అంతటా ఎక్కడా డెంగ్యూ, మలేరియా, జ్వరాలు ప్రబలకుండా ఆరోగ్య వైద్యశాఖ అధికారులు తక్షణం చర్యలు చేపట్టాలని, అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ప్రజలకు శుద్ధి చేసిన తాగునీరు, పాలు, పాల పొడి, అత్యవసర మందులు, ఆహార సరఫరా తక్షణం అందించేందుకు ఏర్పాట్లు చేయాలని సూచించారు. అత్యవసరమైతే ఏలూరు కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ నెంబర్ 1800–233–1077, 94910 41419 ఫోన్ నెంబర్ల లేదా ఏలూరు ఎంపీ క్యాంపు కార్యాలయ నెంబర్లు 91 96181 94377, 91 98855 19299కు కాల్ చేయాలని తెలిపారు.

అభివృద్ధికి అంకురార్పణ చేస్తున్నాం

సీసీ రోడ్ల పనులకు ఎంఎల్ఎ, మేయర్ శంకుస్థాపన

ప్రజాశక్తి - ఏలూరు సిటీ

రాష్ట్రానికి నిధులను రాబడుతూనే, అభివృద్ధికి అంకురార్పణ చేస్తున్నామని ఎంఎల్ఎ బడేటి చంటి తెలిపారు. ఏలూరులోని బిడి కాలనీ గట్టు నుండి జంగారెడ్డిగూడెం మెయిన్ రోడ్డు వరకూ 28, 49 డివిజన్ల పరిధిలో నాబార్డ్ నిధులు కోటి 60 లక్షల రూపాయలతో చేపట్టిన అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ఎంఎల్ఎ చంటి, నగర మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు గురువారం శంకుస్థాపన చేశారు. అనంతరం శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ మేరకు స్థానికుల సమస్యలను తెలుసుకున్న ఎంఎల్ఎ వాటి పరిష్కారానికి చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఎంఎల్ఎ మాట్లాడుతూ వివిధ గ్రాంట్లతో ఏలూరు నగరంలో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టినట్లు చెప్పారు. ప్రత్యేక ప్రణాళికతో ముందుకెళ్తున్నామని తెలిపారు. మేయర్ నూర్జహాన్ మాట్లాడుతూ ఎంఎల్ఎ చంటి సారథ్యంలో ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గం శరవేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు. ఈ కార్యక్రమంలో 28వ డివిజన్ కార్పొరేటర్ తంగిరాల అరుణ సురేష్, 49వ డివిజన్ కార్పొరేటర్ దేవరకొండ శ్రీనివాస్, మాజీ డిప్యూటీ మేయర్ నెరుసు గంగరాజు, క్లస్టర్ ఇన్‌ఛార్జి రెడ్డి నాగరాజు, నేతలు మాట్లాడారు.

ఎరువుల దుకాణంలో జెడిఎ తనిఖీలు

ఉంగుటూరు: ఉంగుటూరులో మన గ్రోమోర్ ఎరువుల షాపులో జిల్లా వ్యవసాయ అధికారి హబీబ్ భాష గురువారం తనిఖీ చేశారు. ఎరువుల అమ్మకాలు సరిగ్గా ఉన్నాయా లేదా అని పరిశీలించారు. యూరియా సరఫరా, నిల్వలు, అమ్మకాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. యూరియా వ్యవసాయ రైతులకు మాత్రమే ఇవ్వాలని వ్యవసాయేతర అవసరాలకు ఇవ్వకూడదని ఆదేశించారు. అలాగే అమ్మకాలు ప్రతిరోజూ ఇ-పోస్‌లో నమోదు చేసిన తరువాతే రైతులకు అమ్మాలని సూచించారు. ఈ తనిఖీలో మండల వ్యవసాయ అధికారి ప్రవీణ్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

ముక్కంపాడు రోడ్డు వేయండి : ఎంఎల్ఎ

చింతలపూడి: ముక్కంపాడు రోడ్డు త్వరగా వేయాలని అధికారులను ఎంఎల్ఎ సొంగా రోషన్‌కుమార్ ఆదేశించారు. 70 సంవత్సరాలుగా రోడ్డు లేక, వర్షం వస్తే రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నామని ముక్కంపాడు గ్రామస్తులు ఎంఎల్ఎ కార్యాలయం వద్ద వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ నాయకులతో మాట్లాడి ముందు రోడ్డు వేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. దీంతో వారు ఎంఎల్ఎకు కృతజ్ఞతలు తెలిపారు.

వృద్ధునిపై పిచ్చి కుక్క దాడి

బుట్టాయగూడెం: రామన్నగూడెంలో గురువారం ఓ పిచ్చి కుక్క వృద్ధుడు షేక్ హైదర్ (70)పై దాడి చేసింది. తీవ్రంగా గాయపడిన బాధితుడిని కుటుంబ సభ్యులు బుట్టాయగూడెం ప్రభుత్వాసుపత్రికి తరలించి వైద్యం చేయించారు. నిమ్మలగూడెం పంచాయతీ పరిధిలో సుమారు 200లకుపైగా కుక్కలు తిరుగుతూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయని తెలిపారు. అయినా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

నూజివీడులో..

కుక్కునూరు రూరల్..

భీమడోలులో..

నిడమర్రులో..

విద్యుత్ భారాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలి

అమరవీరుల సంస్మరణ కార్యక్రమాల్లో నేతలు

ప్రజాశక్తి - భీమడోలు

విద్యుత్ ఉద్యమ అమరవీరుల సంస్మరణ సందర్భంగా సిపిఎం ఆధ్వర్యంలో పాతూరులో విద్యుత్ భారాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ నిర్వహించారు. తొలుత అమరవీరుల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కె.వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సభలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్ లింగరాజు మాట్లాడుతూ నాడు ప్రపంచబ్యాంకు షరతులకు తలొగ్గి టిడిపి ప్రభుత్వం మోపుతున్న భారాలకు వ్యతిరేకంగా వామపక్షాలు పెద్దఎత్తున ఉద్యమించాయన్నారు. ఆ సందర్భంగా అమరులైన వారి త్యాగాల ఫలితంగా విద్యుత్ భారాలు ఉపసంహరించారు. తాజాగా కేంద్రం ఒత్తిడితో మోపుతున్న భారాల వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వాటిని ఉపసంహరించుకోని పక్షంలో గతంలో పంపినట్లు ఈసారి టిడిపి ప్రభుత్వం ఇంటికెళ్లడం ఖాయమని వ్యాఖ్యానించారు. కార్యక్రమంలో త్రిమూర్తులు, దుర్గారావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

టి.నరసాపురంలో..

కొయ్యలగూడెంలో..

చింతలపూడిలో..

బుట్టాయగూడెంలో..

నూజివీడు టౌన్: స్థానిక చిన గాంధీ బొమ్మ సెంటర్ వద్ద సిపిఎం, సిపిఐ, సిపిఐ (ఎంఎల్) లిబరేషన్, సిపిఐ (ఎంఎల్) ప్రజాపంథా ఆధ్వర్యంలో విద్యుత్ ఉద్యమ అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి.రాజు మాట్లాడుతూ చంద్రబాబు ఎన్నికల ముందు ఇచ్చిన హామీకి అనుగుణంగా విద్యుత్ భారాలను ఉపసంహరించి, స్మార్ట్ మీటర్లను తొలగించాలని, అదానీ కంపెనీతో ఒప్పందాలను రద్దు చేసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో 25 ఏళ్ల క్రితం సాగిన ఉద్యమం తరహాలో పోరాటం తప్పదని, నాడు కోల్పోయినట్లే ఈసారీ అధికారం కోల్పోక తప్పదని హెచ్చరించారు. సిపిఎం పట్టణ కార్యదర్శి ఎన్.ఆర్.హనుమాన్‌లు, సిపిఐ రాష్ట్ర నాయకులు చలసాని రామారావు, నియోజకవర్గ కార్యదర్శి నిమ్మగడ్డ నరసింహ, లిబరేషన్ నాయకులు బక్కయ్య, న్యూడెమోక్రసీ నాయకులు నాగరాజు మాట్లాడారు.

కుక్కునూరు రూరల్: విద్యుత్ అమరవీరుల సంస్మరణ సందర్భంగా వామపక్షాల ఆధ్వర్యంలో విద్యుత్ భారాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు వై.నాగేంద్రరావు, సిపిఐ మండల కార్యదర్శి కొన్నె లక్ష్మయ్య మాట్లాడారు. కార్యక్రమంలో సిపిఐ నేత కూరాకుల బాబూరావు, సిపిఎం నేతలు ఎస్‌కె.వలీపాషా, వైసిపి నేతలు రాయి సత్యనారాయణ, మల్లేష్, కాంగ్రెస్ నాయకులు గజ్జి రాజులు, వడ్డే రఘు పాల్గొన్నారు.

జీలుగుమిల్లి: అదానీ స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించాలని కోరుతూ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో స్థానిక జగదాంబ సెంటర్‌లో జాతీయ రహదారిపై నిరసన తెలిపారు. కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ నేత ఇ.భూషణం, సిపిఐ మండల కార్యదర్శి కారం దారయ్య, ప్రజాపంథా నేత కట్టం ముత్యాలరావు పాల్గొన్నారు.

టి.నరసాపురం: విద్యుత్ ఉద్యమ అమరవీరులకు సిపిఎం ఆధ్వర్యాన ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి సుధారాణి, నాయకులు గుడెల్లి వెంకట్రావు అమరుల చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పెంచిన విద్యుత్ ఛార్జీలు తగ్గించి, అదానీ స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కలపాల గాంధీ, బి.శంకర్, బి.దుర్గమ్మ పాల్గొన్నారు.

చింతలపూడి: విద్యుత్ భారాలకు వ్యతిరేకంగా బషీర్‌బాగ్ విద్యుత్ ఉద్యమ స్ఫూర్తితో పోరాడాలని వామపక్షాలు పిలుపునిచ్చాయి. స్థానిక సిపిఐ కార్యాలయం వద్ద విద్యుత్ అమరవీరుల సంస్మరణ సందర్భంగా విద్యుత్ భారాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ నిర్వహించారు. సిపిఐ మండల కార్యదర్శి తొర్లపాటి బాబు అధ్యక్షతన జరిగిన సభలో సిపిఎం మండల కన్వీనర్ పి.పాండురంగారావు, నేతలు ఆర్‌విఎస్.సత్యనారాయణ, డి.సత్యనారాయణ, సిపిఐ నేతలు కంచర్ల గురవయ్య, దొంతా కృష్ణ, తొర్లపాటి రాజు, తాడిగడప మాణిక్యాలరావు, మోర్తా లక్ష్మణరావు పాల్గొన్నారు.

ముసునూరు: విద్యుత్ భారాలను నిరసిస్తూ విద్యుత్ ఉద్యమ అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కొడవలి శ్రీనివాసరావు, నేతలు నాగేశ్వరరావు, ఏసు, నాగమణి, చిట్టెమ్మ తదితరులు పాల్గొన్నారు.

బుట్టాయగూడెం: స్థానిక సెంటర్లో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విద్యుత్ భారాలకు వ్యతిరేకంగా విద్యుత్ ఉద్యమ అమరవీరుల స్ఫూర్తితో పోరాడాలని ప్రతిజ్ఞ చేయించారు. పివైఎల్ నేత తగరం బాబూరావు, అఖిల భారత రైతుకూలీ సంఘం జిల్లా నాయకులు కారం రాఘవ, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి మొడియం నాగమణి మాట్లాడారు. విద్యుత్ భారాలను ఉపసంహరించని పక్షంలో మరో విద్యుత్ పోరాటం చేపడతామని కూటమి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు తెల్లం రామకృష్ణ, పిడిఎస్‌యు నాయకులు బన్నె వినోద్, గోగుల పండు, దువ్వెల గంగరాజు, కుంజా రవి, కబడ్డీ సోమరాజు, పూసం పేతురు, ప్రజలు పాల్గొన్నారు.

నిడమర్రు: విద్యుత్ భారాలకు వ్యతిరేకంగా మండలంలోని నిడమర్రు, భువనపల్లి, అడవికొలను గ్రామాల్లో ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. కోన శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సభల్లో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు నారపల్లి రమణరావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గవర సత్యనారాయణ, వెలగలేటి మోహన, కానూరు రాజు, లావేటి సోంబాబు, టెంకాల శ్రీనివాస్, గుణ్ణం రాము, లావేటి గణేష్, సంకు మురళీ, లావేటి చంద్రరావు పాల్గొన్నారు.

ఆగిరిపల్లి: స్థానిక పెద్ద కొటాయి సెంటర్‌లో సిపిఎం, ప్రజాసంఘాల ఆధ్వర్యాన విద్యుత్ ఉద్యమ అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. తొలుత అమరవీరులు రామకృష్ణ, విష్ణువర్ధన్, బాలస్వామి చిత్రపటాలకు పూలమాలలు వేశారు. అనంతరం విద్యుత్ భారాలకు వ్యతిరేకంగా, స్మార్ట్ మీటర్లు తొలగించాలని కోరుతూ నినదించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి.రాజు, సిఐటియు మండల కార్యదర్శి ఆర్.చంటి, వ్యవసాయ కార్మికసంఘ నాయకులు ఎస్.కోటేశ్వరరావు, సిపిఎం పట్టణ కార్యదర్శి ఎస్‌కె.జహాంగీర్ భాషా, ముఠా వర్కర్స్ యూనియన్ నాయకులు బి.కోటయ్య, ఎన్.రమేష్, కోటిలింగం పాల్గొన్నారు.

వేలేరుపాడురూరల్: విద్యుత్ భారాలను తక్షణమే రద్దు చేయాలని కోరుతూ అఖిలపక్షం ఆధ్వర్యంలో నిరసన, ప్రతిజ్ఞ చేపట్టారు. సిపిఐ మండల కార్యదర్శి బాడిశ రాము అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఎమ్‌డి.మునీర్, ఎంఎల్ ప్రజాపంథా మాస్‌లైన్ జిల్లా నాయకులు సిరికొండ రామారావు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు కొల్లూరి సత్యనారాయణ మాట్లాడారు. కార్యక్రమంలో వివిధ పార్టీల, సంఘాల నేతలు ఎర్ర మధు, కురిమెళ్ల వెంకటేశ్వరరావు, జాన్‌బాబు, మచ్చ చంద్రబాబు, సోడే కన్నారావు, సోడే మారయ్య, నిమ్మల రాంబాబు, సరియం నాగులు, సోడే సీతారాముడు, సీత మద్దాల సురేష్, వలగాని సమ్మయ్య, ఇబ్రహీం, షఫీ, భీమయ్య వెంకటస్వామి, శ్రీను, చంటి తదితరులు పాల్గొన్నారు.

కొయ్యలగూడెం: స్మార్ట్ మీటర్లు వద్దు.. పాత మీటర్లు ముద్దు అంటూ వామపక్షాల ఆధ్వర్యాన మెయిన్ రోడ్‌లో ధర్నా నిర్వహించారు. విద్యుత్ ఉద్యమ అమరవీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి తాడిగడప ఆంజనేయరాజు, సిపిఎం నాయకులు శుక్ల బోయిన రాంబాబు మాట్లాడారు.

ఎరువుల అక్రమ నిల్వలు సీజ్

విజిలెన్స్ అధికారి మీరయ్య

జీలుగుమిల్లి: ములగలంపల్లిలోని ఆర్‌కె ట్రేడర్స్, నాగరాజు ట్రేడర్స్‌కు చెందిన రెండు ఎరువుల దుకాణాల్లో విజిలెన్స్ అధికారి మీరయ్య ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం దాడులు చేశారు. ఈ దాడుల్లో సుమారు రూ.9.35 లక్షల విలువైన అక్రమ నిల్వలను గుర్తించినట్లు తెలిపారు. ఈ ఎరువులను సీజ్ చేసి దుకాణదారులపై 6ఎ కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎరువుల దుకాణాల్లో రైతులకు నాసిరకం ఎరువులు అమ్మితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇ-పాస్ ద్వారా ఎరువుల విక్రయాలు జరపాలని తెలిపారు. ఈ దాడుల్లో విజిలెన్స్ ఎస్ఐ నాగరాజు, ఎఐ కె.గంగాధర్, విజిలెన్స్ సిబ్బంది పాల్గొన్నారు.

మోటార్ సైకిల్ దొంగ అరెస్టు

ద్వారకాతిరుమల: శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థాన పరిసర ప్రాంతాల్లో ఇటీవల జరిగిన వరస మోటార్ సైకిల్ దొంగతనాలకు సంబంధించి స్థానిక పోలీస్ స్టేషన్లో వాహనదారులు ఫిర్యాదులపై కేసులు నమోదయ్యాయి. జిల్లా ఎస్‌పి కె.ప్రతాప్ శివకిషోర్ ఆదేశాల ప్రకారం ఎఎస్‌పి సూర్యచంద్రరావు, డిఎస్‌పి శ్రవణ్‌కుమార్ ఆధ్వర్యంలో భీమడోలు సిఐ యుజె.విల్సన్, ద్వారకాతిరుమల ఎస్ఐ టి.సుధీర్ తమ సిబ్బందితో కలిసి ఈ 27న ద్వారకాతిరుమల నుండి వెంకటకృష్ణాపురం గ్రామం వెళ్లే మార్గంలో పాడుపడిన రేకుల షెడ్‌లో ఉన్న చాత్రాయి మండలం పోలవరం గ్రామానికి చెందిన కోట రవిని అరెస్ట్ చేశారు. అతని వద్ద నుండి నాలుగు మోటార్ సైకిల్ స్వాధీనం చేసుకున్నారు. ముద్దాయి కోడిపందేలు, పేకాట వంటి వ్యసనాలకు బానిసై దొంగతనాలకు అలవాటు పడినట్లు, ముద్దాయిపై ఏలూరు టుటౌన్, చాత్రాయి పోలీస్ స్టేషన్లో కేసులు ఉన్నాయని, జైలుకు వెళ్లి వచ్చాడని ఎస్ఐ తెలిపారు.

దస్తావేజులు పోయినది

ఏలూరు జిల్లా నిడమరు మండలం అడవికొలను గ్రామ కాపురస్తులైన నిమ్మల ఆది శేషుబాబు తండ్రి సుబ్రహ్మణ్యం అను నేను నా యొక్క పొలం డాక్యుమెంట్స్ నెంబరు 18/2009 గల దస్తావేజులు (SRO గణపవరం సర్వేనెంబర్ 526/2,527/1,23/1) అడవికొలన నుండి నిడమర్రు మా బంధువులు ఇంటికి వెళ్లే మార్గమధ్యలో ఒరిజినల్ దస్తావేజులు మరియు జిరాక్స్‌తో సహా కవర్లో పెట్టుకుని బండికి తగిలించి వెళ్లే మార్గ మధ్యలో ఎక్కడ పడిపోయిందో తెలియదు దొరికిన వారు ఈ కింది నెంబర్‌కు తెలియ జేయవలసినదిగలరు.

నిమ్మల ఆదిశేషు బాబు, తండ్రి సుబ్రహ్మణ్యం అడవికొలను గ్రామం, నిడమర్రు మండలం ఏలూరు జిల్లా. సెల్ 9652537279

వేణుగోపాలస్వామి ఆలయ పాలకమండలి ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి - ఉంగుటూరు


వేణుగోపాలస్వామి దేవస్థానం పాలకమండలి ప్రమాణ స్వీకారం

కాగుపాడులో శ్రీబాల గోపాలస్వామి దేవస్థానం పాలకమండలి గురువారం కొలువుదీరింది. ఆలయ కార్యనిర్వహణ అధికారి కె.శ్రీనివాస్ ఆధ్వర్యంలో పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించారు. దేవస్థానం ట్రస్టు బోర్డు ఛైర్మన్‌గా రిటైర్డ్ బ్యాంకు అధికారి కడియాల రంగారావు, ఉపాధ్యక్షులుగా కడియాల రామచంద్రరావు, సభ్యులుగా ఈమని వెంకటలక్ష్మి, దుక్క కళావతి, గోపవరపు కృష్ణవేణి, అద్దంకి పెద్దిరాజు, దుక్క రామకృష్ణ, భీమవరపు రాజేశ్వరి బాధ్యతలు చేపట్టారు. అనంతరం పాలకమండలిని గ్రామస్తులు, కూటమి నాయకులు సత్కరించారు. కార్యాక్రమంలో నారాయణపురం సొసైటీ ఛైర్మన్ కడియాల రవిశంకర్, టిడిపి మండల అధ్యక్షుడు వేములపల్లి సుధీర్, నాయకులు ఇమ్మణ్ణి గంగాధర్, యడ్లపల్లి చంటి, పడవల మహంకాళిరావు, ఎవి.పురం సర్పంచి ధర్మారావు పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ అంకితభావంతో పనిచేయాలి

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

బాల్యవివాహాలను అరికట్ట డానికి ప్రతి ఒక్కరు అంకితభావంతో పనిచేయాలని ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాద్ అన్నారు. గురువారం అమీనాపేటలోని సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహంలో బాలికలకు బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా రత్నప్రసాద్ మాట్లాడుతూ బాల బాలికలు తమ తోటి విద్యార్థులు పాఠశాలకు లేదా కళాశాలకు హాజరు కాకపోతే వారి వివరాలను తెలుసుకొని ఉపాధ్యాయుల దృష్టికి తీసుకురావాలన్నారు. బాల్య వివాహాల విషయం ఎవరి దృష్టికైనా వస్తే 1098 లేదా 15100లకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

మాట్లాడుతున్న కె.రత్నప్రసాద్

కార్యక్రమంలో పానల్ న్యాయవాది పి.వెంకటేశ్వరరావు, వసతి గృహవార్డెన్ రాధాదేవి పాల్గొన్నారు.

అజయ్ డిజిటల్ స్టూడియో ప్రారంభం

ప్రజాశక్తి - ముసునూరు

మండలం పరిధిలోని గోపవరం గ్రామంలో తీరువిధుల సుధాకర శ్రీ వెంకటేశ్వరస్వామి కోవెల టెంపుల్‌లోని మెయిన్ రోడ్డు పక్కన ఉన్న దుకాణంలో అజయ్ డిజిటల్ ఫొటో స్టూడియో, జిరాక్స్ మెషిన్‌ను టిడిపి గోపవరం గ్రామ అధ్యక్షులు, సొసైటీ ఛైర్మన్ ఉప్పలపాటి గణేష్ గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు, మహిళలు పాల్గొన్నారు

వినాయక మండపాలు కళలకు నెలవు

ప్రజాశక్తి - ఉంగుటూరు

వినాయక మండపాల ద్వారా సాంస్కృతిక కళలు నేటికీ జనాలకు చేరువవుతున్నాయని ప్రముఖ మిమిక్రీ కళాకారుడు మణికంఠ అన్నారు. రావులపర్రు శ్రీరామ సర్కిల్ ఆధ్వర్యంలో శ్రీ వరసిద్ధి వినాయక మహోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. కమిటీ యూత్ ఆధ్వర్యంలో సినిమా ఫ్రేమ్, అనేక టీవీ షోల్లో చేసిన రాజమండ్రికి చెందిన మణికంఠ ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమం పిల్లల్ని ఎంతో ఆకర్షించింది. శ్రీ రామ యూత్ సర్కిల్ కమిటీ సభ్యులు మణికంఠను సత్కరించారు. కమిటీ సభ్యులు అన్నెపు గణేష్ మాట్లాడుతూ నేటి సమాజానికి కళలు చాలా అవసరమన్నారు.

CHANGE OF NAME

Kollabattula Ganesh, S/o.Kollabattula Muthylu, D.No.1-128/1, Pedapeta, Near Church, Machipuri Village, Veeravasaram Mandal, West Godavari District, Andhra pradesh-534207. I have Changed my name Kollabattula Ganapathi S/o.Muthylu (Old Name) to Kollabattula Ganesh, S/o.Muthylu (New Name). Hence forth Iam being Called Kollabattula Ganesh, S/o.Muthylu For all purposes.

బహిరంగ ప్రకటన

ఇందుమూలంగా యావత్ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మహారాజశ్రీ గౌరవ ప్రిన్సిపల్ జిల్లా జడ్జి వరంగల్ కోర్టులో...

M.V.O.P NO. 52 OF 2024

బొల్లం స్రవంతి ...వాది

మరియు

బి మోహన్ రావు మరియు ఇతరులు ...ప్రతివాదులు

పై దావా యందు వాది, ప్రతివాది నెం.1 అయిన బి మోహన్ రావు, S/o. మునియ్య, వయస్సు : మేజర్, వృత్తి : డ్రైవర్ ఆఫ్ ద క్రైమ్ వెహికిల్, నివాసం : 3-5A, పులపల్లి పాలకొల్లు, వెస్ట్ గోదావరి జిల్లా - 534260 గారికి కోర్టు నుండి మరియు రిజిస్టర్ పోస్టు ద్వారా నోటీసులు పంపించగా అవి ముట్టనందున ఈ బహిరంగ ప్రకటన ద్వారా తెలియజేయునది ఏమనగా పైన తెలిపిన దావాలో మీరు **తేది : 10-09-2025** రోజున ఉదయం **10.30 ని॥లకు** మీరు గానీ మీ తరపున న్యాయవాది గాని గౌరవ ప్రిన్సిపల్ జిల్లా జడ్జ్, వరంగల్ కోర్టు వారి ముందు హాజరు కాగలరు. లేని యెడల పరోక్షమున కోర్టు వారి నుండి ఉత్తర్వులు జారీ చేయబడును.

// గౌరవ కోర్టు వారి ఉత్తర్వులతో //

ఆడెపు దేవేందర్, అడ్వకేట్

ఇ.నెం. 17-3-258, ఉర్సుగుట్ట దగ్గర, కరీమాబాద్, వరంగల్, సెల్ : 8897585852

వేలం ప్రకటన

మహారాజశ్రీ నర్సాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

E.P.No:12/2024 in O.S.No:157/2016

Between:

DHR/వాది: అందే కృష్ణ తులసీరావు, S/o.వెంకన్న, కె.పి.పాలెం సౌత్, మొగల్తూరు మండలం, ప.గో.జిల్లా.

And

JDR/ప్రతివాది: మేకల వెంకటేశ్వరరావు, S/o.నారాయణరావు, కోమటితిప్ప, మొగల్తూరు మండలం, ప.గో.జిల్లా.

పై నెంబరు వేలం గ్రంథంలో DHRకు రావలసిన డిక్రీ బాకీ వగయిరాల నిమిత్తం JDR తాలూకు ఈ దిగువ షెడ్యూలు దాఖలా స్థిరాస్థిని ది.09-09-2025వ సం.రం.తేదీని పై కోర్టువారు ఉదయం 10.30ని.లు.లగాయితూ నర్సాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు నందు వేలం వేయుదురు. కావున కావలసిన వారు సదరు వేలం పాటలో పాల్గొని పాట పాడుకోవలసిందిగా ఇందు మూలముగా తెలియజేయడమైనది.

షెడ్యూలు:

పశ్చిమగోదావరిజిల్లా, నర్సాపురం మండలం, మొగల్తూరు సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసులో చేరిన తూర్పుతాళ్ళు గ్రామ పంచాయితీ ఏరియాలోని తూర్పుతాళ్ళు గ్రామం తాలూకు JDR యొక్క స్వాధీన సంపూర్ణ హక్కు భుక్తములలో గల జిరాయితీ మెరక ఆర్.యస్.నెం.228/4అలో య.1-99సెంట్లలో య.1-00 సెంట్లు భూమికి హద్దులు: **తూర్పు:** యీవన అర్జునరావుగారి తాలూకు భూమి. **పడమర:** గుబ్బల సుబ్బారావుగారి భూమి. **ఉత్తరం:** కరింశెట్టి ముత్యాలు వగైరాల భూమి. **దక్షిణం :** సర్కారు వారి గయాలు

యీ హద్దుల మధ్య గల య.1-00 సెంట్లు భూమిన్ని, అందులో గల నానావిధ ఫల వృక్షములతో సహా

DHR Value : Rs.7,00,000/-

Amina Value : Rs. 20,00,000/-

SRO Market Value : Rs. 18,00,000/-

(By Court Order)

ముత్యాల వెంకట సుబ్బారావు
యం.కాం.,బి.యల్.,
అడ్వకేట్, నర్సాపురం.
నర్సాపురం,
Dt.26-08-2025. Cell No.9491373687

In the Court of the 1st Additional Civil Judge ; (Junior Division) At : Bhimavaram

E.A.No.24/2022 in E.P.No.287/2008 in O.S.No.249/2005

(E.P. Schedule amendment Petition)

D.H.R.: Bonda Vijaya Kumari

Vs

JDRs : Battina Venkata Rao (alias) Nataniel (Died) And Others

To.

Name and Address of the 8th JDR:

Battina (alias) Tadiparthi Isthihar Rani, D/o.(Late) Battina Tata Rao (4th JDR Here in) and W/o.Tadiparthi China Babu; present R/o.D.No.9-85, Ambetkar Street, Deeva Village, Penugonda Mandal, Tanuku DMC., W.G.Dist, A.P. State.

Please take notice that the DHR filed the above E.P. Schedule Amendment Petition seeking to add You as proper and necessary Party in the above E.P. Case matter. Hearing of the said main E.P was pleased to post for your attendance before the said Court; at Bhimavaram : W.G.Dist on 04-09-2025 at 10.30 A.M., either in person (or) through an Advocate to give Your explanation before the said Court in the said E.P. Case. If You Fail to do so, on the said hearing date, accordingly before the said Court, the said E.P. will be decided against You Ex-parte.

(By the Order dt.18-08-2025 of the said Court)

Y.VEERABHADRAM; B.Com.,B.L.
Advocate, R/o.Srikar Nilayam
Bhimavaram Sarraju St, Bhimavaram-1.
Dt.19-08-2025 Cell:9866518987

In the Court of the 1st Additional Civil Judge ; (Junior Division) At : Bhimavaram

E.A.No.24/2022 in E.P.No.287/2008 in O.S.No.249/2005

(E.P. Schedule amendment Petition)

D.H.R.: Bonda Vijaya Kumari

Vs

JDRs : Battina Venkata Rao (alias) Nataniel (Died) And Others

To.

Name and Address of the 7th JDR:

Battina Venkata Lakshmi, W/o.(Late) Battina Tata Rao (4th JDR here in); at present R/o.D.No.9-85, Ambetkar Street, Deeva Village, Penugonda Mandal, Tanuku DMC., W.G.Dist, A.P. State.

Please take notice that the DHR filed the above E.P. Schedule Amendment Petition seeking to add You as proper and necessary Party in the above E.P. Case matter. Hearing of the said main E.P was pleased to post for your attendance before the said Court; at Bhimavaram : W.G.Dist on 04-09-2025 at 10.30 A.M., either in person (or) through an Advocate to give Your explanation before the said Court in the said E.P. Case. If You Fail to do so, on the said hearing date, accordingly before the said Court, the said E.P. will be decided against You Ex-parte.

(By the Order dt.18-08-2025 of the said Court)

Y.VEERABHADRAM; B.Com.,B.L.
Advocate, R/o.Srikar Nilayam
Bhimavaram Sarraju St, Bhimavaram-1.
Dt.19-08-2025 Cell:9866518987

In the Court of the 1st Additional Civil Judge ; (Junior Division) At : Bhimavaram

E.A.No.42/2017 in E.P.No.287/2008 in O.S.No.249/2005

(LR Petition of Deceased 4th JDR)

D.H.R.: Bonda Vijaya Kumari

Vs

JDRs : Battina Venkata Rao (alias) Nataniel (Died) And Others

To.

Name and Address of the 7th JDR:

Battina Venkata Lakshmi, W/o.(Late) Battina Tata Rao (4th JDR here in); present R/o.D.No.9-85, Ambetkar Street, Deeva Village, Penugonda Mandal, Tanuku DMC., W.G.Dist, A.P. State.

Please take notice that the DHR filed the above Legal Heirs Petition consequent on the Intestate Death of the said Battina Venkata Rao during pendency of the above main E.P. Petition seeking to add You as proper and necessary Party, i.e., 7th JDR herein in the above E.P Case matter. Hearing of the said main E.P was pleased to post for Your attendance before the said Court; at Bhimavaram: W.G.Dist on 04-09-2025 at 10.30 A.M., either in person (or) through an Advocate to give Your explanation before the said Court in the said E.P. Case. If You Fail to do so, on the said hearing date, accordingly before the said Court, the said E.P. will be decided against You Ex-parte.

(By the Order dt.18-08-2025 of the said Court)

Y.VEERABHADRAM; B.Com.,B.L.
Advocate, R/o.Srikar Nilayam
Bhimavaram Sarraju St, Bhimavaram-1.
Dt.19-08-2025 Cell:9866518987

ప్రకటన

మహారాజశ్రీ Xవ అడిషనల్ జిల్లా జడ్జి వారి కోర్టు, నరసాపురం, ప.గో.జిల్లా.

D.O.P.257/2023

బిట్వీన్ :

ఉప్పు రమేష్ ...పిటీషనర్

మరియు

ఉప్పు కృపా కుమారి ...రెస్పాండెంట్

సమన్స్ టు :

రెస్పాండెంట్ : ఉప్పు కృపా కుమారి, W/o.రమేష్, D/o.దుండి భీమన్న, స్త్రీ, వయస్సు 38 సం॥రం, గృహిణి, పెదపేట, వీరవాసరం గ్రామం, వీరవాసరం మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్.

మీ పై ఉప్పు రమేష్ అను వారు పై నెంబరు గల D.O.P.257/2023 పిటీషన్‌ను దాఖలు చేసియున్నారు. సదరు పిటీషన్‌లో శ్రీకోర్టు వారు మీకు ఎన్నిసార్లు రిజిష్టర్ పోస్ట్ ద్వారాను, మరియు శ్రీకోర్టు వారి ద్వారాను నోటీసులు పంపించినప్పటికీ, మీరు నోటీసులు తీసుకోకుండా కాలయాపన చేస్తునందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా ది.19-09-2025 సం.తేదీన ఉదయం 10.30 నిమిషములకు మీరు స్వయంగా గాని, ప్లీడర్ గారి ద్వారా గాని, కోర్టులో హాజరు అయి మీ ఆక్షేపణలను తెలియజేసుకొనవలెను. లేనియెడల శ్రీకోర్టు వారు మీకు పరోక్షముగా సదరు విచారించబడి, తీర్మానించబడునని మీకు తెలియజేయుచున్నాము.

జి.పి.సుదర్శనరావు
పిటీషనర్ తరపున న్యాయవాది,
స్థలం : నరసాపురం నరసాపురం.
తేది: 26-8-2025 సెల్:9985649898

వేలం ప్రకటన

మహారాజశ్రీ నర్సాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

E.P.No:39/2019 in O.S.No:17/2018

Between:

DHRs/వాదులు:

1.కొత్తపల్లి బేబి నాగ సత్యనారాయణ (Died)
2.కొత్తపల్లి సత్య నాగ రూపాదేవి, W/o.లేటు బేబి నాగ సత్యనారాయణ, 42 సం.లు, స్త్రీ, గృహిణి, D.No.2-98/2, శేరేపాలెం పాతవూరు, మొగల్తూరు మండలం, ప .గో.జిల్లా
3.కొత్తపల్లి వెంకట శిరో నాగ సాయి, D/o.లేటు బేబి నాగ సత్యనారాయణ, 14 సం.లు, స్త్రీ, విధ్యార్ధి, D.No.2-98/2, శేరేపాలెం పాతవూరు, మొగల్తూరు మండలం, ప.గో.జిల్లా
4.కొత్తపల్లి మహీరా, D/o.లేటు బేబి నాగ సత్యనారాయణ,10 సం.లు, స్త్రీ, విధ్యార్ధి, D.No.2-98/2, శేరేపాలెం పాతవూరు, మొగల్తూరు మండలం, ప.గో.జిల్లా

(DHRs 3 and 4 being minors, represented by their natural guardian, mother 2nd DHR)

And

JDR/ప్రతివాది: గన్నాబత్తుల రవి కుమార్, S/o.సత్యనారాయణ, 42 సం.లు, పురుషుడు,చేపల చెరువులు, D.No.1-49, మేడిదివారిమెరక, యర్రంశెట్టివారిపాలెం, నరసాపురం మండలం, ప.గో.జిల్లా.

పై నెంబరు వేలం గ్రంథంలో DHRsకు రావలసిన డిక్రీ బాకీ వగయిరాల నిమిత్తం JDR తాలూకు ఈ దిగువ షెడ్యూలు దాఖలా స్థిరాస్థిని ది.**09-09-2025**వ సం.రం.తేదీని పై కోర్టువారు ఉదయం 10.30ని.లు.లగాయితూ నర్సాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు నందు వేలం వేయుదురు. కావున కావలసిన వారు సదరు వేలం పాటలో పాల్గొని పాట పాడుకోవలసిందిగా ఇందు మూలముగా తెలియజేయడమైనది.

SCHEDULE

(covered by the Registered Sale deed dated 30-3-1998)

West Godavari District, Narasapuram Sub-Registrar, Narasapuram Mandal, Lakshmaneswaram Grama Panchayati Area, presently Yerramsettivaripalem Grama Panchayat area, Yerramsetti varipalem Village, zeroyati land an extent of Ac.0-07 cents equivalent of 338.8 square yards with RCC building therein bearing Door No.1-47/1 in R.S.No.313/11 within the following boundaries:

East : Site belongs to India Finance Association of seventh day. **South** : Site belongs to Ravuri Venkata Narayana. **West** : Site belongs to Ravuri Babu Rao. **North** : Site belongs to Nadapana Dhana Lakshmi

With all the easementary rights.

DHR Value : Rs. 5,00,000/-

Amina Value : Rs. 15,00,000/-

SRO Market Value : Rs.7,79,240/-

(By Court Order)

ముత్యాల వెంకట సుబ్బారావు
యం.కాం.,బి.యల్.,
అడ్వకేట్, నర్సాపురం.
నర్సాపురం,
Dt.26-08-2025. Cell No.9491373687

'ప్రజాశక్తి'కి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

ప్రగతిపథంలో

వీరవాసరం గ్రామపంచాయతి

వీరవాసరం మండలం, ప॥గో॥జిల్లా

ప్రజలకు, అధికారుల వారధి
సమస్యల పరిష్కారమే
వేదికగా పనిచేస్తున్న
"ప్రజాశక్తి" దినపత్రికకు
45వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు...

శ్రీమతి బోను రాధారుక్మిణి
ఉపసర్పంచ్

కె. లక్ష్మి
కార్యదర్శి

చికిలే మంగతాయారు
సర్పంచ్

వార్డు సభ్యులు:

♦ శ్రీమతి మేడే ప్రియదర్శిని (1వ వార్డు) ♦ శ్రీమతి గుబ్బల ఝాన్సీరాణి (2వ వార్డు)
♦ శ్రీమతి గునిశెట్టి కనకదుర్గ (3వ వార్డు) ♦ కుక్కల వెంకట సత్యనారాయణ (4వ వార్డు)
♦ గుండా వెంకట నర్శింహరావు (5వ వార్డు) ♦ శ్రీమతి బుంగా లక్ష్మీ (6వ వార్డు)
♦ శ్రీమతి పైడికొండల కనకలక్ష్మి (7వ వార్డు) ♦ కూనపరెడ్డి సెల్వరాజు (8వ వార్డు)
♦ గ్రంధి రత్నకిషోర్ (9వ వార్డు) ♦ శ్రీమతి కందుల వెంకటలక్ష్మి (10వ వార్డు)
♦ మండా వెంకట నర్సయ్య (11వ వార్డు) ♦ శ్రీమతి నక్కెళ్ళ లక్ష్మీ (13వ వార్డు)
♦ గుత్తుల కృష్ణారావు (14వ వార్డు) ♦ పాలా నాగభూషణం (15వ వార్డు)
♦ బందిల సునీల్‌కుమార్ (16వ వార్డు)

పంచాయితీ పాలకవర్గం మరియు సిబ్బంది

ప్రతి అక్షరం - ప్రజల పక్షం

ప్రజాశక్తి
తెలుగు దినపత్రిక

45వ వార్షికోత్సవ
ప్రత్యేక అనుబంధం

పశ్చిమగోదావరి జిల్లా

ఆగస్టు 2025
20 పేజీలు

Advt.feature 6

ప్రజల శక్తిగా.. నాలుగున్నర దశాబ్దాలు..



విజయవాడలో ప్రజాశక్తి దినపత్రికను ప్రారంభిస్తున్న ఇఎంఎస్ నంబూద్రిపాద్ తో సుందరయ్య (1981)

ప్రజాశక్తి దిపపత్రిక నాలుగున్నర దశాబ్దాలు పూర్తి చేసుకుని 45వ వార్షికోత్సవ ఘట్టంలో అడుగెట్టింది. కమ్యూనిస్టు ఉద్యమ నేతగా, ప్రజాశక్తి వ్యవస్థాపక సంపాదకుడుగా స్ఫూర్తినిచ్చిన మోటూరు హనుమంతరావు గారి పేరిట నెలకొల్పిన అవార్డు ప్రదానం జరగునున్నది. అక్షరాక్షర దీక్షగా / ఆశయాలే రక్షగా / నడచి వచ్చిన దారులు / నిలిచి గెలిచిన తీరులు ఈ సందర్భంలో కళ్ల ముందు కదలాడతాయి. 1942లో ప్రజాశక్తి వారపత్రికగా ప్రారంభమై 45లో దినపత్రికగా మారింది. ఆ విధంగా చూస్తే ఇది ఎనభయ్యేవ వార్షికోత్సవం కూడా. ఫాసిస్టు యుద్ధాన్ని ఖండించడంలోను, ప్రగతిశీల భావాలను వ్యాపింప చేయడంలోనూ నాటి ప్రజాశక్తి కీలక పాత్ర వహించింది. గ్రాంథికం, వ్యవహారం, వాదోపవాదాల మధ్య పత్రికా భాష ఇంకా పూర్తిగా స్థిరపడని ఆ కాలంలో జన సామాన్యానికి అర్థమయ్యే విధంగా రాయడంలో ప్రజాశక్తి భాషకు వరవడి, భావాలకు వరిపిడి అయింది.1946లో ప్రారంభమైన తెలంగాణ రైతాంగ పోరాటానికి ప్రజాశక్తి వాణిగా పనిచేసింది. ప్రభుత్వం 1948లో విజయవాడలోని ప్రజాశక్తి నగర్‌పై దాడి చేసి, విధ్వంసానికి పాల్పడింది. నిజాం నవాబు కూడా హైదరాబాద్ సంస్థానంలో నిషేధించాడు. నూతన స్వాతంత్రం, రాష్ట్రాల ఏర్పాటు, ఎన్నికలు తదితర పరిణామాల మధ్య మళ్లీ 1951లో వారపత్రికగా పున:ప్రారంభమైంది. కొన్నాళ్ళ తర్వాత దినపత్రికగా మారి విశాలాంధ్ర పేరుతో పున:ప్రారంభమైంది. రాజకీయ సిద్ధాంత కారణాల వల్ల మధ్యలో కొంతకాలం జనశక్తిగా వెలువడింది. మళ్లీ ప్రజాశక్తి 1968లో వారపత్రికగా 1981 ఆగస్టు ఒకటవ తేదీన దినపత్రికగా అవతరించింది.

ఈ నలభై అయిదేళ్ల కాలంలో అంతర్జాతీయంగానూ, దేశంలోనూ లౌకిక ప్రగతిశీల శక్తులు అనేక పోరాటాలు, ఉద్యమాలు చేశాయి. అనేక ఎదురు దెబ్బలూ తగిలాయి. 1981 అఖిలపక్ష ఉద్యమం, 1982లో సిపిఎం అఖిల భారత మహాసభల మహా సమీకరణ తర్వాత 83 ఎన్నికల్లో ఎన్టీఆర్ అధికారంలోకి వచ్చారు. 1984లో సానుభూతి పవనాలతో రాజీవ్ గాంధీ గద్దెనెక్కారు. 1990లలో సోషలిస్టు శిబిరంలో కల్లోలం చెలరేగి చివరకు 1991లో సోవియట్ యూనియన్ విచ్ఛిన్నమైంది. దేశంలో సరికొత్త ఆర్థిక విధానాలు, వాటిని వెంటనంటి రాజకీయాలలో మితవాద, మతవాద దాడి మొదలైనాయి. చివరకు 1998లో బిజెపి అధికారం చేపట్టింది. రాష్ట్రంలో తెలుగుదేశం దానితో జత కట్టి మరోసారి అధికారంలోకి వచ్చి ప్రపంచ బ్యాంకు విధానాలను అమలు చేయడంలో ప్రథమ పీఠిన నిలిచింది. ఆ సమయంలో సాగిన విద్యుచ్ఛక్తి ఉద్యమానికి ప్రజాశక్తి ప్రాణవాయువులా సేవ చేసింది. 2004లో వై.ఎస్ ప్రభుత్వం వచ్చాక భూపోరాటం వంటివి జరిగాయి. తెలంగాణ ఏర్పాటుకు ఉద్యమంతో 2014 ఎన్నికల తర్వాత రెండు రాష్ట్రాలు ఏర్పడ్డాయి. ఎ.పి లో టిడిపి, వైసిపి పాలన మళ్లీ ఇప్పుడు టిడిపి కూటమి పాలన సాగుతున్నది. కేంద్రంలో బిజెపి ఆధిక్యత కోల్పోయినా ఈ పార్టీల మద్దతుతో మూడోసారి వచ్చిన మోడీ ప్రభుత్వం కరుడుగట్టిన మతతత్వం, ..4లో

అభివృద్ధిపథంలో

కొణితివాడ గ్రామపంచాయతి

వీరవాసరం మండలం, ప॥గో॥జిల్లా

'ప్రతి అక్షరం - ప్రజల పక్షం' గా నిలుస్తూ...
అక్షరమే ఆయుధంగా మలుస్తూ...
ప్రజా శ్రేయస్సు కొరకు నిరంతరం శ్రమిస్తున్న 'ప్రజాశక్తి' దినపత్రికకు హృదయపూర్వక
45వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు

భీశెట్టి లక్ష్మీ
సర్పంచ్

నాగరాజు
వెంకట శ్రీనివాసరాజు
ఉపసర్పంచ్

జె.ఇ. చిట్టిబాబు
కార్యదర్శి

పంచాయితీ పాలకవర్గం మరియు సిబ్బంది

విధిగా పన్నులు చెల్లించండి - గ్రామాభివృద్ధికి సహకరించండి
సచివాలయాల ఉద్దేశం - ఇంటి వద్దకే సేవలందించడం

విద్యాదాతల నిలయం.. వీరవాసరం

వీరవాసరంలో రామకృష్ణమ్మ నివాసమే నేడు విరాజిల్లుతున్న డిగ్రీ కళాశాల

ప్రజాశక్తి - వీరవాసరం

తాను చదువు లేకపోవడంతో గ్రామంలోని ఇతరులెవ్వరికీ తనలాంటి పరిస్థితి కలగకూడదనే ఉద్దేశంతో తన యావదాస్తిని విద్యాసంస్థల అభివృద్ధికి దానం చేసిన మహావిద్యాదాత మద్దాల రామకృష్ణమ్మ. చదువులేనప్పటికీ ఆధ్యాత్మిక గ్రంథాలయాల్లో భావాలను తెలుసుకుని చదువులేని మహాపండితునిగా, ప్రజ్ఞాశాలిగా రాష్ట్రంలోనే ఆయన ఖ్యాతి గడించారు. 1898 మార్చి 18న జన్మించిన మద్దాల రామకృష్ణమ్మ మద్దాల బులితాతయ్య(వెంకన్న), నర్సమాంబ దంపతులకు మొగల్తూరు మండలం కొప్పర్రు నుంచి దత్తపుత్రుడిగా వచ్చారు. పాలనా పరంగా వీరవాసరం ప్రాముఖ్యత తగ్గినా విద్యాపరంగా భీమవరం తాలూకాలో తొలి పాఠశాల ఏర్పాటు చేసిన ఘనత వీరవాసరానిదే. 1853లో నరసాపురం సబ్ కలెక్టర్‌గా పని చేసిన జీఎన్.టేలర్ ప్రోత్సాహంతో అదే సంవత్సరం వీరవాసరం చుట్టుపక్కల గ్రామస్తుల చొరవతో ఇక్కడ కూడా హయ్యర్ ఎలిమెంటరీ పాఠశాల, ప్రాథమికోన్నత పాఠశాల ప్రారంభమైంది. 1953లో శత వసంతాలు, 2003లో 150 వసంతాలు పూర్తి చేసుకున్న ఎంఆర్‌కె జిల్లా పరిషత్ హైస్కూల్ నేడు జిల్లాలో ప్రముఖ హైస్కూల్‌గా విరాజిల్లుతుందంటే మద్దాల దాతృత్వమేనని ఈ హైస్కూల్‌లో విద్యనభ్యసించి నేడు ఉన్నత స్థితిలో ఉన్న అనేక మంది ప్రముఖులు నేటికీ చెబుతూ ఉంటారు. 1944 ప్రాథమికోన్నత పాఠశాలగా ఉన్న మిడిల్ స్కూల్‌ను పెద్దలు హైస్కూల్‌గా మార్చాలని నిర్ణయించారు. ఈ విషయాన్ని అప్పటి జిల్లా బోర్డు అధ్యక్షుడిగా ఉన్న గ్రంధి వెంకరెడ్డినాయుడు దృష్టికి తీసుకెళ్లారు. ఇందుకు పక్కా భవనం నిర్మించి ఐదు ఎకరాల ఆట స్థలం చూపిస్తేనే హైస్కూల్‌గా మార్చడం జరుగుతుందని తెలిపారు. దీంతో అప్పటి గ్రామ పెద్దలు కమిటీగా ఏర్పడి చందాలు వసూలు చేయడానికి ఉపక్రమించారు. చిలకమర్తి లక్ష్మీనరసింహంపంతులు, ఇతరుల ప్రోత్సాహంతో రూ.30 వేలు మద్దాల రామకృష్ణమ్మ విరాళం ఇవ్వడంతో ప్రధాన దాతగా నిలిచిన ఆయన పేరును హైస్కూల్‌కు పెట్టారు. 1853లో హయ్యర్ ఎలిమెంటరీ స్కూల్ ప్రారంభమైంది. అనంతరం మిడిల్ స్కూల్‌గా, 1945-46 విద్యా సంవత్సరం వచ్చేటప్పటికీ తొమ్మిదో తరగతితో మద్దాల రామకృష్ణమ్మ హైస్కూల్‌గా రూపొందింది. 1880 దశకంలో వీరవాసరం గడ్డపై విద్యకు తిరిగి మహర్దశ ప్రారంభమైంది. అప్పటి ఎంఎల్‌ఎ వర్ధినీడి సత్యనారాయణ కృషితో 1880లో డిగ్రీ కళాశాలను మద్దాల రామకృష్ణమ్మ తల్లితండ్రుల పేరున మద్దాల బులితాతయ్య (వెంకన్న), నర్సమాంబ (ఎస్ఎంబిటిఎవి అండ్ ఎస్ఎన్) డిగ్రీ కళాశాలను స్థాపించారు. కళాశాలను నిర్వహించడానికి తాను నివసిస్తున్న ఇందిర మలయ మారుతీ మహాల్‌ను కేటాయించారు. నేటికీ ఆ కళాశాలలోనే ప్రధాన ప్రిన్సిపల్ గది, గ్రంథాలయం, కంప్యూటర్ ల్యాబ్‌ను నిర్వహిస్తున్నారు. అంతవరకు సుదూర ప్రాంతాల్లో ఉన్న సాంకేతిక విద్యను వీరవాసరం గ్రామ పరిసరాలకు అదే సంవత్సరం అందుబాటులోకి తెచ్చి ఎంఆర్‌కె.పాలిటెక్నిక్ కళాశాలను స్థాపించారు. దీని స్థాపనకు కూడా అప్పటి ఎంఎల్‌ఎ వర్ధినీడి సత్యనారాయణ సహాయ సహకారాలే కారణం. అటు విద్యాభివృద్ధికే కాకుండా గ్రామంలో దేవాలయాల అభివృద్ధికి సైతం మద్దాల రామకృష్ణమ్మ చేసిన కృషి మరవలేనిది. 1942 నుంచి 1972 వరకు వీరవాసరం శ్రీ విశ్వేశ్వర, వీరేశ్వర, శ్రీ సీతారామస్వామి దేవాలయాలకు సింగిల్ ట్రస్టీగా ఉంది. దేవాలయాల అభివృద్ధికి కృషి చేశారు. కవి, పండితులు, వివిధ రంగాలకు చెందిన కళాకారులను ప్రోత్సహించిన వ్యక్తిగా ఆయన కీర్తి గడించారు. ఏనాటికీ మర్చిపోలేని ..6లో

ప్రజాశక్తికి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు...
పొట్టి శ్రీరాములు మున్సిపల్ బాలికోన్నత పాఠశాల
భీమవరం, ప॥గో॥జిల్లా
బొమ్మన యామినిదేవి 583/600
Y. దేవిశ్రీ 579/600
చొప్ప శ్రీరమ్య 575/600
◆ పిల్లలందరికీ తల్లికి వందనం అందజేత.
◆ డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం అందిస్తున్నాము.
◆ మన బడి-మన భవిష్యత్తు
◆ ప్రభుత్వం ద్వారా అన్ని మౌలిక సదుపాయాల కల్పన.
◆ అబ్దుల్‌కలాం ప్రతిభాపురస్కారం ◆ బాలికారక్ష
బి. సాయి ప్రసాద్
ప్రధానోపాధ్యాయులు

'ప్రజాశక్తి'కి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
'ప్రతి అక్షరం - ప్రజల పక్షం' గా నిలుస్తూ...
అక్షరమే ఆయుధంగా మలుస్తూ...
ప్రజా శ్రేయస్సు కొరకు నిరంతరం శ్రమిస్తున్న
'ప్రజాశక్తి' దినపత్రికకు
45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
నాగరాజు వెంకట శ్రీనివాసరాజు
ఉప సర్పంచ్
కొణితివాడ
వీరవాసరం మండలం, ప॥గో॥జిల్లా

'ప్రజాశక్తి'కి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
అభివృద్ధిపథంలో
కలిసిపూడి
గ్రామ పంచాయతి
ఉండి మండలం, ప॥గో॥జిల్లా
'ప్రతి అక్షరం - ప్రజల పక్షం' గా నిలుస్తూ...
అక్షరమే ఆయుధంగా మలుస్తూ... ప్రజా శ్రేయస్సు
కొరకు నిరంతరం శ్రమిస్తున్న
'ప్రజాశక్తి' దినపత్రికకు
హృదయపూర్వక 45వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
కేసబోయిన జానకీ శ్రీనివాస్
సర్పంచ్, కలిసిపూడి
పాలకవర్గం మరియు సిబ్బంది
వడ్డాది అప్పారావు
కార్యదర్శి

'ప్రజాశక్తి'కి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
పాందువ్వ గ్రామపంచాయతి
ఉండి మండలం, ప॥గో॥జిల్లా
'ప్రతి అక్షరం - ప్రజల పక్షం' అనే
నినాదంతో ప్రజల పక్షాన నిలిచి
ప్రజా సమస్యలపై
నిరంతరం పోరాడుతున్న
'ప్రజాశక్తి' దినపత్రికకు
45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు...
సాగిరాజు యామిని ప్రియాంక
సర్పంచ్ - పాందువ్వ
B.లక్ష్మి
కార్యదర్శి

'ప్రజాశక్తి'కి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు...
మండల పరిషత్ ప్రాథమిక స్పెషల్ పాఠశాల
గోరింతోట, ఉండి మండలం, ప॥గో॥జిల్లా
పత్రికా రంగంలో
అంచెలంచెలుగా
అభివృద్ధి చెందుతూ...
ప్రజల ఆకాంక్షకు
ప్రతిబింబంగా
పనిచేస్తున్న
'ప్రజాశక్తి'
దినపత్రికకు
శుభాకాంక్షలు
CH. కాంతమ్మ
ప్రధానోపాధ్యాయులు

ప్రజాశక్తికి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు...
మండల పరిషత్ ప్రాథమిక స్పెషల్ పాఠశాల
చిలుకూరు, ఉండి మండలం, ప॥గో॥జిల్లా
పి. వెంకటేశ్వరరావు
ప్రధానోపాధ్యాయులు
బి. రాజ్యలక్ష్మి
ఉపాధ్యాయురాలు

'ప్రజాశక్తి'కి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల భవానిపేట
ఉండి మండలం, ప॥గో॥జిల్లా
'ప్రతి అక్షరం - ప్రజల పక్షం' గా నిలుస్తూ...
అక్షరమే ఆయుధంగా మలుస్తూ...
ప్రజా శ్రేయస్సు కొరకు నిరంతరం శ్రమిస్తున్న
'ప్రజాశక్తి' దినపత్రికకు
హృదయపూర్వక 45వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
సి.హెచ్. చిరంజీవిరావు
ప్రధానోపాధ్యాయులు
ఎల్. అప్పాలాచార్యులు
ఉపాధ్యాయులు

మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల
అజ్జమూరు గరువు, ఆకివీడు మండలం, ప॥గో॥జిల్లా
'ప్రజాశక్తి'కి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రజా శ్రేయస్సు కొరకు
నిరంతరం శ్రమిస్తున్న
'ప్రజాశక్తి' దినపత్రికకు
45వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు...
R.V.S. నారాయణ (విక్రమ్)
ప్రధానోపాధ్యాయులు
యు.టి.ఎఫ్ మండలశాఖ ప్రధాన కార్యదర్శి
V. వర్జిని
ఉపాధ్యాయురాలు

దివ్య జూనియర్ కాలేజ్ & ఒకేషనల్ కాలేజ్
డిగ్రీ కాలేజ్
ఉండి, ప॥గో॥జిల్లా
సెల్: 7386656368, 9908357835, 9133141816, 9989532502
Courses: MPC, BiPC, MEC, CEC, HEC (EM&TM)
Voc: DAIRYING (VETERINARY), MPHW(F), CSE, AET,ET (EM)

ఆకలి తీర్చే అన్నదాత రాంబాబు

అవసరమున్న వారి ఇంటి వద్దకే భోజనం

భోజనం రుచి చూస్తున్న కలెక్టర్ నాగరాణి

ఆటోపై వెళ్లి క్యారేజీ అందిస్తున్న నిర్వాహకులు

ప్రజాశక్తి - వీరవాసరం

మానవ సేవే మాధవ సేవగా భావించి ఎంత ఎదిగినా ఒదిగి ఉండాలనే ఒక సద్గుణంతో, సాటివారిని కొంతైన ఆదరించాలనే ఆలోచనతో, జీవితంలో సంపాదన ఒక్కటే తృప్తి నివ్వదని, సంపాదనలో కొంతైనా సామాజిక సేవకు వెచ్చించాలన్న సామాజిక ధృక్పథంతో, నిరాదరణకు గురైన వారికి కొండంత అండగా నేనున్నానంటూ గత ఐదు సంవత్సరాలుగా వారి ఆకలి తీరుస్తున్నాడు మండలంలోని పంజావేమవరం గ్రామానికి చెందిన మళ్ల తులసీరామ్(రాంబాబు). రాంబాబు స్వతహాగా మృదు స్వభావి. వ్యవసాయ కుటుంబం నుండి వచ్చి వ్యాపార రంగంలో స్థిరపడిన ఈయన తనకు కలిగిన దానిలో కొంతైనా సమాజ హితానికి ఖర్చు చేయాలనే ఆలోచనతో వచ్చిందే ఈ ఇంటి వద్దకే భోజనం అందించే కార్యక్రమం. మండలంలోని వివిధ గ్రామాల్లో నిరాధరణకు గురైన వృద్ధులకు కడుపు నింపి ఆదరిస్తున్నారు. ఈయన వివిధ గ్రామాల్లో వివిధ కారణాలతో ఇబ్బందులకు గురైన వృద్ధులను గుర్తించి నేనున్నానంటూ భరోసా కల్పిస్తున్నారు. బంధువులున్నా పట్టించుకోని వారిని, అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్న వారిని, వండుకోలేని స్థితిని ఎదుర్కొంటున్న వారిని, వృద్ధాప్యం వంటి కారణాలతో బాధపడుతున్న వారిని గుర్తించి వారి ఇంటి వద్దకే భోజనం అందించే కార్యక్రమాన్ని సేవా భావంతో నిర్వహిస్తున్నారు. కుల, మత, వర్గం, పేద, ధనిక భేదం లేకుండా ఆయన ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈయన చేస్తున్న ఈ సేవా కార్యక్రమం పలువురికి స్ఫూర్తిదాయకంగా మారిందంటే ఆశ్చర్య పడనక్కర్లేదు. రాంబాబును ఆదర్శంగా తీసుకుని మరికొంత మంది ఇటువంటి సేవా కార్యక్రమాలు చేపట్టేందుకు ఆలోచన చేస్తున్నారంటే రాంబాబు చేపట్టిన కార్యక్రమం ఇతరులపై ఎంత ప్రభావం చూపిందో చెప్పనక్కర్లేదు. తాము ఇటువంటి కార్యక్రమం చేయకపోయినా కొంత మంది రాంబాబు మిత్రులు ఈ కార్యక్రమ నిర్వహణలో పాల్గొని తమ వంతు సహాయ సహకారాలు అందించి తృప్తి పొందుతున్నారు.

భోజనం క్యారియర్ పొందుతున్న వారంతా రాంబాబును ఎప్పుడూ చూడలేదని, అయినప్పటికీ తమ కడుపునింపుతున్న రాంబాబు తమ పెద్ద కొడుకుగా భావిస్తున్నామంటున్నారు. రాంబాబు పంపిన భోజనంతో కడుపునింపుకుని ప్రభుత్వం ఇస్తున్న పెన్షన్‌తో అవసరమైన మందులు కొనుక్కుని ఆరోగ్యం కాపాడు కుంటున్నామంటున్నారు.

వీరవాసరంలో ఉన్న తన తులసి కన్వెన్షన్‌ను కేంద్రంగా చేసుకుని ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. తెల్లవారు జామున వంట

స్వయంగా వంట చేస్తున్న రాంబాబు

పనులు ప్రారంభించి, ఉదయం పది గంటల కల్లా భోజనం సిద్ధం చేసి క్యారియర్‌లో పెట్టి వృద్ధుల ఇంటి వద్దకు పంపే వరకు రాంబాబే అన్నీ దగ్గరుండి చూసుకుంటారు. వారంలో రెండు రోజులు ఆదివారం, బుధవారం మాంసాహారం, మిగతా రోజులలో శాఖాహారం, కూర రకాన్ని బట్టి మజ్జిగ పులుసు, సాంబారు, రసం ఈ భోజన కార్యక్రమం అమలు చేసే మెనులో ప్రత్యేకతలు. ఇందులో మాంసాహారం రోజున దానిని ముట్టని వారికి ఆరోజున వారికి వేరే శాఖాహారంతో భోజనం ఉంటుంది. వృద్ధుల ఆరోగ్యం, వారి వయస్సు పరిగణలోకి తీసుకుని అత్యంత జాగ్రత్తగా వంటలు తయారు చేయడంలో ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారు. ఎప్పటికప్పుడు వారి అభ్యంతరాలను, సూచనలను పరిగణలోకి తీసుకుని వంటలో మార్పులు, చేర్పులు చేసుకుంటూ సమయానికి భోజనం అందించే విధంగా ప్రతీ రోజు ఒక ప్రణాళిక ప్రకారం వంటలు తయారు చేసి అందించడం జరుగుతుంది. అవకాశం ఉన్న ప్రతీ రోజు రాంబాబే స్వయంగా వంట చేయడం జరుగుతుంది. అతిథులకైనా, ఆకలితీర్చే వారికైనా ఆహారం రుచిగా వచ్చేందుకు రాంబాబే అలవాటుగా భోజనం తయారు చేసే కార్యక్రమంలో పాల్గొంటారు. ఈవిధంగా మండలంలో సుమారు రెండు వందల మందికి ప్రతీ రోజు ఆటో ద్వారా వారి ఇళ్ల వద్దకే భోజనం క్యారియర్ అందజేస్తున్నారు. ఒక క్యారియర్‌లో రెండు పూటలా సరిపోయే విధంగా అన్నం, కూరలు నింపి అందజేస్తున్నారు. ఈవిధంగా అండలూరు, చింతలకోటిగరువు, వీరవాసరం పెదపేట, తోకలపూడి, తోకలపూడిపాలెం, తోలేరు, ఉత్తరపాలెం, పడమటిపాలెం, బలుసుల గొయ్యిపాలెం, బుదారయుడు చెరువు, కొణితివాడ, గవరపాలెం, పంజావేమవరం, రాయకుదురు, జగన్నాథపురం ఇలా పదహారు గ్రామాల్లో నిరాధరణకు గురైన వారందరికీ భోజనం క్యారియర్ అందజేయడం జరుగుతుంది. మండలంలో ఎంతో మంది సంపన్నులున్నా వారు చేయలేని పని రాంబాబు చేస్తున్నారు. అప్పటి వరకు తల్లిదండ్రులకు భోజనం పెట్టని వారి కుటుంబ సభ్యులు కూడా రాంబాబు చేస్తున్న కార్యక్రమంతో పరివర్తన చెంది.. తల్లిదండ్రులకు వారే భోజనం పెడుతున్నవారు ఉన్నారు. ఇటీవల రాంబాబు చేస్తున్న సేవా కార్యక్రమాన్ని ఎలా సాధ్యమవుతుందోనని జిల్లా కలెక్టర్ నాగరాణి వీరవాసరం వచ్చి స్వయంగా పరిశీలించారు. ప్రతీ సోమవారం భీమవరం కలెక్టరేట్‌లో నిర్వహించే ప్రజాసమస్యల పరిష్కార వేదిక(పిజిఆర్ఎస్)లో ఫిర్యాదు చేసేందుకు వచ్చే వారికి కూడా కలెక్టర్ కార్యాలయం వద్దకే రాంబాబు భోజనాలు పంపుతున్నారు. రాంబాబు సేవలను గుర్తించి ఎపి రాజభవన్‌లో నిర్వహించే ఎట్‌హోం కార్యక్రమానికి అతిథిగా ఆహ్వానించారు. 79వ స్వాతంత్ర దినోత్సవం నాడు గవర్నర్ సయ్యద్ అబ్దుల్ నజీర్ ఇచ్చే తేనేటి విందులో రాంబాబు పాల్గొన్నారు. చెరుకువాడ శ్రీరంగనాథరాజు తల్లి ఈవిధంగా భోజనాలు అందించే కార్యక్రమాన్ని స్ఫూర్తిగా తీసుకుని తాను ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని రాంబాబు అన్నారు. భోజనాలు అందించే ఈ కార్యక్రమం నిర్వహణలో ఎంతో వ్యయప్రయాసలు ఉన్నప్పటికీ తన భార్య వరలక్ష్మి, కుమార్తె గోవర్ధిని, కుమారుడు జశ్వంత్ గణేష్, తండ్రి శ్రీరామ్మూర్తి, తల్లి కనకరత్నం, సోదరుడు సూర్యప్రకాష్, మిత్రులు, శ్రేయోభిలాషుల సహకారం వల్లే సేవాభావంతో ఈ కార్యక్రమం నిర్విరామంగా కొనసాగిస్తామని రాంబాబు ప్రజాశక్తికి తెలిపారు.

ప్రజల శక్తిగా నాలుగున్నర దశాబ్దాలు

(మొదటి పేజీ నుంచి)

కార్పొరేట్ తత్వం సామ్రాజ్యవాద అనుకూలతల కలయికగా సాగుతున్నది. రాజకీయ పరిస్థితులు ఎన్ని విధాలుగా మారి ఎన్ని సవాళ్లు వచ్చినా ఈ దశలన్నిటా ప్రజాశక్తి ప్రజల కోసం ప్రజా సమస్యల పరిష్కారం కోసం వేదికగా నిలిచింది. తీవ్రమైన కరోనా తాకిడితో సహా చాలా సమస్యలను అధిగమించింది.

మోటూరు విలక్షణ పాత్ర

ఎంహెచ్‌గా సుపరిచితులైన మోటూరు హనుమంతరావు ఒక నిస్వార్థ ప్రజా నాయకుడు. కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత. సమర్థుడైన సంపాదకుడుగా, శక్తివంతమైన రచయితగా, ఉర్రూతలూపే ఉపన్యాసకుడుగా బహుముఖ ప్రజ్ఞాశాలి. సమిష్టి తత్వాన్ని అమలు జరిపిన క్రమశిక్షణా శీలి. అవగాహనలో అనుభవంలో ఆరితేరినా తరాల అంతరం లేకుండా అందరితో ఆప్యాయంగా అభిమానంగా మెలిగిన అనురాగమూర్తి. సహచరులనూ, కార్యకర్తలనూ సామాన్య ప్రజలనూ సదా ఆదరిస్తూ సార్థక జీవితం గడిపిన సంయమనశీలి. రాజకీయ వ్యక్తిగత హుందాతనానికి అర్థం చెప్పిన సంస్కారి. ఆటుపోట్లకు అవరోధాలకు తలవంచని ధీశాలి. తెలుగునాట ఎందరో రాజకీయ నేతలూ, పాత్రికేయ ప్రముఖులూ ప్రసిద్ధులూ వున్నా ఇన్ని ప్రత్యేకతల కలబోత గనకే ఎం.హెచ్ అందరి గౌరవం పొందగలిగారు. ప్రగతిశీల కళాసాహిత్య ఉద్యమాలపై ఆయనది ప్రత్యేక ముద్ర. 2001లో ఆయన కన్నుమూత తర్వాత గడచిన దాదాపు పాతికేళ్ల కాలంలో ఈ కృషి కొనసాగుతున్నది. అంకితభావంగల నాయకత్వం సంపాదకులు, పాత్రికేయులు, కార్మికులు, ఉద్యోగ సిబ్బంది సేవలు, ఉద్యమాభిమానులు, పత్రిక శ్రేయోభిలాషుల అండదండలు దాన్ని నిలబెట్టాయి. ఆయన స్మారకార్థం అవార్డును నెలకొల్పి అన్ని పత్రికల నుంచి అర్థవంతమైన కథనాలు ఆహ్వానించి కమిటీ ద్వారా ఎంపిక చేసి అవార్డు ఇవ్వడం కరోనా సమయంలో తప్ప క్రమం తప్పకుండా జరగడం అభినందనీయం. 1945 నుంచి ఆఖరి శ్వాస వరకూ అన్ని దశల్లో ప్రజాశక్తితో లీనమై ప్రజాశక్తిమంతుడు అనిపించుకున్న వి.ఆర్.బొమ్మారెడ్డి పత్రికా ప్రపంచంలో పితామహుల వంటి వారు. ఆయన ఆఖరి కోరిక మేరకు ప్రజాశక్తి పాత్రికేయుల కథనాలను బట్టి ఎంపిక చేసి అంతర్గత అవార్డు అందజేయడం జరుగుతున్నది. ఈ పెద్దలతో పాటు ఉద్యమ పత్రికల కోసం వివిధ దశల్లో ఎనలేని కృషి చేసిన డి.వి.సుబ్బారావు, నాగులపల్లి కోటేశ్వరరావు, ఎల్.జోగారావు, తుమ్మల వెంకట సుబ్బయ్య, ఎ.కె.ఆర్.బి.కోటేశ్వరరావు, గోళ్ల రాధాకృష్ణ మూర్తి తదితర అమరజీవులను కూడా గుర్తు చేసుకుందాం.

ఈ నలభై అయిదేళ్లలో మీడియా ముఖచిత్రం ఎంతగానో మారింది. ఆధిపత్య శక్తులకు అంగీకార సృష్టి నేటి ప్రపంచాధిపత్య వ్యూహంలో ప్రధానాంశం. ఇందులో పెద్ద పాత్ర మీడియాది. అందుకే ప్రజానుకూల శక్తులు ప్రత్యామ్నాయ మీడియా కోసం నిరతం కృషి చేస్తున్నారు. అమెరికా వంటి చోట్ల కూడా ప్రత్యామ్నాయ భావజాల కృషి ఉధృత మవుతున్నది. తెలుగు మీడియా ముఖ్యులలో ప్రత్యక్షంగానో పరోక్షంగానో ప్రగతిశీల భావాల ప్రేరణ లేనివారు చాలా తక్కువ. ఇప్పుడు భారతీయ మీడియాలో ఇంగ్లీషులోనూ, తెలుగులోనూ సోషల్ మీడియాలోనూ కార్పొరేట్ శాసనం ప్రబలిపోయింది. ఆంక్షల అంకుశాలు, నిరంకుశ పాలకుల శాసనాలు మీడియాను వేటాడుతుంటే ఆ విలువలు వెలవెలబోతున్నాయి. మరీ ముఖ్యంగా తెలుగునాట ప్రధాన పత్రికలు, ఛానళ్లు రెండు ప్రాంతీయ పాలక పార్టీల మధ్య విభజింపబడి వివాదాలలో మునిగితేలుతున్నాయి.

అంతర్జాతీయంగా అమెరికా ఆధిపత్యాన్ని ప్రతిఘటించడమూ వుండదు. రైతాంగ ఆందోళన, మితవాద విజృంభణ, లాటిన్ అమెరికా పరిణామాలు ఏదైనాసరే వీటికి అవసరం లేని పని, మోడీ మన్ కీ బాత్ వాటికి వేద వాక్యం. వ్యూస్ కోసం రేటింగుల కోసం వాస్తవాలతో నిమిత్తం లేని కథనాలు వండి వారుస్తుంటాయి. ఎ.పి లోనే చూస్తే కార్పొరేట్లకు భూపందేరాల భాగోతాలు విశాఖ ఉక్కుతో సహా ప్రైవేటీకరణ పోకడలు వీటికి సమస్యలే కాదు. ఈ సోషల్ మీడియా యుగంలో ఇందుకు సంబంధించిన విస్తారమైన సమాచారం ప్రజాసంఘాలు, ప్రజాస్వామిక మేధావులు, పాత్రికేయులు, రచయితలు తవ్వి తీస్తున్నా దాదాపు కనిపించదు. తాము బలపర్చే పక్షాల్ని తలకెత్తుకోడం, అవతలి పక్షంపై దాడి చేయడం అవసరమైతే అందుకు అవాస్తవాలూ అతిశయోక్తులైనా ప్రధానంగా ప్రచారంలో పెట్టడం నిత్యకృత్యమైంది. ఒకరు అధికారంలో వుంటే మరో వైపు మీడియాపై దాడి చేయడం పరిపాటిగా మారింది. ఇతర వాణిజ్య పోకడలు, సంచలనాలు, సెలబ్రిటీ ముచ్చట్లు సరేసరి. ప్రజాశక్తి వీటికి అతీతంగా ప్రజల ప్రయోజనాలే పరమావధిగా ‘ప్రతి అక్షరం ప్రజల పక్షం’ అంటూ ప్రస్థానం సాగిస్తున్నది.

ప్రత్యామ్నాయ మార్గంలో..

ఒకప్పుడు మిగిలిన వాటిని మెయిన్ స్ట్రీమ్ పత్రికలనీ, ప్రజాశక్తి, విశాలాంధ్ర వంటి వాటిని వామపక్ష పత్రికలనీ అనేవారు. అయితే ఇప్పుడు ప్రజాశక్తి వంటివి ప్రజల (మెయిన్) స్ట్రీమ్ కాగా చాలా పత్రికలు ఆయా పాలక పార్టీల స్ట్రీమ్‌లుగా మారాయి. విశ్వసనీయత, స్వతంత్రత, నిష్పా క్షికతలకు కట్టుబడి ప్రజల పక్షంగా యథార్థాన్ని ఆవిష్కరించే బాధ్యత పూర్తిగా మోస్తున్నది ప్రజాపత్రికలే. అందుకే ప్రజలు వాటిని గౌరవిస్తారు. అయితే రానురాను పాలక వర్గాల ప్రతీప శక్తుల సవాళ్లు తీవ్రమవుతాయి. ఎందుకంటే ప్రత్యామ్నాయ మీడియా అనేది పాలకులకు ఎప్పుడూ సింహస్వప్నమే. అందుకే మోడీ అధికారంలోకి రావడానికి ఉపయోగించుకున్న సోషల్ మీడియానే ప్రజాస్వామిక వాదులు ఉపయోగిం చుకుంటే అపరాధమై పోతున్నది. సుప్రీంకోర్టు ముందు మీడియాకు సంబంధించిన కేసులు ఎన్ని వున్నాయో చెప్పడం కష్టం. సభకు విచ్చేసిన ప్రబీర్ పురకాయస్త వంటివారు ఈ పోరాటానికి ప్రత్యక్ష ఉదాహరణలు. ఇలాంటి జటిలమైన గత సవాళ్లను అధిగమిస్తూ నాలుగున్నర దశాబ్దాలు నడిచిన ప్రజాశక్తి చరిత్రకు తోడు ఇప్పుడు చైతన్యవంతమైన ఉద్యమాల కదలిక మరింత విశ్వాసమిస్తుంది. చారిత్రాత్మక ఢిల్లీ రైతు ఉద్యమం, ఇటీవలి ఎన్నికలలో లౌకిక శక్తుల బలం పెరగడం, కేంద్రంలో మోడీ దూకుడుకు ప్రజలు పగ్గాలు వేయడం ప్రజాశక్తి వంటి పత్రికల కృషికి ఉత్సాహమిచ్చే పరిణామం. కర్ణాటకలో సిద్ధరామయ్య ప్రభుత్వం ఏరో స్పేస్ కోసం భూసేకరణ నిలిపేయడం గానీ, ఎ.పి లో అదానీ సంస్థలు రెంటినీ విరమించుకోవడం గానీ ప్రజా విజయాలే. కానీ ఇంకా జరగవలసిన పోరాటం మరెంతో వుందని గుర్తించాలి. మోటూరు వంటి యోధుల జీవితాలు, కృషి అందుకు ఆదర్శంగా నిలుస్తాయి. అవార్డు గ్రహీతలను అభినందిస్తూ ఆ దిశగా అడుగులు వేద్దాం.

– తెలకపల్లి రవి



ప్రగతిలో పశ్చిమ పరుగులెప్పుడో..!

అందుబాటులో సారవంతమైన నేలలు.. అపార వనరులు

పాలకుల నిర్లక్ష్యంతో అభివృద్ధికి నోచుకోని జిల్లా

కూటమి ప్రభుత్వం అభివృద్ధిపై దృష్టి సారించేనా..?

సమగ్ర ప్రణాళిక అమలుతోనే అభివృద్ధి సాధ్యం : సిపిఎం

ప్రజాశక్తి - భీమవరం

జిల్లాలో ప్రధాన సాగు వరి. పాలకుల విధానాల ఫలితంగా ఇది ప్రమాదంలో పడింది. చెరకు సాగు ద్వితీయ స్థానంలో ఉండేది. తణుకులో చక్కెర ఫ్యాక్టరీ మూతపడటం, బెల్లం బట్టీలు అంతరించిపోవడంతో చెరకు సాగు క్రమేపీ కనుమరుగైంది. రొయ్యలు, చేపలు కూడా దేశంలో ఎక్కువ ఉత్పత్తి అయ్యేది ఈ జిల్లా నుంచే. కొబ్బరి, కాయగూరలు, ఆకుకూరలు, పసుపు, కంద, గోదావరి ప్రాంతాల్లో తమలపాకు, సముద్ర తీర ప్రాంతంలో ఉప్పు, నిమ్మ, మామిడి, జీడి ఇలా అనేక వైవిధ్యమైన పంటలు పండుతున్నాయి. పంటలు పండిస్తున్న రైతాంగానికి ప్రభుత్వం వైపు నుంచి తగిన ప్రోత్సాహం లభించడం లేదు. జిల్లాలో భీమవరం ప్రాంతంలో డెల్టాపేపర్ మిల్లు, తణుకులో ఆంధ్రాసుగర్స్, టెక్స్‌టైల్స్ పరిశ్రమలు, తాడేపల్లిగూడెంలో ఫుడ్‌ఫ్యాట్స్, పలు ప్రాంతాల్లో రైస్‌మిల్లులు, చిన్న పరిశ్రమలు ఉండేవి. తణుకు సుగర్ ఫ్యాక్టరీ, డెల్టా పేపర్ మిల్లు, ఉమ్మడి జిల్లాలో జ్యూట్‌మిల్లులు, అనేక చిన్న పరిశ్రమలు, రైస్‌మిల్లులు మూతపడ్డాయి. దీంతో యువతకు ఉపాధి అవకాశాలు బాగా తగ్గాయి. మూసివేసిన పరిశ్రమలు తెరిపించాల్సి ఉన్నా ఆ దిశగా ప్రభుత్వం వైపు నుంచి చర్యలుండటం లేదనే విమర్శలు విన్పిస్తున్నాయి. కొత్త పరిశ్రమలు నెలకొల్పడంతోపాటు పాత పరిశ్రమలను తిరిగి తెరిపిస్తేనే జిల్లా అభివృద్ధి బాటన సాగే అవకాశాలున్నాయి. సురక్షిత తాగునీరు లేదు. గుక్కెడు నీరు కూడా కొనుగోలు చేసుకోవాల్సిన దుస్థితి. కేన్సర్, గుండెజబ్బు, లివర్, కిడ్నీ, చర్మ వ్యాధులు ఎక్కువగా ఉన్న జిల్లా ఇదే. వీటి కారణంగా జిల్లా రెడ్‌జోన్‌లో ఉంది. కాలుష్యాన్ని అరికట్టాలి. కాలుష్యరహిత పరిశ్రమలను నెలకొల్పాలి. కొల్లేరు పరివాహక ప్రాంతాలు, ఉప్పుటేరు, గొంతేరు, గోదావరి, సముద్రతీరం వంటివి 15 ప్రాంతాలు ఉన్నాయి. వీటిని సుందరంగా తీర్చిదిద్ది వసతులు కల్పిస్తే పర్యాటక రంగం అభివృద్ధి చెందే అవకాశం ఉంది. అల్లూరి సీతారామరాజు, ఎఎస్.రావు, డాక్టర్ యల్లాప్రగడ, అడవి బాపిరాజు వంటి ఎంతోమంది ప్రముఖులు ఈ ప్రాంతంవారే. వారు చేసిన త్యాగాలు, అందించిన సేవలు మరపురానివి. వాటిని భవిష్యత్తు తరాలకు తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. చించినాడ బ్రిడ్జికి అల్లూరి సీతారామరాజు పేరు, పాలకొల్లు ప్రాంతంలో ఏర్పాటు చేయనున్న వైద్య కళాశాలకు డాక్టర్ యల్లాప్రగడ, ఎఎస్.రావు, తాడేపల్లిగూడెం నిట్‌కు అల్లూరి పేర్లు పెడితే సముచితంగా ఉంటుందనేది ప్రజల భావన. నరసాపురం–కోటిపల్లి రైల్వేలైన్ పనులు త్వరగా పూర్తి చేయాలి. ప్యాసింజర్లు, ఎక్స్‌ప్రెస్ రైళ్ల సంఖ్య, సర్వీసులను పెంచాలి. జనరల్ బోగీలు పెంచాలి. రవాణా సౌకర్యం మెరుగుపర్చాలి. జిల్లా అభివృద్ధికి ఉన్న అవకాశాలు సద్వినియోగం చేసుకునేలా పాలకులు సొంత ప్రయోజనాలు పక్కనపెట్టి జిల్లా అభివృద్ధికి మొదటి ప్రాధాన్యత ఇస్తే కచ్చితంగా పశ్చిమగోదావరి జిల్లా ప్రగతి బాటన సాగుతుందనడంలో ఎటువంటి సందేహమూ లేదు.

జిల్లా సమగ్రాభివృద్ధిపై దృష్టి పెట్టాలి : సిపిఎం

జిల్లాలో సకల వనరులు అందుబాటులో ఉన్నా జిల్లా సమగ్రాభివృద్ధిపై ప్రభుత్వాలు, పాలకులు ఉదాశీనంగా వ్యవహరిస్తున్నారు. వారి స్వలోభాల కోసమే తప్ప జిల్లా అభివృద్ధిపై దృష్టి పెట్టిన పరిస్థితి కనిపించట్లేదు. ఏళ్లు గడుస్తున్నా.. ప్రభుత్వాలు, పాలకులు మారుతున్నా జిల్లా సర్వతోముఖాభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అనే చందంగా తయారైంది. ఈ నేపథ్యంలో అభివృద్ధి, సంక్షేమం సమపాళల్లో ప్రజలకు అందించాలనే లక్ష్యంతో నిరంతరం ప్రజల పక్షాన సమస్యల పరిష్కారానికి పోరాడుతున్న సిపిఎం జిల్లా అభివృద్ధికి సమగ్ర ప్రణాళిక అమలు చేయాలని డిమాండ్ చేస్తోంది. జిల్లాలో 649 లేఅవుట్లు సుమారు 1500 ఎకరాలు పైగా భూ సేకరణ చేశారు. కానీ నేటికీ ల్యాండ్ ఫిల్లింగ్ చేయలేదు. లబ్ధిదారులకు అందించలేదు. నిర్మాణాలు చేసుకున్న కొత్త కాలనీల్లో దారిన మౌలిక సదుపాయాలు కల్పించలేని దుస్థితి ఉన్నది. ఐదు పట్టణాల్లో టిడ్కో ఇళ్ల నిర్మాణం మందగించింది. ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్న లబ్ధిదారులకు నేటికీ స్వాధీనం చేయలేదు. ఒకవైపు అద్దె ఇంట్లో ఉంటూ అద్దెలు కట్టుకోలేక, మరోవైపు బ్యాంకులకు రుణాలు కట్టుకోలేక అనేక ఇబ్బందులు పడుతున్నారు. తక్షణం టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు అందించాలి. జిల్లాలో 60 నుంచి 70 శాతం మంది కౌలురైతులే ఉన్నారు. అందరికీ పూర్తిస్థాయిలో గుర్తింపు కార్డులు లేవు. సకాలంలో రుణాలు అందడం లేదు. ప్రకృతి వైపరీత్యాలు సంభవించిన సమయంలో పంటల నష్ట పరిహారం కూడా అందే పరిస్థితి కనిపించట్లేదు. ఇటీవల జిల్లాలో రెండుసార్లు కురిసిన వర్షాలు, వరదల కారణంగా ప్రధాన పంటలు వరి, ఉద్యాన పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. కోట్లాది రూపాయలు రైతులు నష్టపోయారు. ప్రభుత్వం పంట నష్టాలను అంచనాలు వేసిందే తప్ప పరిహారాన్ని మాత్రం అందించలేదు. పండించిన పంటలకు కనీస గిట్టుబాటు ధర దక్కక వ్యవసాయం, ఆక్వా, కొబ్బరి, ఉద్యాన పంటల రైతులు రూ.వందల కోట్లు నష్టపోతున్న పరిస్థితి ఉంది. ఆధునికీకరణ పనులు పూర్తి కాకపోవడం జిల్లాకు ఒక శాపంగా తయారైంది. నక్కల డ్రెయిన్, కాజ, గొంతేరు, యనమదుర్రు, బొండాడ, ఉప్పుటేరు, గోస్తనీ డ్రెయిన్లను ఆధునికీరించకపోవడంతో ఇటీవల కురిసిన వర్షాలు, వరదల కారణంగా వేలాది ఎకరాల్లో పంటలు నీట మునిగి కోట్లాది రూపాయలు నష్టపోయారు. ఈ నేపథ్యంలో వరి సాగు విస్తీర్ణం క్రమేపీ తగ్గుతోంది. పని దినాలు క్రమంగా తగ్గుతున్నాయి. ఇతర రాష్ట్రాల నుంచి వలస కార్మికులు ఇక్కడకు వస్తుండటంతో వారు దోపిడీకి గురవుతున్నారు. వ్యవసాయ పనులు లేక ఉపాధి దెబ్బతింటుంది. వృత్తిదారులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కల్లుగీత వృత్తి దెబ్బతింది. రజక వృత్తిదారులకు, మత్స్య కార్మికులకు ప్రోత్సాహకం, రక్షణ లేకుండాపోయింది. వసతి గృహాల్లో వసతి పూర్తిస్థాయిలో అందుతున్న పరిస్థితి లేదు. చివరకు దళితులకు శ్మశాన వాటికలు కూడా లేని పరిస్థితి ఏర్పడింది. అధిక సంఖ్యలో వ్యవసాయ కార్మికులు, పేదలు ఉన్న జిల్లా మనదే. ప్రభుత్వ భూములు వేలాది ఎకరాలు ఉన్నాయి. కాళ్ల, భీమవరం, నరసాపురం, మొగల్తూరు మండలాల్లో సిఎడి, కాళీపట్నం భూములు వేలాది ఎకరాలు ఉన్నాయి. జిల్లాలో వేలాది ఎకరాల అసైన్డ్ భూములు అన్యాక్రాంతమయ్యాయి. ఈ భూములను కేటాయిస్తేనే పేదలు, రైతుల కుటుంబాల్లో అభివృద్ధి కన్పించే అవకాశం ఉంది. ప్రతియేటా వరదల తాకిడికి సుమారు 30 గ్రామాల వరకు ముంపు బారిన పడుతున్నాయి. బాహ్య ప్రపంచంతో సంబంధం లేకుండా జీవిస్తున్న లంక గ్రామాల ప్రజలకు రవాణా సౌకర్యం కల్పించాలి. వంతెనల నిర్మాణం చేపట్టాల్సి ఉన్నప్పటికీ ప్రభుత్వాలు మాత్రం ఆ వైపు దృష్టి సారించడం లేదు. నరసాపురం–కోటిపల్లి రైల్వేలైన్ పనులు నత్తనడకన సాగుతున్నాయి. ఉండి, శృంగవృక్షం, పాలకొల్లు రైల్వే క్రాసింగులు ఉన్నచోట్ల రైల్వే ఓవర్‌బ్రిడ్జిలు, అండర్‌పాసుల నిర్మాణం చేపట్టకపోవడంతో ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

అభివృద్ధిపై కూటమి ప్రభుత్వం దృష్టి సారించేనా?

2024 సార్వత్రిక ఎన్నికల్లో వైసిపి ఘోర పరాజయం మూటకట్టుకుంది. ఎన్నో అంచనాలు, ఆశలు, ఆకాంక్షలతో టిడిపి కూటమికి ప్రజానీకం పట్టంగట్టారు. అయితే ఎన్నికల ముందు కూటమి ప్రజలకు అనేక హామీలు ఇవ్వడంతో పాటు అభివృద్ధిని పరుగులు పెట్టిస్తామని చెప్పుకొచ్చింది. అయితే టిడిపి కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి సంవత్సరం దాటగా పెన్షన్ పెంపు, మహిళలకు ఉచిత బస్సు ప్రయణం అమలు హామీ నెరవేర్చింది. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకాలు అమలు చేసినా అర్హులకు ఇంకా సొమ్ము అందలేదనే విమర్శలు ఉన్నాయి. మిగిలిన హామీల అమలు కోసం జనం ఎదురుచూస్తున్నారు. ముఖ్యంగా పశ్చిమగోదావరి జిల్లాకు పూర్వ వైభవం తీసుకొస్తామని ఎన్నికల ముందు ఆచంటలో నిర్వహించిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. ప్రధానంగా వరి, ఆక్వా రైతులు తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నారు. రూపాయి 50 పైసలుకు యూనిట్ విద్యుత్ హామీ అమలు చేయాల్సి ఉంది. ఫీడ్, సీడ్ ధరలు స్వల్పంగానే తగ్గాయి. గత ప్రభుత్వ హయాంలో శంకుస్థాపన చేసిన అభివృద్ధి పనులు అనేకం ఉన్నాయి. నూతన విభజిత పశ్చిమగోదావరి జిల్లా ఏర్పాటై నాలుగో ఏడాదిలోకి ప్రవేశించింది. తాత్కాలిక భవనంలోనే కలెక్టరేట్ కొనసాగింది. సొంత గూడు సమకూర్చాల్సి ఉంది. భీమవరంలో స్థలాన్ని సేకరిస్తే ఎయిర్‌పోర్టును సైతం తీసుకొస్తామని కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ ప్రకటించారు. అయితే కలెక్టరేట్‌ను సైతం పి–4 విధానంలో వేరేచోట నిర్మిస్తారనే ప్రచారంతో ప్రజల్లో గందరగోళం నెలకొంది.

జిల్లా అభివృద్ధికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి

జెఎన్‌వి.గోపాలన్, సిపిఎం జిల్లా కార్యదర్శి

పాలకులు సొంత ప్రయోజనాలు పక్కనపెట్టి జిల్లా అభివృద్ధికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి. గోదావరిపై నరసాపురంలో వంతెన నిర్మాణం పూర్తి చేయాలి. మినీహార్బర్ నిర్మాణం చేపట్టాలి. వ్యవసాయ పరిశ్రమలు, అనుబంధ పరిశ్రమలు నెలకొల్పడంపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. ఉండి కృషి విజ్ఞాన కేంద్రం, మార్టేరు వరి పరిశోధనా కేంద్రం, తాడేపల్లిగూడెం ఉద్యాన యూనివర్సిటీ, మత్స్య పరిశ్రమలకు పూర్తిస్థాయి నిధులు ఇవ్వాలి. పరిశోధనలు పెంచి కొబ్బరి, అరటి పరిశోధన ఉప కేంద్రాలు ఏర్పాటు చేయాలి. ఆక్వా యూనివర్సిటీని త్వరగా పూర్తి చేయాలి. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలి. మినీ హైడల్ ప్రాజెక్టు, జల విద్యుత్ కేంద్రం, సోలార్ ప్రాజెక్టులు నిర్మించాలి. నవోదయ పాఠశాలను ఏర్పాటు చేయాలి. తాడేపల్లిగూడెం విమానాశ్రయ నిర్మాణాన్ని పున:పరిశీలించాలి. యానాదులను, చెంచులను ఐటిడిఎ పరిధిలోకి తీసుకురావాలి. ఇళ్ల స్థలాలు లేని ప్రతిఒక్కరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలి. ఖాళీగా ఉన్న ఉద్యోగ, ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలి. కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి. ప్రభుత్వ కాలనీల్లో లబ్ధిదారులకు ఇల్లు నిర్మించడంతోపాటు టిడ్కోగృహాలు లబ్ధిదారులకు అప్పగించాలి. విద్య, వైద్య రంగాలకు పెద్దపీట వేసేలా చర్యలు చేపట్టాలి. గ్యాస్, వ్యవసాయ పరిశ్రమలు నెలకొల్పాలి.

విద్యాదాతల నిలయం.. వీరవాసరం

(2వ పేజీ నుంచి)

విధంగా వీరవాసరం గ్రామాన్ని విద్యానిలయంగా తీర్చిదిద్దిన ఆ మహనీయుడు 1990 ఆగస్టు 7న మృతి చెందారు.

వీరవాసరం గ్రామంలో మద్దాల రామకృష్ణమ్మ తన దాతృత్వంతో గ్రామాన్ని విద్యానిలయంగా మారిస్తే మరో దాత మద్దాల శ్రీరంగనాయకులు ప్రజల సౌకర్యార్థం ప్రభుత్వ కార్యాలయా లన్ని ఒకే చోట ఉండేందుకు రూ.కోట్ల విలువైన భూమిని దానం ఇచ్చారు. గ్రామస్తులు బ్యాంకు ప్రెసిడెంట్‌గా పిలుచుకునే శ్రీరంగనాయకులంటే అప్పట్లో గ్రామస్తులకు భయం, భక్తి రెండూ ఉండేవి. సుదీర్ఘకాలం రైతులకు సేవలందించే సహకార సంఘం బ్యాంకు అధ్యక్షుడిగా పని చేసిన ఆయన తన తల్లితండ్రులు సత్యనారాయణమూర్తి, సూరమ్మ లు నివాసం ఉండే ఇంటినే రైతు ప్రయోజనాల కోసం దానం చేసి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. శ్రీ రంగనాయకులు రెండు పర్యాయాలు గ్రామ సర్పంచిగా, సహకారం సంఘం అధ్యక్షుడిగా సేవలందించారు. ఆయన సమర్థతను గుర్తిం చిన అప్పటి పాలకులు రాష్ట్రస్థాయిలో అఫెక్స్ సభ్యులుగా, కో-ఆపరేటివ్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూ ట్ ఛైర్మన్‌గా నియమించడంతో రాష్ట్ర స్థాయిలో కూడా ఆయన సేవలందించారు. నేడు వీరవాసరం గ్రామం రాజకీయంగా చైతన్యంగా ఉందంటే శ్రీ రంగనాయకులు వేసిన బాటలే అనేది నేటి తరం నాయ కులూ చెబుతూ ఉంటారు. అప్పట్లో గ్రామ స్తులు అవసరాలను తీర్చడంలో శ్రీరంగనా యకులు ముందుండేవారని చెబుతూ ఉంటారు. తాలూకా వ్యవస్థ రద్దయిన తర్వాత మండల వ్యవస్థ వచ్చింది. దీంతో మండల కేంద్రంగా ఉన్న వీరవాసరంలో కార్యాలయాల నిర్మాణానికి ప్రభుత్వ స్థలం కొరతగా ఉంది. దీంతో అద్దె భవనాల్లో కార్యకలాపాలు నడిచేవి. గ్రామంలో విసిరేసినట్టు ఆయా కార్యలయాలు ఉండటంతో ప్రజలు నానావస్థలు పడేవారు. ఒక కార్యాలయం నుంచి మరో కార్యాలయానికి వెళ్లాలంటే ఒక రోజంతా వాటి చుట్టూ తిరిగే పరిస్థితిని అప్పట్లో ప్రజలు ఎదుర్కొనేవారు. 1995-2000 మధ్యలో శ్రీరంగనాయ కులు సర్పంచిగా ఉన్న సమయంలో ప్రభుత్వం మండల కార్యాలయాల భవనాలు ఏర్పాటు చేయడానికి ముందుకొ చ్చింది. వీరవాసరంలో ఎక్కువ భాగం చెరువు, పోరంబోకు స్థలాలు ఉండటంతో కార్యాలయాల నిర్మాణానికి స్థలం దొరకని పరిస్థితి. ఆ సమయంలో సర్పంచిగా ఉన్న శ్రీరంగనాయకులు నేడు రూ.పది కోట్ల విలువైన రెండు ఎకరాల భూమిని ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణానికి ఇవ్వడానికి ముందుకొచ్చారు. తహశీల్దార్, మండల పరిషత్, మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు తన పేరున ఉన్న భూమిని ఇచ్చారు. ఫలితంగా జాతీయ రహదారిని ఆనుకుని మండల కార్యాలయాలన్ని ఒకే చోట ఏర్పాటవ్వడంతో ప్రజల అవస్థలు తప్పాయి. దీంతో ఒక ఎకరం స్థలంలో మండల పరిషత్, తహశీల్దార్ కార్యాలయాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంతో పాటు ఉపాధ్యాయుల కోరిక మేరకు యుటిఎఫ్ కార్యాలయం, మరో ఎకరంలో వివాహాది శు భకార్యాలు నిర్వహిం చుకోవడానికి తిరుమల తిరుపతి దేవస్థానం ప్రజావిరాళాలతో కళ్యాణ మండపం నిర్మిం చారు. రామకృష్ణమ్మ, శ్రీరంగనాయకుల దాతృత్వాన్ని గుర్తించిన గ్రామస్తులు స్థానిక తూర్పు చెరువు సెంటర్ వద్ద వారి విగ్రహాలను ఏర్పాటు చేసి ప్రతి ఏడాది గ్రామానికి వారు చేసిన సేవలను స్మరించుకుంటూ నివాళులర్పిస్తున్నారు. ఇదే కోవకు చెందినవారు బోను వీరమ్మ, కోడూరి వెంకన్న, కోడూరి పుల్లమ్మలు. వీరిలో వీరమ్మ విజ్ఞాన దాతగా, కోడూరి వెంకన్న, కోడూరి పుల్లమ్మ ఆరోగ్య ప్రదాతలుగా చెప్పుకోవచ్చు. 18వ శతాబ్దంలో కెఆర్‌వి.కృ ష్ణారావు అనే జమీందారు వీరవాసరంలో ఉండేవారు. ఆయన సాహిత్య అభిమాని. ఆ రోజుల్లోనే వీరవాసరంలో ఒక పఠనాలయాన్ని (గ్రంథాలయం) నిర్వహించేవారు. ఆయన కుమారుడు రామచంద్రవెంకటకృష్ణారావు విద్యా వంతుడు. తండ్రి ప్రోత్సాహంతో ఈ గ్రంథాల యాన్ని కొనసాగించేవారు. 1930 నాటికి ఈ గ్రంథాలయం అశ్రద్ధకు గురైంది. 1934లో తాలూకా బోర్డులు రద్దవడంతో వీరవాసరం గ్రంథాలయం కూడా మూతపడింది. దీంతో వీరవాసరంలో గ్రంథాలయం లేకుండా పోయింది. ఆంధ్రరాష్ట్ర గ్రంథాలయోద్యమ పితామహుడు అయ్యంకి జిల్లాలో రెండు దఫాలుగా గ్రంథాయల యాత్రలు నిర్వహించారు. ఆ సమయంలో వీరవాసరాన్ని సందర్శించిన ఆయన స్థానిక యువకులను సమీకరించి గ్రంథాయలం ఏర్పాటు చేశారు. ఇలా ప్రారంభమైన గ్రంథాలయాన్ని 1951లో వీరవాసరం పంచాయతీ ఏర్పడటంతో స్వాధీనం చేసుకుంది. 1985 వరకు పంచాయతీ వారు ఒక గుమస్తా ఆధ్వర్యంలో దీన్ని నిర్వహించారు. ఈ గ్రంథాలయం 1977 నవంబర్‌లో అప్పటి సర్పంచి బోను నారాయణ ప్రోత్సాహంతో దాత బోను వీరమ్మ తన భర్త బోను పవిడయ్య జ్ఞాపకార్థం గ్రంథాలయానికి శాశ్వత భవనం నిర్మించడానికి ముందుకు రావడంతో అప్పటి నుంచి పంచాయతీలో కొనసాగుతున్న గ్రంథాలయ నిర్వహణను భవనంలోకి మార్చడంతో వారు విజ్ఞాన దాతలుగా ప్రసిద్ధికెక్కారు. 1986 సెప్టెంబర్‌లో శాఖా గ్రంథాలయంగా జిల్లా సంస్థ గ్రంథాయల సంస్థ ఆధీనంలోకి మారింది. 2018లో రూ.30.25 లక్షలతో అదే దాతల పేరుతో అదే స్థలంలో మరో నూతన భవనం నిర్మించారు. ఇదే విధమైన ఆదర్శ భావాలు కలిగినవారు వీరవాసరం గ్రామానికి చెందిన కోడూరి వెంకన్న, పుల్లమ్మ మొదటలో ఆర్థికంగా అంత స్థితిమంతులు కాకపోయినా కాలక్రమేనా వారి కష్టంతో అర్థికంగా స్థిరపడ్డారు. వీరు అప్పటి గ్రామ సర్పంచి గ్రంధి వెంకట్రావుతో సన్నిహిత సంబంధాలు కలిగి ఉండేవారు. వీరి సన్నిహితం ఎంతంటే కోడూరి వెంకన్న ఇనుపపెట్టెని వెంకట్రావు ఇంట్లో పెట్టి ప్రతిరోజు ఉదయం తెచ్చుకుని సాయంత్రం తిరిగి అక్కడకు తీసుకెళ్లిపెట్టేవారు. దీంతో గ్రంధి వెంకట్రావు ప్రోత్సాహం, తను ఆర్థికంగా స్థిరపడటానికి కారణమైన వీరవాసరం గ్రామంపై ఉన్న మమకారంతో సంత మార్కెట్‌లో ఉన్న ఆయుర్వేద ఆసుపత్రి భవన నిర్మాణానికి వెంకన్న, పులమ్మలు ముందుకు వచ్చి తమ వంతు ఆర్థిక సహాయంగా అప్పట్లో రూ.మూడు లక్షలు విరాళం అందించి ప్రధాన దాతగా ఉన్నారు. దీంతో వీరు ప్రధాన దాతలుగా ఉండటంతో ఆ ఆసుపత్రికి వారి పేరున శ్రీ కోడూరి వెంకన్న ధర్మపత్ని శ్రీమతి పుల్లమ్మ స్మారక సమితి ధర్మాసుపత్రిగా నామకరణం చేసి 1972లో అప్పటి కలెక్టర్ ఎస్ఆర్.గోవిందరాజన్ చేతులమీదుగా ప్రారంభించారు.



గ్రామాభివృద్ధే లక్ష్యంగా కృషి

ఉండి గ్రామ పంచాయతీ కార్యదర్శి అనిల్‌కుమార్

ప్రజాశక్తి - ఉండి

గ్రామాభివృద్ధే లక్ష్యంగా పంచాయతీ పాలకవర్గం పనిచేస్తుందని ఉండి గ్రామ పంచాయతీ కార్యదర్శి అనిల్‌కుమార్ అన్నారు. జాతీయ రహదారిని ఆనుకుని చిట్టడవిలా ఉన్న కలిదిండి రామచంద్రరాజు జన్మభూమి పార్క్‌ను స్థానిక ఎంఎల్‌ఎ, డిప్యూటీ స్పీకర్ కనుమూరి రఘురామకృష్ణరాజు ఆదేశాల మేరకు స్థానిక నాయకుల సహకారంతో గత ఏడాది ఆక్రమణదారుల నుంచి విముక్తి కలిగించి ఎంతో సుందరంగా, ఆకర్షణీయంగా తీర్చిదిద్దడం జరిగిందని అనిల్ తెలిపారు. నాటి నుంచి చిన్నారులకు ఆహ్లాదకర వాతావరణం కల్పించడమే కాకుండా పెద్దలకు వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయడంతో ఉదయం వేల వాకింగ్ చేసుకోవడానికి ఉపయోగకరంగా ఉందన్నారు. చిన్నారులకు అవసరమైన జారుడు బల్లలు, ఊయల వంటివి ఏర్పాటు చేయడమే కాకుండా యువకులకు అవసరమైన జిమ్ సామాగ్రిని కూడా దాతల సహకారంతో ఏర్పాటు చేయడంతో యువకులకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ పార్కులో ఇండోర్ బ్యాడ్మింటన్ గ్రౌండ్ ఏర్పాటు చేయడంతో బ్యాడ్మింటన్ క్రీడాకారులకు, క్రికెట్ ప్రాక్టీస్ కావడానికి ఉపయోగకరంగా ఉందని, ఈ పార్కును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అనిల్ కోరారు. అదేవిధంగా ఉండి మెయిన్ సెంటర్‌లో రహదారి విస్తరణకు ఆక్రమణలు తొలగించామని, ఉండి రైల్వే స్టేషన్‌కు వెళ్లడానికి ఉన్న ఇరుకు రహదారిని విస్తరణ చేయడానికి ఆ ప్రాంతంలో ఆక్రమణలు తొలగించడం జరిగిందని ఆయన వివరించారు. పాములపర్రు గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన మంచినీటిని ఇవ్వాలనే సదుద్దేశ్యంతో ఉండి, గణపవరం రహదారిలోని ఆక్రమణలు తొలగించి వ్యర్థాలను పంట కాలువలో వేయకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటున్నామన్నారు. ఈ ఆక్రమణదారులలో ఎవరికైనా ఇంటి స్థలం లేకపోతే వారికి స్థలం కేటాయించడం కూడా జరుగుతుందన్నారు. ఉండి ప్రధాన పంట కాలవలో ఉన్న మరుగుదొడ్డి పైపులైనులను రఘురామకృష్ణరాజు ఆదేశాల మేరకు నీటి సంఘం సహకారంతో తొలగించడంతో ఉండి గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన నీరు అందించేందుకు వీలవుతుందన్నారు. జలజీవన్ మిషన్ కార్యక్రమంలో భాగంగా మైక్రో ఫిల్టర్‌లని ఏర్పాటు చేయడం జరిగిందని, త్వరలోనే అవి ప్రారంభోత్సవం జరిపి స్వచ్ఛమైన తాగునీటిని ప్రతి ఒక్కరికి పబ్లిక్ కుళాయిల ద్వారా ఇవ్వడానికి కృషి చేస్తున్నామన్నారు. ఇప్పటికే గ్రామంలో కావలసిన సీసీ రహదారుల నిర్మాణాలు పూర్తయ్యాయని అనిల్ తెలిపారు.

తెలుగు పత్రికలకు వారధి ఆంధ్ర పత్రిక


ఆంధ్రపత్రిక

తెలుగులో పూర్తిస్థాయి దిన పత్రికగా ఆంధ్ర పత్రికను స్థాపించి, నిర్వహించిన కాశీనాధుని నాగేశ్వరరావు పంతులు చిరకాలం స్మరించుకోదగిన మహా నీయుడు. అంతకు ముందు అనేక మంది కొద్దికాలం పాటు చిన్నా పెద్దా పత్రికలను నెలకొల్పి నడిపించారు. కానీ అవి పత్రికా వ్యవస్థలో రాణించలేక పోయాయి. నాగేశ్వరరావు 1908 ఆగష్టు 8న ఆంధ్రపత్రికను తెలుగు వార పత్రికగా ప్రారంభించారు. ఆయన స్వదేశీ పరిశ్రమలను స్థాపించాలన్న వాంఛతో కోల్‌కతా, ముంబాయి వంటి నగరాలను సందర్శించి, ముంబయిలో అమృతాంజనం పరిశ్రమను నెలకొల్పారు. తెలుగు వారిలో స్వాతంత్ర్య కాంక్షను పెంపొందించాలనే లక్ష్యంలో ఆంధ్రపత్రికను స్థాపించారు. ఆంధ్రపత్రికను 1914 ఏప్రిల్ 1న మద్రాసుకు తరలించి, దానిని దినపత్రికగా వెలువరించారు. రాజద్రోహం నేరం కింద మూడేళ్లు కఠినకారాగార శిక్షను అనుభవించిన గాడిచర్ల హరిసర్వోత్తమరావు తో మాట్లాడేందుకు కొందరు భయపడే ఆ రోజుల్లో ఆయనను 'ఆంధ్ర పత్రిక' దినపత్రికకు మొదటి సంపాదకునిగా నియమించారు. ఇండియన్ ఎక్స్‌ప్రెస్ యజమాని రామ్‌నాథ్ గోయంకా మద్రాసులో 1938లో తెలుగు దినపత్రికగా ఆంధ్రప్రభను స్థాపించే వరకూ తెలుగువారికి ఆంధ్రపత్రిక ఏకైక దినపత్రికగా వెలుగొందింది. ఆంధ్ర పత్రిక ద్వారా తెలుగు ప్రజలను రాజకీయంగాను, సాంఘికపరంగాను చైతన్య పరిచారు. అంతేకాదు 'భారతి' అనే చైతన్య పత్రికను కూడా నెలకొల్పి సాహిత్య, సాంస్కృతిక కళారంగాలను ప్రోత్సాహించారు. తన పత్రిక ద్వారా అనేక మంది పాత్రికేయులను, రచయితలను పెంపొందించడానికి సహాయపడ్డారు. దినపత్రికను నిర్వహించడం ఆ రోజుల్లో ఎంతగానో నష్ట దాయకమైనప్పటికీ నాగేశ్వరరావు వెనుకాడకుండా ఆంధ్ర పత్రికను కొనసాగించారు.

తెలుగు ప్రజలకు దిన పత్రికను తొలిసారిగా అందించి మహత్తర సేవలందించిన కాశీనాధుని నాగేశ్వరరావు అత్యంత పూజనీయుడని, ఆయన ఫొటోను ప్రజాశక్తి కార్యాలయంలో ఉంచడం సముచితమని సుందరయ్యగారు సలహా ఇచ్చారంటే ఆయన కృషి పట్ల ఎంతగా గౌరవాభిమానాలు ఉన్నాయో గ్రహించవచ్చు. నాగేశ్వరరావు కృష్ణా, ఉభయ గోదావరులు సంయుక్త నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా శాసనసభకు పెద్ద మెజారిటీతో ఎన్నికయ్యారు. విజయవాడలోని ఆయనకు చెందిన దుర్గాభవనం కాంగ్రెస్ కార్యకలాపాలకు నిలయంగా మారింది.

నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యం

ప్రధానోపాధ్యాయులు పి.సత్యనారాయణరాజు

ప్రజాశక్తి - ఉండి

పాఠశాలలో ఆహ్లా దకర వాతావరణం ఏర్పాటుచేసి నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు మండలంలోని మహదేవపట్నంలోని ఉత్తరపాలెం మండల పరిషత్ ప్రత్యేక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, నోబుల్ టీచర్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.సత్యనారాయణ రాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో వంట షెడ్డు ముందు భాగంలో షెడ్డు ఏర్పాటు చేయడానికి సుమారు రూ.40 వేల వ్యయం అవుతుందని, దీనికి దాతలు ముందుకు రావడం శుభ పరిణామమని అన్నారు. దీంతోపాటు పాఠశాల ఆవరణలో మొక్కలు ఏర్పాటు చేసి ఆహ్లాదకర వాతావరణం ఏర్పాటు చేయడానికి ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. విద్యార్థుల సంఖ్యను పెంచడంతోపాటు మెరిట్ విద్యార్థులను ప్రోత్సహించడానికి తన వంతుగా ఏటా రూ.10 వేల నగదు బహుమతి అందజేయడమే కాకుండా దాతలను సమీకరించి మరిన్ని బహుమతులు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. విద్యార్థులకు చదువులో అవసరమైన మెలకువలు నేర్పించడంతో వారు సులభంగా చదువు నేర్చుకోగలరని, ఆవిధంగా నాణ్యమైన విద్యను అందించడానికి తమ వంతు కృషి చేస్తున్నామని సత్యనారాయణ రాజు తెలిపారు.

దాతల సహకారంతో పాఠశాల అభివృద్ధి

ఉండి జెడ్‌పి హైస్కూల్ హెచ్‌ఎం వై.రామలక్ష్మి

ప్రజాశక్తి - ఉండి

దాతల భాగస్వా మ్యంతో స్థానిక ఎంఎల్‌ఎ, డిప్యూటీ స్పీకర్ కనుమూరి రఘురామకృష్ణరాజు సహకారంతో శతవసంతాల చరిత్ర కలిగిన ఉండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను అభివృద్ధి చేయడం జరిగిందని పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు వై.రామలక్ష్మి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాకాలంలో పాఠశాల క్రీడా మైదానం చెరువులాగా మారేదని, దాతలను సమీకరించి క్రీడా మైదానాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి త్వరలోనే క్రికెట్ గ్రౌండ్‌గా మార్చేందుకు అవసరమైన ఏర్పాట్లను రఘురామకృష్ణరాజు పూర్తి చేశారని ఆమె తెలిపారు. అదేవిధంగా పాఠశాల పెంకుటిల్లు మరమ్మత్తులు చేయించడం జరిగిందని, ఉపాధ్యాయులందరూ సమిష్టి కృషితో విద్యాబోధన చేయడంతో గతంలో ఎన్నడు లేని విధంగా సుమారు 22 మంది విద్యార్థులకు 500పైన మార్కులు వచ్చాయని, ఇదే స్ఫూర్తితో ఈ ఏడాది మండల ప్రథమ స్థానంలో తమ విద్యార్థులను నిలిపేందుకు విద్యా సంవత్సరం ప్రారంభం నుంచే ప్రత్యేక తరగతులు నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు. పాఠశాలలో చదివే విద్యార్థులను ప్రోత్సహించడానికి, విద్యార్థుల సంఖ్యను పెంచడానికి గొర్తి ఫౌండేషన్, విజయలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్, స్ఫూర్తి చారిటబుల్ ట్రస్ట్, గోవాడ శేషు, మరికొంత మంది దాతలు, కొందరు ఉపాధ్యాయులు నగదు బహుమతులు అందించి పాఠశాలకు పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నారని వారందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వై.రామలక్ష్మి తెలిపారు. పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన అన్ని రకాల సౌకర్యాలను ఏడాది కాలంలోనే ఏర్పాటు చేయడం జరిగిందని వారు వివరించారు. గత ఏడాది విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ పాఠశాలకు వచ్చిన సమయంలో విద్యా ప్రమాణాలు పెంచాలని సూచించడంతో

పిల్లలు ఆడుకుంటున్నప్పుడు మనం వారి ఆకాంక్షలను గమనిస్తూ వుండాలి. వాటి వెనక వున్న వారి ఆకాంక్షలు అర్థం చేసుకుంటూ వుండాలి. వాటికి మనం చేయూతనిస్తే...ఆ పిల్లలే భవిష్యత్తులో ఉత్తమ పౌరులుగా తయారవుతారు.

- గిజూభాయి, ప్రసిద్ధ విద్యావేత్త.

జన, కుల గణనలో కీలకాంశాలు

న్యాయం కోసం జరిపే పోరాటంలో కుల సమాచారం ఒక శక్తివంతమైన సాధనంగా ఉపయోగపడుతుంది. అసమానతల నిజ స్వభావాన్ని బహిర్గతం చేయడానికి, ప్రస్తుత విధానాల వైఫల్యాన్ని బయటపెట్టడానికి, కుల ఆధారిత రాజకీయాలను ఎండగట్టడానికి ఇది సాయపడుతుంది. ఒక్క మాటలో చెప్పాలంటే కులాల వారీగా జనాభా లెక్కలు సేకరిస్తే కులాలకు అతీతంగా నిర్మాణాత్మక మార్పుల కోసం పోరాడే విస్తృత ఉద్యమం ఊపిరి పోసుకుంటుంది. నాణ్యమైన విద్య, ఆరోగ్య సంరక్షణ, గృహ నిర్మాణం, భూసంస్కరణలు, ఉపాధి హామీలు, ప్రభుత్వ సేవల కల్పనలో సార్వత్రిక ప్రవేశం లభిస్తుంది.

> **కుల సమాచారం ఉపయుక్తమైనదే అయినప్పటికీ అది అన్నింటికీ మందు కాదు. కుల సమాచారం అందుబాటులో ఉన్నచోట కూడా ఎస్సీ, ఎస్టీలలో అసమానతలు వేళ్లూనుకుపోయి ఉన్నాయి. కేవలం కులగణన ద్వారా న్యాయం చేకూరదు. కుల వ్యవస్థ నిర్మూలన కోసం పోరాడడంలో మన నిబద్ధతను అనవసరమైన భ్రమలు బలహీనపరుస్తాయి. ముఖ్యంగా మోడీ ప్రభుత్వ హయాంలో నయా ఉదారవాద విధానాలు సంక్షేమ కార్యక్రమాలను బలహీనపరిచాయి. ప్రైవేటీకరణను ప్రోత్సహించాయి. ప్రభుత్వ వ్యయాన్ని తగ్గించాయి. అట్టడుగు వర్గాల అభ్యున్నతికి ఉద్దేశించిన పథకాలను నీరుకార్చాయి. ఈ వ్యవస్థీకృత సమస్యలను సవాలు చేయని పక్షంలో కులగణన మాత్రమే పేదలు, అణగారిన వర్గాల జీవితాలను మార్చదు.**

సుదీర్ఘ జాప్యం, అనిశ్చితి అనంతరం ఎట్టకేలకు 2027లో జాతీయ జనాభా లెక్కల సేకరణ కోసం భారత రిజిస్ట్రార్ జనరల్ నోటిఫికేషన్ జారీ చేశారు. రాబోయే ఈ జనగణనలో ప్రధాన మార్పు ఏమిటంటే కులగణనను చేర్చాలని నిర్ణయించడం. కులగణనను అధికార బిజెపి, దాని సైద్ధాంతిక మాతృసంస్థ రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్.ఎస్.ఎస్) చాలా కాలంగా వ్యతిరేకిస్తున్నాయి. సామాజిక న్యాయం కోసమే ఈ చర్య తీసుకోవడం జరిగిందని ఇప్పుడు బిజెపి ప్రతినిధి చెబుతున్నప్పటికీ ఈ నిర్ణయం వెనుక సూత్రబద్ధమైన నిబద్ధత కంటే రాజకీయ ఉద్దేశాలు ఉన్నాయని అర్థమవుతోంది.

కోవిడ్-19 మహమ్మారి కారణంగా జనాభా లెక్కల సేకరణ ఆలస్యమైనప్పటికీ ఆ తర్వాత దానిని చేపట్టడంలో బిజెపి పెద్దగా ఆసక్తి చూపలేదు. బహుశా నియోజకవర్గాల పునర్విభజనను త్వరగా జరపాలని భావించి ఉండవచ్చు. రాజ్యాంగం ప్రకారం 2026 తర్వాత చేపట్టే తొలి జనగణన ఆధారంగా పునర్విభజన ప్రక్రియను నిర్వహించాల్సి ఉంటుంది. 2026కు ముందు జనాభా లెక్కల సేకరణ జరిపితే పునర్విభజనను చేపట్టడం సాధ్యపడదు. ఇప్పుడు 2027లో జనగణన జరపాలని నిర్ణయించినందున వెంటనే పునర్విభజన కసరత్తుకు శ్రీకారం చుట్టబోతున్నారు.

కులగణన చేపట్టాలన్న డిమాండ్లను బిజెపి నిరంతరం వ్యతిరేకిస్తూనే ఉంది. కులాల వారీగా లెక్కల సేకరణను వ్యతిరేకించాలని తాము విధానపరమైన నిర్ణయం తీసుకున్నట్లు 2021లో లోక్‌సభకు కేంద్రం తెలియజేసింది. సుప్రీంకోర్టుకు సమర్పించిన అఫిడవిట్‌లో కూడా ఇదే వైఖరిని పునరుద్ఘాటించింది. ప్రధానమంత్రి స్వయంగా లోక్‌సభ ఎన్నికలకు ముందు 2023లో చేసిన ప్రసంగంలో కుల విభజనను తక్కువ చేసి మాట్లాడారు. భారతదేశంలో కేవలం నాలుగు కులాలు...మహిళలు, యువత, రైతులు, పేదలు...మాత్రమే ఉన్నాయని ఆయన ప్రకటించారు.

కులగణన విషయంలో బిజెపి దీర్ఘకాలిక వ్యతిరేకత దాని భావజాలంలోనే ఉంది. కులగణనను సంఘ్‌పరివార్ ఎప్పుడూ అనుమానంగానే చూస్తోంది. అది హిందూ సమాజంలోని తీవ్ర అసమానతలను బయటపెడుతుందని, తాము హిందూత్వ ద్వారా కోరుకున్న ఐక్యతను దెబ్బతీస్తుందని భయపడింది. అయితే వాస్తవానికి కుల గణాంకాలు అట్టడుగు వర్గాల స్వరాన్ని పెంచుతాయని, వనరులను మరింత సమానంగా పంపిణీ చేయాలని ఆ వర్గాలు డిమాండ్ చేస్తాయని, బిజెపి-ఆర్‌ఎస్‌ఎస్ మత సమీకరణ వ్యూహాన్ని సవాలు చేస్తాయని సంఘ్‌పరివార్ ఆందోళన చెందుతోంది.

రాజకీయ యూటర్న్

అయినప్పటికీ బిజెపి తన వైఖరిని మార్చుకుంది. 2024 ఎన్నికలలో ఎదురైన పరాజయాలు, ఓబీసీ ఓటర్లలో పడిపోతున్న మద్దతును దృష్టిలో పెట్టుకొని 2027 జనగణనలో కులాల వారీ సమాచారాన్ని సేకరిస్తామని ప్రకటించింది. ఇది రాజకీయ ప్రేరేపిత మార్పుగా కన్పిస్తోంది. కులగణనను ప్రతిపక్ష పార్టీలు రాజకీయం చేస్తున్నాయని విమర్శిస్తున్న బిజెపి, వారి ప్రభావాన్ని తటస్థం చేసేందుకు వాటి డిమాండ్‌నే అందిపుచ్చుకుంది. ఆర్‌ఎస్‌ఎస్ సైతం సానుకూల వైఖరి ప్రదర్శించింది. ఎన్నికల ప్రయోజనాల కోసం ఉపయోగించనంత వరకూ కులాల సమాచారాన్ని సంక్షేమ ప్రయోజనాల కోసం వాడుకోవచ్చునని ఆర్‌ఎస్‌ఎస్‌కు చెందిన ప్రముఖ ప్రతినిధి ఒకరు తెలిపారు.

చాలా కాలంగా కుల ఆధారిత సమాచారం అందుబాటులో లేకపోవడానికి కాంగ్రెస్ కూడా బాధ్యత వహించాల్సి ఉంటుంది. ఆ పార్టీ కులగణనను నిర్వహించలేదు లేదా మండల్ కమిషన్ సిఫార్సులను వెంటనే అమలు చేయలేదు. 2011లో సామాజిక-ఆర్థిక కులగణన (ఎస్.ఇ.సి.సి)ను చేపట్టింది కానీ దానిని ఉద్దేశపూర్వకంగానే సార్వత్రిక గణన నుండి వేరుచేసింది. ఆ తర్వాత కచ్చితత్వం లోపించిందంటూ కులగణనను పక్కన పెట్టింది. 2014లో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం ఎస్.ఇ.సి.సి డేటాను పూర్తిగా పక్కన పెట్టింది. దీంతో ఈ ప్రక్రియ కోసం ఖర్చు చేసిన రూ.5,000 కోట్ల ప్రజాధనం వృథా అయింది.

భారతదేశంలో కులగణనకు సుదీర్ఘమైన, విభిన్నమైన చరిత్ర ఉంది. 1881 నుండి 1941 వరకూ జనాభా లెక్కల సేకరణలో కులాల సమాచారాన్ని కూడా తీసుకునే వారు. స్వాతంత్ర్యానంతరం దీనికి స్వస్తి చెప్పారు. ఇకపై జనాభా లెక్కల సేకరణలో కుల ప్రస్తావన ఉండబోదని 1950లో వల్లభ్‌భాయ్ పటేల్ ప్రకటించారు. కుల సమాచార సేకరణను తిరిగి ప్రారంభించాలని 1953లో కాకా కాలేల్కర్ నేతృత్వంలోని వెనుకబడిన తరగతుల మొదటి కమిషన్, ఆ తర్వాత 1980లో మండల్ కమిషన్ ప్రభుత్వాన్ని కోరాయి. కచ్చితమైన సంఖ్య లేనిపక్షంలో రిజర్వేషన్లు, సంక్షేమ విధానాలు లోపభూయిష్టంగా ఉంటాయిని వాదించాయి. అయినప్పటికీ ఆ తర్వాత కేంద్రంలో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాలు ఈ సిఫార్సులను పట్టించుకోలేదు. రాబోయే జనగణనలో కులాల సమాచారాన్ని సేకరించాలని 2021లో వెనుకబడిన తరగతుల జాతీయ కమిషన్ మరోసారి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

జాతీయ స్థాయిలో కులాల సమాచారం లేకపోవడంతో అనేక రాష్ట్రాలు సొంతగా కుల సర్వేలు ప్రారంభించాయి. స్వతంత్ర భారత చరిత్రలో తొలిసారి 1968లో కేరళలో ఇ.ఎం.ఎస్ నంబూద్రిపాద్ నేతృత్వంలోని ఎల్డీఎఫ్ ప్రభుత్వం సమగ్ర, శాస్త్రీయ పద్ధతిలో కుల వివరాల సేకరణ కోసం కులాలు, వర్గాలపై సామాజిక-ఆర్థిక సర్వే చేపట్టింది. రాష్ట్ర జనాభాలో ఓబీసీలు, అత్యంత వెనుకబడిన తరగతుల వారు 63 శాతానికి పైగా ఉన్నారని 2023లో బీహార్‌లో నిర్వహించిన కుల సర్వే తేల్చింది. దీంతో వెనుకబడిన తరగతుల రిజర్వేషన్లను ఆ రాష్ట్ర ప్రభుత్వం 50 నుండి 65 శాతానికి పెంచింది. అయితే కోర్టు వివాదం కారణంగా దాని అమలు ఆగిపోయింది. అదే విధంగా తెలంగాణ ప్రభుత్వం 2024లో కుల సర్వే నిర్వహించి విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థలలో వెనుకబడిన తరగతుల రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతూ బిల్లును ఆమోదించింది. రాజ్యాంగంలోని తొమ్మిదో షెడ్యూలులో చేర్చడం కోసం దానిని ..14లో



పూర్వ విద్యార్థుల సహకారం.. పాఠశాల ప్రగతి పథం

చెరువు చుట్టూ రివిట్‌మెంట్ పనులను పరిశీలిస్తున్న పూర్వ విద్యార్థుల సంఘం నేతలు

ప్రజాశక్తి - కాళ్ల

పలువురు దాతలు, పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు తాము సంపాదించిన దానిలో కొంత మొత్తాన్ని పాఠశాలలకు విరాళంగా అందించి పాఠశాల, విద్యాభివృద్ధికి సహకరిస్తున్నారు. మరికొందరు నగదు ప్రోత్సాహకాలు అందించి విద్యార్థుల్లో పోటీతత్వాన్ని పెంచడానికి కషి చేస్తున్నారు.

కోపల్లె గ్రామంలో శ్రీ మంతెన దుర్గరాజు రాజయమ్మ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను 1950లో ఏర్పాటు చేశారు. ఆ పాఠశాల పూర్వ విద్యార్థులు, కోపల్లె, జక్కరం, పెదఅమిరం, వేంపాడు గ్రామాలకు చెందిన దాతలు, పాఠశాలలో పని చేసిన ఉపాధ్యాయులు బడిపై ఉన్న మమకారంతో కొంత డబ్బును విరాళంగా అందించి సైకిల్ షెడ్డు నిర్మాణం, మినరల్ వాటర్ ప్లాంట్, సిమెంట్ రోడ్డు నిర్మాణం, కళావేదిక, గార్డెన్, క్రీడా మైదానం, మంచినీటి చెరువు రివెట్‌మెంట్, కంప్యూటర్ ఏర్పాటు వంటి అభివృద్ధి పనులు చేపట్టారు. రూ.60 లక్షలతో చేపట్టిన అభివృద్ధి పనులు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగకరంగా ఉన్నాయి. పాఠశాల ఆవరణలో ఉన్న మంచినీటి చెరువు చుట్టూ రివెట్‌మెంట్ పనులు రూ.15 లక్షలతో చేస్తున్నారు. పంట కాలువ నుంచి నేరుగా మంచినీటిలోకి వచ్చేలా మోటార్‌ను ఏర్పాటు చేసి పైపులైన్ పనులు చేపట్టారు. మంచినీటి చెరువు చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మిస్తున్నారు. మండల పరిషత్ నిధులు రూ.మూడు లక్షలతో అభివృద్ధి పనులు చేపట్టారు. గ్రౌండ్‌లో క్రీడా మైదానాన్ని మెరక చేసి అన్ని రకాల క్రీడా కోర్టులను ఏర్పాటు చేశారు. దంతులూరి సూర్యనారాయణరాజు, సాగిరాజ అప్పలరాజు (సింగపూర్ అప్పలరాజు) ఆర్థిక సహకారంతో గ్రౌండ్‌లో అభివృద్ధి పనులు చేపట్టారు. జక్కరం గ్రామానికి చెందిన సాగిరాజు అప్పలరాజు (సింగపూర్ అప్పలరాజు) రూ.ఆరు లక్షల ఆర్థిక సాయం అందించడంతో సైకిల్ షెడ్డును నిర్మించారు.

హైస్కూల్‌లో ఆర్‌ఒ ప్లాంట్ నిర్మాణానికి దాతలను సమీకరించడంలో ఉండి మాజీ ఎంఎల్‌ఎ మంతెన రామరాజు ముందుకొచ్చారు. విర్బాక్ కంపెనీ ఆధ్వర్యంలో మినరల్ వాటర్ ప్లాంట్‌ను రూ.3.50 లక్షలతో మాజీ ఎంఎల్‌ఎ ప్రోత్సాహంతో ఏర్పాటు చేశారు. పాఠశాల విద్యార్థులకు శుద్ధి చేసిన తాగునీరు అందించనున్నారు.

ఎంపిపి పెన్మెత్స శిరీష విశ్వనాథరాజు కృషితో హైస్కూలులో మండల పరిషత్ నిధులు రూ.మూడు లక్షలు మంజూరయ్యాయి. సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులు పూర్తయ్యాయి. హైస్కూల్‌కు వచ్చే ప్రధాన రహదారిలో సిమెంట్ రోడ్డు నిర్మాణం విద్యార్థులకు ఎంతో ఉపయోగకరం.

ఉండి మాజీ ఎంఎల్‌ఎ పాతపాటి సర్రాజు జ్ఞాపకార్థంగా వారి కుమారులు పాతపాటి వెంకట శ్రీనివాసరాజు(వాసు), పాతపాటి యుగంధర్‌వర్మలు కళావేదికను నిర్మించేందుకు ముందుకొచ్చారు. సుమారు రూ.ఏడు లక్షలతో నిర్మించారు. స్కూల్ ఆవరణలో వివిధ రకాల మొక్కలు నాటి సంరక్షిస్తున్నారు. చుట్టూ పచ్చని చెట్లు, వివిధ రకాల మొక్కలు, పరిశుభ్రమైన ఆవరణతో బడి ప్రకృతి ఒడిలో ఉన్నట్లుగా అనిపిస్తుంది. గార్డెన్ ఏర్పాటుకు వేంపాడు గ్రామానికి చెందిన రిటైర్డ్ ప్రొఫెసర్ వేగేశ్న సత్యనారాయణరాజు (విఎస్ఎన్.రాజు) రూ.లక్ష ఆర్థిక సహకారం అందించారు. ప్రస్తుతం పాఠశాలలో 600 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు.

రూ.కోటితో పాఠశాల అభివృద్ధికి కంకణం

కొత్తపల్లి బంగార్రాజు, పూర్వ విద్యార్థుల సంఘం కార్యదర్శి, జక్కరం

కోపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను పూర్వ విద్యార్థుల విరాళాలు రూ.60 లక్షలతో పాఠశాల అభివృద్ధి పనులు చేశాం. రూ.పది లక్షలతో పలు కంప్యూటర్లు ఏర్పాటు చేసి, ఉద్యోగిని ఏర్పాటు చేసి నెలకు రూ.50 వేలు పూర్వ విద్యార్థుల సంఘం నుంచి ఇస్తున్నాం. ఇంకా కోటి రూపాయల విరాళాలు సేకరిస్తాం విఎస్ఎన్.రాజు సూచనలు, సలహాల మేరకు ఎన్ఆర్ఐలు, పూర్వ విద్యార్థుల నుంచి విరాళాలు సేకరించి పాఠశాలను సుందరంగా నిర్మిస్తాం. పాఠశాలలో పలు అభివృద్ధి పనులు చేయడానికి సూచనలు, సలహాలు తీసుకుంటున్నాం. పూర్వ విద్యార్థుల సంఘం గౌరవ అధ్యక్షులుగా మంతెన రామ్‌కుమార్‌రాజు, చైర్మన్‌గా డాక్టర్ వేగశ్న రామకృష్ణంరాజు, సెక్రటరీగా కొత్తపల్లి బంగార్రాజు, ట్రెజరర్‌గా వేగశ్న రామరాజు వ్యవహరిస్తున్నారు. పాఠశాలలో అభివృద్ధి పనులు చేపట్టేందుకు పూర్వ విద్యార్థుల కమిటీ ఎంతో ఉపయోగపడుతుంది.

దాతల సహకారంతో నిర్మించిన కళావేదిక

కార్పొరేట్ స్థాయిలో పాఠశాలను తీర్చిదిద్దాం

మంతెన రామ్‌కుమార్‌రాజు, కోపల్లె హైస్కూల్ అభివృద్ధి కమిటీ చైర్మన్

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు కార్పొరేట్ స్థాయిలో పోటీ పడే విధంగా ఉండాలని ప్రయివేట్, కార్పొరేట్ స్కూళ్లలో ఎలాంటి వసతులు ఉంటాయో, ప్రభుత్వ పాఠశాలలో కూడా అలాంటి వసతులే ఉండాలనే ఉద్దేశంతో పాఠశాల అదనపు భవనాలు నిర్మించాల్సి ఉంది. పూర్వ విద్యార్థుల సహకారంతో విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు ఏర్పాటు చేశాం. ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యతో పాటు విద్యార్థులకు సామాజిక బాధ్యతను చెప్పాలి. వారి ఆరోగ్య పరిస్థితిపై దృష్టి సారించాలి. చక్కటి సంస్కారం, బాధ్యత కలిగిన విద్యార్థులను తయారుచేసి సమాజానికి అందించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉంది.

పోస్టల్ స్కీమ్స్‌తో అధిక ప్రయోజనాలు

ఆకర్షణీయమైన వడ్డీ రేట్లు అందిస్తున్న తపాలా శాఖ

తపాల శాఖ ద్వారా ప్రజలు పెట్టే సేవింగ్స్ ఖాతాల డిపాజిట్లపై ఆకర్షణీయమైన వడ్డీలను అందిస్తున్నాయి. వడ్డీ రేట్లను ఈ ఏడాది ఏప్రిల్ ఒకటి నుంచి స్వల్ప మార్పులు చోటు చేసుకున్నాయి. ఈ వడ్డీలు వివిధ స్కీములపై నాలుగు శాతం నుంచి 8.2 శాతం గా అందిస్తున్నాయి. వీటిని పరిశీలిస్తే...

★ **సీనియర్ సిటిజెన్ సేవింగ్ స్కీమ్‌లో** లక్ష రూపాయలు డిపాజిట్ చేస్తే ఏడాదికి 8.2శాతం చొప్పున మూడు నెలలకు 2050 రూపాయల చొప్పున ఐదు సంవత్సరాలకు లక్ష 41 వేల రూపాయలు అందిస్తోంది.

★ **సుకన్య సమృద్ధి యోజన** స్కీమ్ ఆడపిల్లలకు ప్రయోజనం చేకూర్చే ఉద్దేశ్యంతో రూపొందించిన ప్రభుత్వ పొదుపు పథకం. 10 సంవత్సరాలు లేదా అంతకంటే తక్కువ వయస్సు ఉన్న ఆడపిల్లల తల్లిదండ్రులు లేదా సంరక్షకులు ఈ పథకం కింద ఖాతాను తెరవవచ్చు. ఈ పథకం అనేక పన్ను ప్రయోజనాలతో పాటు అధిక వడ్డీ రేటును కలిగి ఉంటుంది. నెలకు రూ.వెయ్యి చొప్పున డిపాజిట్‌పై 15 సంవత్సరాలు చెల్లిస్తే 21వ సంవత్సరం తర్వాత రూ.3,74,612 వడ్డీ కలిపి రూ.5,54,612 రూపాయలు ఇవ్వడం జరుగుతుంది.

★ **నేషనల్ సేవింగ్ సర్టిఫికెట్‌పై** లక్ష రూపాయల డిపాజిట్‌కు 7.7శాతం వడ్డీపై ఐదు సంవత్సరాలకు రూ.44,903 వడ్డీ కలిపి రూ.1,44, 903 రూపాయలు అందిస్తారు.

★ **కిసాన్ వికాస పత్ర** 7.5శాతం వడ్డీతో 9 సంవత్సరాల ఏడు నెలలకు లక్ష డిపాజిట్‌పై లక్ష వడ్డీ చెల్లించి ఇస్తున్నారు.

★ **ఐదు సంవత్సరాల టర్మ్ డిపాజిట్‌పై** 7.5శాతం వడ్డీ లక్ష డిపాజిట్‌పై రూ.38,568 రూపాయల వడ్డీ చెల్లిస్తుంది.

★ **మంత్లీ ఇన్కమ్ స్కీంలో** 7.4శాతం వడ్డీపై ఐదు సంవత్సరాలకు రూ.37 వేలు చెల్లిస్తోంది.

★ **పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్** 7.1శాతం వడ్డీపై 15 సంవత్సరాలకు లక్ష 80వేల రూపాయలపై రూ.1,35,572 వడ్డీ చెల్లిస్తుంది.

★ **రికరింగ్ డిపాజిట్‌లపై** ఐదు సంవత్సరాలకు 6.7శాతం సేవింగ్స్ ఖాతాలపై నాలుగు శాతం, ఏడాది టైం డిపాజిట్‌పై 6.9శాతం రెండేళ్ల టైం డిపాజిట్‌పై ఏడు శాతం, మూడేళ్ల టైం డిపాజిట్‌పై 7.1 శాతం వడ్డీ చెల్లిస్తుంది.

★ **ఏడాది టైం డిపాజిట్లపై** లక్షకు రూ.7,080, రెండేళ్ల డిపాజిట్లుపై రూ.7,185, మూడేళ్ల టైం డిపాజిట్‌పై రూ.7,291 వడ్డీ చెల్లిస్తోంది.

అయితే ఈ వడ్డీ రేట్లు ప్రతి మూడు నెలలకు ప్రభుత్వ నిబంధనల మేరకు మార్పులు చోటు చేసుకునే అవకాశం ఉంది.

అందమైన బాహ్య రూపం ఎప్పుడైనా మోసం చెయ్యవచ్చు.
కానీ విప్లవం పట్ల నిబద్ధత గల ఆత్మ సౌందర్యం ఏనాటికీ మోసం చెయ్యదు.
- మావో జెడాంగ్, చైనా కమ్యూనిస్టు యోధుడు

'ప్రజాశక్తి'కి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు...
సర్వేజనా సుఖినోభవంతు
ఉద్యోగ సాధనే లక్ష్యముగా స్థాపించిన
శ్రీ విద్యా వికాస్ విద్యా సంస్థలు
మెయిన్‌రోడ్, ఆకివీడు, ప.గో.జిల్లా.
సెల్ : 98486 11199, 92485 59678, 98663 41434
శ్రీ విద్యా వికాస్ డిగ్రీ కాలేజ్, ఆకివీడు
విద్యా వికాస్ జూనియర్ కాలేజ్, ఆకివీడు
ఆచార్య నాగార్జున యూనివర్శిటీ స్టడీ సెంటర్, ఆకివీడు
ఆంధ్రప్రదేశ్ ఓపెన్ స్కూల్ స్టడీ సెంటర్, ఆకివీడు
డిగ్రీ కళాశాల ప్రెసిడెంట్: అడవి రాజశేఖర్, వైస్‌ప్రెసిడెంట్: ముత్యాల గజలక్ష్మి
సెక్రటరీ అండ్ కరస్పాండెంట్: కె.వి.సుబ్రహ్మణ్యం
ఉద్యోగం సాధించాలన్న తపన ఉన్న ప్రతీ విద్యార్థి తీసుకోవలసిన సరైన మరియు తెలివైన నిర్ణయం శ్రీ విద్యా వికాస్ విద్యా సంస్థలలో సీటు సాధించడం
♦ B.Sc: Honours (Artificial Inteligence, Data Science, Computers, Microbiology)
♦ B.Com: (General & Computers)

'ప్రజాశక్తి'కి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలతో...
కొమరాడ గ్రామ పంచాయితి
భీమవరం మండలం, ప.గో.జిల్లా

పత్రికా రంగంలో
అంచెలంచెలుగా అభివృద్ధి చెందుతూ...
ప్రజల ఆకాంక్షకు ప్రతిబింబంగాపనిచేస్తున్న
'ప్రజాశక్తి'దినపత్రికకు
శుభాకాంక్షలు
రాట్నాల పేరయ్య
సర్పంచ్, కొమరాడ
కె. శివశంకర్
కార్యదర్శి

అమెరికా అడ్డగోలు సుంకాలు.. ఆక్వా రైతు కుదేలు

ప్రభుత్వాలకు ఆదాయం యావ తప్ప రైతులకు, ఈ రంగానికి అవసరమైన ఆదుకునే చర్యలు లేవు. దేశంలో, రాష్ట్రంలో వినియోగాన్ని (దేశీయ వినియోగం కేవలం 10 శాతం మాత్రమే ఉంది) ప్రోత్సహించడం లేదు. చౌకైన, పౌష్టికాహారాన్ని ప్రజలకు అందించాలనే ఆలోచన, శ్రద్ధ లేదు. ప్రపంచంలో ఉత్పత్తి అయ్యే రొయ్యల్లో అమెరికా 31 శాతం, చైనా 20 శాతం, వియత్నాం 12 శాతం మొత్తం 63 శాతం దేశీయంగా వినియోగిస్తున్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దేశ, రాష్ట్ర జిడిపిలో ముఖ్య భాగంగా ఉన్న (రాష్ట్ర జిడిపి 9 శాతం) ఆక్వా రంగం పట్ల శ్రద్ధ వహించాలి. నీలి విప్లవాన్ని ప్రోత్సహిస్తున్నామంటూ ఆ రంగానికి, రైతాంగానికి తగులుతున్న దెబ్బలను ప్రభుత్వాలు కాయడం లేదు. బాధాకరం అంటూ ప్రధాని, నష్టం జరుగుతుందంటూ ముఖ్యమంత్రి మాటలు తప్ప ఆదుకునేందుకు చర్యలు లేవు. ఉప ముఖ్యమంత్రి, ప్రధాన ప్రతిపక్ష నాయకుని నుండి కనీస స్పందనే లేదు.

ట్రంప్ నేతృత్వంలోని అమెరికన్ ప్రభుత్వం భారతదేశ విదేశీ ఎగుమతులపై ఆగష్టు 7 నుండి 25 శాతం, ఆగష్టు 25 నుండి మరో 25 శాతం పన్నులు విధించడం ఘోరమైన విషయం. పైకి 50 శాతంగా కనబడుతున్నా ఇది ఆచరణలో కౌంటర్ వెయిలింగ్ డ్యూటీ 5.76 శాతం, యాంటీ డంపింగ్ డ్యూటీ 3.96 శాతం కలిసి 59.72 శాతం కానుంది. భారత్ నుండి అమెరికాకు ప్రధానంగా రత్నాలు (రూ.లక్ష కోట్లు), విద్యుత్ పరికరాలు, మిషనరీ (రూ.80 వేల కోట్లు), వస్త్రాలు (రూ.90 వేల కోట్లు), రసాయనాలు (రూ.20 వేల కోట్లు), తోలు (రూ.10 వేల కోట్లు), రొయ్యలు (రూ.20 వేల కోట్లు) ఎగుమతి అవుతున్నాయి. అమెరికాకు వివిధ రకాల ఎగుమతులు (రూ.7,50,000 కోట్లకు పైగా విలువ చేసే) అవుతుండగా అమెరికా నుండి భారత్‌కు రూ.3,95,000 కోట్ల విలువ చేసే దిగుమతులు జరుగుతున్నాయి. అమెరికా-భారత్ మధ్య వాణిజ్యం విలువ రూ.11,50,000 కోట్ల వరకు ఉంది. దాంతో ఈ సుంకాల భారం మన దేశ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపనుంది. భారత్ అత్యంత మిత్ర దేశంగా చెబుతున్న అమెరికా, ట్రంప్ మంచి మిత్రుడని చెబుతున్న మన ప్రధాని ఇరువురూ ఒకరినొకరు పొగడ్తలతో ముంచెత్తుకుంటూ, జబ్బలు చరుచుకుంటున్నారు. ఈ పన్నుల భారం రాష్ట్రంలోని ఆక్వా రంగంపై తీవ్ర ప్రభావం చూపనుంది. సముద్ర ఉత్పత్తిలోను, రైతులు పెంచే చెరువుల్లోను రొయ్యలు ముఖ్యమైన స్థానాన్ని ఆక్రమించాయి. భారత్ నుండి 67 దేశాలకు ప్రధానంగా అమెరికాకు రొయ్యలు ఎగుమతి అవుతున్నాయి. దేశ ఉత్పత్తిలో (9 లక్షల టన్నులు) 70 శాతం ఆంధ్రప్రదేశ్‌లోనే జరుగుతోంది. దేశ ఎగుమతుల్లో 60 శాతం ఆంధ్రా నుండే. ఇందులో 28 నుండి 30 శాతం అమెరికాకు వెళుతోంది. మన రాష్ట్రంలో జరుగుతున్న రూ.25,000 నుండి రూ.30,000 కోట్ల విలువైన రొయ్యల ఉత్పత్తిలో సింహ భాగం ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా నుండే. ఉమ్మడి తూర్పు గోదావరి, కృష్ణా, గుంటూరు, ప్రకాశం, నెల్లూరు, శ్రీకాకుళం జిల్లాలతోపాటు ఇటీవల కాలంలో రాయలసీమ జిల్లాల్లో కూడా ఉత్పత్తి జరుగుతోంది. ఆంధ్రతోపాటు తమిళనాడు, ఒరిస్సా, కేరళ తదితర రాష్ట్రాల్లోనూ ఉత్పత్తి ఉంది. దేశంలో 10 లక్షలకు పైగా ఆక్వా (రొయ్య, చేప) రైతులు వుండగా రాష్ట్రంలో 2.50 లక్షల రొయ్యల రైతులుంటారని అంచనా. మొత్తం ఆక్వా రంగంపై 30-40 లక్షల మంది ప్రత్యక్ష (ప్రాసెసింగ్, ఐస్‌ప్లాంట్లు, రవాణా, హార్వెస్టింగ్) పరోక్ష ఉపాధి పొందుతున్నారని అంచనా. అయితే మన రాష్ట్రంలో జరిగే మొత్తం ఉత్పత్తిలో అమెరికాకు వెళ్ళేది 28-30 శాతం మాత్రమే.

ప్రభుత్వాల స్పందన నిరాశాజనకం..

అమెరికా పన్నుల నేపథ్యంలో దేశ ఆక్వా రంగానికి అందునా ఆంధ్రప్రదేశ్, గోదావరి జిల్లాలకు తీవ్ర నష్టం, కుదుపు ఉంటుంది. ఆక్వా రైతాంగం తీవ్ర ఆందోళన, ఆవేదన, ఆగ్రహంతో ఉన్నారు. అయితే మొత్తం ఉత్పత్తిలో 70 శాతం పైగా ఇతర దేశాలకు ఎగుమతి ఉంది. ప్రపంచ వాణిజ్య సంస్థ ఒప్పందాల్లో భాగస్వామిగా ఉన్న మన మీద ఏకపక్షంగా ఇంత శాతం పన్నులు చట్ట రీత్యా వేయరాదు. అతి పెద్ద దేశమైన చైనా మాదిరిగా ఎదిరించే శక్తి, పన్నులకు ప్రతిగా పన్నులు వేసే ధైర్యం మన ప్రభుత్వానికి లేదు. అమెరికాను ఎదిరించడంలో కనీసం సింగపూర్ లాంటి చిన్న దేశ ప్రధానికి వున్న పాటి తెగువ 52 అంగుళాల ఛాతీ అని గొప్పలు చెప్పుకుంటున్న మన ప్రధానికి లేకపోవడం అవమానకరమే. ఇలాంటి పరిస్థితుల్లో ఇతర దేశాలకు ఎగుమతులపై శ్రద్ధ, ప్రత్యామ్నాయ మార్గాలు వెదకాలి. వ్యవసాయ, ఆక్వా రంగ రైతాంగాన్ని ఆదుకునే ప్రయత్నాలు ముమ్మరం చేయాలి. అది కనిపించడం లేదు. సుంకాలు విధించడం విచారకరం. దురదృష్టకరం లాంటి మాటలతోనే కాలం వెళ్ళబుచ్చుతున్నారు.

పైగా అమెరికాకు ఎగుమతి అయ్యేది 20, 30 కౌంట్లే కాని ఎగుమతి కంపెనీలు ఇతర దేశాలకు ఎగుమతి చేసే అన్ని కౌంట్ల ధరలు తగ్గించి వేస్తున్నారు. సందట్లో సడేమియాలా ఎగుమతి కంపెనీలు అమెరికా పన్నుల సాకు చూపి మొత్తం ధర దిగ్గోసి కొంటున్నారు. ఇతర దేశాలకు ఎగుమతి చేస్తున్నవాటికి, అమెరికా పన్నులకు సంబంధమే లేదు. అయినా కౌంటుకు రూ.40 నుండి రూ.50 తగ్గించి (పన్నులు అమలులోకి రాక ముందు నుండే) కొని రైతులను దోచుకుంటున్నారు. ఎగుమతి కంపెనీల ఇష్టారాజ్యంగా ఉంది. కష్టాలతో అనేక సమస్యలను ఎదుర్కొంటూ పండిస్తున్న రైతులకు బోడిగుండుపై తాటికాయ పడ్డ చందంగా తయారైంది.

సీడ్, ఫీడ్, కరెంటు రాయితీలు పట్టించుకోరే!

ఒకవైపున అత్యధికభాగం న్యాయమైన సీడ్ దొరకడం లేదు. ప్రభుత్వం సీడ్ బాధ్యత ఏమాత్రం తీసుకోవడం లేదు. ఉన్న ఒక్కగానొక్క ప్రభుత్వ సీడ్ హేచరీ (టాస్ పార్క్) మూతపడింది. లెక్కలేనన్ని ప్రయివేటు సీడ్ హేచరీలు పుట్టుకొచ్చాయి. ఫీడ్ ధర నియంత్రణ లేదు. పలు ఫీడ్ల నాణ్యతపై కూడా రైతులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ముడి సరుకు సోయాబీన్ ధర పెంచినప్పుడు కంపెనీలు ఫీడ్ ధర పెంచేస్తున్నాయి. తగ్గినప్పుడు మాత్రం తగ్గించడం లేదు (క్రూడ్ ఆయిల్-పెట్రోలు, డీజిల్ ధరల తంతు.).

ఇటీవల రైతులు గగ్గోలు పెట్టి తీవ్ర ఆందోళన చేయగా కంటి తుడుపుగా కేజీకి రూ.4 మాత్రం తగ్గించారు. కనీసం రూ.15-రూ.20 తగ్గించాలి. విద్యుత్ రాయితీ (యూనిట్‌కి రూ.1.50) చాలా ప్రాంతాల్లో, రైతులకు అందడం లేదు. ట్రాన్స్‌ఫార్మర్లు అవసరమైనవి, కొత్తవి ఇవ్వడం లేదు. ఆక్వా ద్వారా కేంద్ర ప్రభుత్వం వేల కోట్ల రూపాయల విదేశీ మారకద్రవ్యాన్ని, రాష్ట్ర ప్రభుత్వం పన్నులు, మార్కెట్ సెస్‌ల రూపంలో రూ.వందల కోట్ల ఆదాయాన్ని పొందడం తప్ప రైతులను పట్టించుకున్నది, వారి గోడు విని సమస్యలు పరిష్కరించిందీ లేదు. ప్రభుత్వాలకు ఆదాయం యావ తప్ప రైతులకు, ఈ రంగానికి అవసరమైన ఆదుకునే చర్యలు లేవు. దేశంలో, రాష్ట్రంలో వినియోగాన్ని (దేశీయ వినియోగం కేవలం 10 శాతం మాత్రమే ఉంది) ప్రోత్సహించడం లేదు. చౌకైన, పౌష్టికాహారాన్ని ప్రజలకందించాలనే ఆలోచన, శ్రద్ధ లేదు. ప్రపంచంలో ఉత్పత్తి అయ్యే రొయ్యల్లో అమెరికా 31 శాతం, చైనా 20 శాతం, వియత్నాం 12 శాతం మొత్తం 63 శాతం దేశీయంగా వినియోగిస్తున్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దేశ, రాష్ట్ర జిడిపిలో ముఖ్య భాగంగా ఉన్న (రాష్ట్ర జిడిపి 9 శాతం) ఆక్వా రంగం పట్ల శ్రద్ధ వహించాలి. నీలి విప్లవాన్ని ప్రోత్సహిస్తున్నామంటూ ఆ రంగానికి, రైతాంగానికి తగులుతున్న దెబ్బలను ప్రభుత్వాలు కాయడం లేదు. బాధాకరం అంటూ ప్రధాని, నష్టం జరుగుతుందంటూ ముఖ్యమంత్రి మాటలు తప్ప ఆదుకునేందుకు చర్యలు లేవు. ఉప ముఖ్యమంత్రి, ప్రధాన ప్రతిపక్ష నాయకుని నుండి కనీస స్పందనే లేదు.

తక్షణం తీసుకోవాల్సిన చర్యలు..

- ❖ కేంద్ర ప్రభుత్వం ఎంపెడా కౌంటర్ గ్యారెంటీ ఇచ్చి మొత్తం ఆక్వా ఉత్పత్తులను గిట్టుబాటు ధరకు కొనుగోలు చేస్తానని భరోసా ఇవ్వాలి. కేంద్రం, ప్రధాని అమెరికాతో చర్చలు జరపాలి. ప్రత్యామ్నాయ మార్గాలను చేపట్టాలి. తక్కువ సుంకాలున్న అవసరమైన దేశాలకు ఎగుమతులు ప్రోత్సహించాలి.
- ❖ కేంద్ర ప్రభుత్వం అమెరికా ఆంక్షలు తిప్పికొట్టాలి.
- ❖ అమెరికా సుంకాలకు వ్యతిరేకంగా రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం చేసి, కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలి.
- ❖ ఆక్వా రంగాన్ని వ్యవసాయంగా గుర్తించాలి. రైతులు, రైతు సంఘాల ప్రతినిధులతో సమస్యలపై చర్చించాలి.
- ❖ రాష్ట్ర ప్రభుత్వం కూడా గతంలోవలె కౌంటుల వారీగా ధరలు నిర్ణయించి ఎక్స్‌పోర్టర్లు, ట్రేడర్లతో అమలు చేయించాలి. తగిన యంత్రాంగం ఏర్పాటు చేయాలి. మార్కెట్ జోక్యం పథకం (ఎం.ఐ.ఎస్) ద్వారా సబ్సిడీ ధర ఇవ్వాలి. ఇన్సూరెన్సు వర్తింపచేయాలి.
- ❖ నాణ్యమైన సీడ్, ఫీడ్ అందేలా చూడాలి. ధరలు నియంత్రించాలి. విద్యుత్ రాయితీ, పెండింగ్ కనెక్షన్లు, ట్రాన్స్‌ఫార్మర్లు ఇవ్వాలి.
- ❖ దేశంలో వినియోగం పెరిగేలా (డొమెస్టిక్) చర్యలు తీసుకోవాలి. రాష్ట్రంలో తక్కువ ధరకు లభించే ఈ పౌష్టికాహారం విద్యార్థులకు భోజన పథకంలో అందించాలి. సబ్సిడీ రేట్లకు ప్రజలకు అందించాలి. సైన్యానికి వినియోగించాలి.
- ❖ మార్కెట్ యార్డుల్లో, సొసైటీల్లో శీతల గిడ్డంగులు నిర్మించి రైతాంగానికి అందుబాటులోకి తేవాలి.
- ❖ కేంద్రం ఎక్సలెన్సీ నిధులు ఇచ్చి ఆక్వా ప్రాంతాల్లో మౌలిక వసతులు కల్పించాలి. సమస్యలు పరిష్కరించాలి.

సమస్యల పరిష్కారానికి ఆక్వా రైతాంగం ఇతర పంటల రైతుల సహకారంతో ఐక్యంగా, రాజకీయాలకు అతీతంగా కదలాలి. ఉద్యమించాలి. కష్టపడి పండించి నష్టపోవడం కాదు. పోరాడి సాధించుకోవాలి. దేశంలో సాగుతున్న రైతాంగ ఉద్యమాలతో మమేకం కావాలి. పాలకుల కళ్ళు తెరిపించాలి.

- బి.బలరాం,
సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు



పెట్టుబడిదారీ మార్గం నిజానికి ఒక వినాశకరమైన మార్గమని తెలిపోయింది. మార్పుకు అది అనుమతించదు.
- హ్యూగో చావెజ్

ఉద్యమాల మార్గదర్శి, అక్షరాల రూపశిల్పి ఎంహెచ్

మోటూరు హనుమంతరావు.. ఎం.హెచ్ గా సుపరిచితులైన మోటూరు ఒక నిస్వార్ధ ప్రజా నాయకుడు. కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత. సమర్థుడైన సంపాదకుడుగా, శక్తివంతమైన రచయితగా, ఉ(ర్రూతలూపే ఉపన్యాసకుడుగా బహుముఖ ప్రజ్ఞాశాలి. సమిష్టి తత్వాన్ని అమలు జరిపిన క్రమశిక్షణా శీలి. అవగాహనలో, అనుభవంలో ఆరితేరినా తరాల అంతరం లేకుండా అందరితో ఆప్యాయంగా అభిమానంగా మెలిగిన అనురాగమూర్తి. సహచరులనూ, కార్యకర్తలనూ సామాన్య ప్రజలనూ సదా ఆదరిస్తూ సార్థక జీవితం గడిపిన సంయమనశీలి. రాజకీయ వ్యక్తిగత హుందాతనానికి అర్థం చెప్పిన సంస్కారి. ఆటుపోట్లకు, అవరోధాలకు తల వంచని ధీశాలి. తెలుగు నాట ఎందరో రాజకీయ నేతలూ, పాత్రికేయ ప్రముఖులూ ప్రసిద్ధులూ వున్నా ఇన్ని ప్రత్యేకతల కలబోత గనకే ఎం.హెచ్ అందరి గౌరవం పొందగలిగారు. ప్రగతిశీల కళాసాహిత్య ఉద్యమాలపై ఆయనది ప్రత్యేక ముద్ర. గుంటూరు (ప్రస్తుతం బాపట్ల) జిల్లా వెల్లటూరులో 1917లో పుట్టిన మోటూరు బాల్యంలోనే స్వాతంత్ర్య పోరాటం సామ్యవాద ఆశయాల వైపు ఆకర్షితులై ఆఖరి శ్వాస వరకూ అచంచలంగా కొనసాగారు. ఎం.హెచ్. వ్యాసాలు రాయడం, అనువాదాలు చేయడం 1941-42 రహస్య కాలంలో ప్రారంభించారు. తొలి ప్రజాశక్తి 1948లో పాలక వర్గాల నిషేధానికి గురైన తర్వాత ఉద్యమావసరాల కోసం జనత అనే పత్రిక తీసుకువచ్చే ప్రయత్నం జరిగినప్పుడు దాని తొలి సంపాదకీయం రాశారు గానీ ఇంతలోనే అరెస్టయ్యారు. బొమ్మారెడ్డి, ప్రసిద్ధ రచయిత గంగినేని వెంకటేశ్వరరావు దాన్ని నిర్వహించారు. ఈ సంగతి కూడా చాలా దశాబ్దాలు గడిచాక అనుకోకుండా జనత తొలి పలుకు చదివి ఇది మీ శైలిలా వుందని అడిగితే ఆయ నకు ఇదంతా గుర్తుకు వచ్చింది. 1952 ఏప్రి ల్‌లో ప్రజాశక్తి స్థానంలో విశాలాంధ్ర ఏర్పడింది. అదే 1952లో మంత్రి కల్లూరి చంద్రమౌళిని ఓడించి రేపల్లె నుంచి తొలిసారి శాసనసభకు ఎన్నికైన ఎం.హెచ్ ఏడాదిలోనే విశాలాంధ్ర సంపాదకుడయ్యారు. సాహిత్య పత్రికా విషయాల్లో పేరెన్నిక గన్న అప్పటి సంపాదకుడు మద్దుకూరి చంద్రశేఖరరావు (చంద్రం) ఉమ్మడి పార్టీ రాష్ట్ర కార్యదర్శి కావడంతో ఎం.హెచ్ సంపాదక బాధ్యత స్వీకరించారు. తర్వాత దాదాపు అర్థ శతాబ్ది పాటు ఆయన వివిధ రూపాల్లో ఉద్యమ పత్రికల నిర్వహణ, రూపకల్పన, రచనల్లో కీలక పాత్ర వహించారు. 2001లో కన్ను మూసిన ఎం.హెచ్ జీవిత విశేషాలను జూన్ 18న వర్ధంతి సందర్భంగా ప్రజాశక్తి గుర్తు చేసింది. ఈ అవార్డు ప్రదానం సందర్భంగా పత్రికా రంగానికి సంబంధించిన కోణాలు చెప్పుకుందాం.

కలమే కరవాలంగా....

1953-55 తన సంపాదకత్వం మూడు పువ్వులూ ఆరు కాయలుగా సాగిందని ఎం.హెచ్ అనేవారు. తన చెణు కులూ వ్యాఖ్యలూ విమర్శలూ పదునుగా నడిచేవి. తెలుగు నుడికారంలో సహజ సిద్ధమైన పట్టు గల ఎం.హెచ్ కలాన్ని చాలా వాడిగా వాడేవారు. దాదాపు అధికారంలోకి వచ్చేంత బలంతో కమ్యూనిస్టు పార్టీ కాంగ్రెస్‌ను హోరాహోరీ సవాలు చేస్తున్న నిత్య రాజకీయ పోరాటం. తీవ్ర సంఘర్షణ. అలాంటి దశలో ఎం.హెచ్ సంపాదకీయాలతో పాటు కంచు కాగడా శీర్షిక, పలుకులూ ములుకులూ వంటి శీర్షికలు నిర్వహిం చేవారు. నార్ల వెంకటేశ్వరరావు నాటి ఆంధ్రప్రభతో సహా కమ్యూనిస్టులపై చేసే దాడిని ఎదుర్కోవలసిన దశ. ఇప్పటి వివాదాల కంటే సూటిగా కమ్యూనిస్టులను ఓడించమంటూ పిలుపునిచ్చేవారు. ఇతర కారణాలకు తోడు ఈ దుష్ప్రచారాలూ పని చేసి 1955 ఎన్నికలలో కమ్యూనిస్టులు అధికారంలోకి రాకపోయినా 35 శాతం ఓట్లు తెచ్చుకోగలి గారు. కొందరిలో ఆ నిరుత్సాహం, సైద్ధాంతిక విభేదాల మధ్య ఎం.హెచ్ సంపాదక బాధ్యతల నుంచి తప్పుకోవడం, ఉద్యమం కోసం మళ్లీ బాధ్యతలు తీసుకోవడం చేస్తూ వచ్చారు. ఏమైనా ఆయన రచనల పదును ఇంకా నిశితమవుతూ వచ్చింది. ఆ సమయంలోనే విశాలాంధ్ర నిర్వహణలో డివి సుబ్బారావు, గోళ్ల రాధాకృష్ణమూర్తి, ఎల్. జోగారావు వంటి వారు ముఖ్య పాత్ర వహించారు. భారత్ చైనా సరిహద్దు వివాదం, కమ్యూనిస్టు ఉద్యమ అంతర్గత పరిణామాల నేపథ్యంలో ప్రభుత్వం ఎం.హెచ్ తో సహా నాయకులను నిర్బంధించింది. ఈ ఒడుదు డుకుల మధ్య డివి సుబ్బారావు కీలక కృషి తో ఎబికె ప్రసాద్ సంపాదకుడుగా జనశక్తి వారపత్రిక ప్రారంభమైంది. కొద్ది కాలంలోనే డివిఎస్, ఎబికె కూడా అరెస్టవడంతో బయట వున్న నండూరి ప్రసాదరావు, బొమ్మారెడ్డి తదితరుల సాయంతో దాన్ని నిర్వహించారు. తీవ్ర క్యాన్సర్‌కు గురైన డివిఎస్‌ను ఎంతో ఒత్తిడి తర్వాత విడుదల చేసినా...1966లో డిటెన్యూగానే కన్నుమూసిన త్యాగజీవి డివిఎస్‌ను ఎం.హెచ్ ఎప్పుడూ గుర్తు చేసేవారు.

మళ్లీ ప్రజాశక్తికి స్వాగతం!

1967 ఎన్నికల నాటికి జనశక్తిని దినపత్రికగా నడపాలని ఎం.హెచ్, జోగారా వు రాజ్‌కోట వెళ్లి ముద్రణ యంత్రాన్ని కొనుక్కొచ్చారు. ఈ లోగా ఉద్యమంలో మరోసారి వచ్చిన విభేదాలతో జనశక్తి యాజమాన్యం మారడంతో సిపిఎం ఆధ్వర్యంలో 1968 జనవరి 27 ప్రజాశక్తి వారపత్రికగా పున:ప్రారంభమైంది. 1966 నుంచి 1982 వరకూ సిపిఎం రాష్ట్ర కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించిన ఎం.హెచ్ ఈ సమయంలోనూ కీలకమైన రచనలు చేశారు. బొమ్మారెడ్డి సంపాదకుడుగా వెలువడిన ప్రజాశక్తి వారపత్రికలో తొలుత పాటూరు రామయ్య వుండగా కొంత కాలం వాసిరెడ్డి సత్యనారాయణ పనిచేశారు. తుమ్మల వెంకట సుబ్బయ్య మేనేజరుగా వుండేవారు. 1975లో ఎమర్జన్సీ సమయంలో ఆయన రవి, అంజి వంటి తన పాత కలం పేర్లతో చేసిన రచనలు ఎంతో ప్రభావ శీలంగా వుండేవి. వాటిలో రాజు వెడలె... అంటూ సంజయ్ గాంధీపై చేసిన వ్యంగ్య రచన వంటివి నాటి పాఠకులు మర్చిపోలేరు. 1977 తర్వాత నేనూ వారపత్రికలో చేరాను. అప్పటికి ఎం.హెచ్, బొమ్మారెడ్డి అరవైలలో వుంటే నేను అప్పుడే ఇరవై దాటుతున్న స్థితి. అయినా ఎంతగానో ఆదరించి ప్రోత్సహించారు. కాలమంతటా ఎడాపెడా సైద్ధాంతిక పెడ ధోరణులపై ఆయన గొప్ప పోరాటం చేశారు. 1981 ఆగస్టు 1న ప్రజాశక్తి దినపత్రికగా మారింది. "వారపత్రికగా సెలవు, దినపత్రికగా మీ సేవకు సిద్ధం. సెలవివ్వవలసిన వారు మీరు, స్వాగతం పలకాల్సిన వారూ మీరే" అని ఎం.హెచ్ రాశారు. ఇందులోనే తన శైలీ విన్యాసం మనం చూడొచ్చు. ఈ కాలంలో శాసనమండలికీ రాజ్యసభకూ కూడా ఎన్నికై సవ్యసాచిగా బాధ్యతలు నిర్వహించారు. "అవి వారపత్రికలయినా, దినపత్రికలయినా, నా పేరిటే అవి నడిచినా నడవకపోయినా నేను జైలులో వున్నా రహస్యంగా వున్నా శాసనసభ్యుడుగా వున్నా పార్టీ కార్యదర్శిగా వున్నా విశాలాంధ్రకూ జనశక్తికీ, ప్రజాశక్తికీ నా రచనలూ సంపాదకీయాలూ అందుబాటులో వుంటూ వచ్చాయి" అని తన జ్ఞాపకాల్లో రాశారు.

ఆయన చూపిన బాటలో..

ప్రజాశక్తి దినపత్రికగా పున:ప్రారం భమైనప్పుడు నడపడం కష్టమని చాలా మంది వ్యాఖ్యానించారుగానీ ఎం.హెచ్ అనుభవం, నాయకత్వ సహకారం దాన్ని విజయవంతంగా విస్తరిం చేందుకు బాట వేశాయి. రాజకీయంగానూ లౌకిక ప్రజాస్వా మ్య పరిరక్షణలో అది ముందు నిలిచింది. మారిన పరిస్థితుల్లో అనేక నూతన ప్రయో గాలు, చొరవల వల్లనే ఇది సాధ్యమైంది. ఉద్యమ పితామహుడైన సుందరయ్య గారు, లావు బాలగంగాధర రావు, కొరటాల సత్యనారాయణ, రాఘవు లు వంటి నాటి కార్యదర్శులు ఈ కృషికి తోడు నిలిచారు. యాజమాన్యంలో మళ్లీ, గోళ్ల రాధాకృష్ణ మూర్తి, తర్వాత వి.కృష్ణయ్య ఆ యా దశల్లో జనరల్ మేనేజర్లుగా ముఖ్య పాత్ర వహించారు. ఇలా ఎందరో సీనియర్లు, యువత, కొత్త వారు పాలుపం చుకున్నారు. గనకే ప్రజాశక్తి నిలదొక్కుకో గలిగింది. ఎన్నో పత్రికలు మూతపడ్డాయి గాని ప్రజాశక్తి నిర్విఘ్నంగా కొనసాగిందంటే ఇదే పునాది. 1990లలో ప్రజాశక్తి పురోగమనం వేగం పుంజుకుంది. ఉద్యమ కుటుంబం నుంచి వచ్చాను గనక చిన్నప్పటి నుంచి ఒక స్ఫూర్తిగా భావిస్తున్న ఎం.హెచ్ వంటి దిగ్గజంతో రెండు దశాబ్దాలు సన్నిహితంగా మెలగడం, కొన్నేళ్లు సహ సంపాదకుడుగా వుండటం నాకు లభించిన గొప్ప అవకాశం. ఆఫీసుకు రాగానే ఆయన గదికి వెళ్లగానే కాఫీ తాగి రాజకీయాలు, సాహిత్యం, ..15లో

గూడెం రైల్వే స్టేషన్‌కు ఆధునిక హంగులు

రూ.27 కోట్లతో అభివృద్ధి, శరవేగంగా నిర్మాణ పనులు

స్టేషన్ ముఖద్వారం

స్టేషన్ మాస్టర్ వెంకట్రావు

రైల్వే స్టేషన్

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

ఇటు దక్షిణ మధ్య రైల్వే, అటు ఈస్ట్ రైల్వే డివిజన్లో మధ్యన ఉన్న తాడేపల్లిగూడెం రైల్వేస్టేషన్‌కు అత్యాధునిక సౌకర్యాలు అందుబాటులోకి రానున్నాయి. సుమారు రూ.27 కోట్లతో స్టేషన్ అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఇటు డెల్టా, అటు మెట్ట ప్రాంతాల రైల్వే ప్రయాణికులకు తాడేపల్లిగూడెం రైల్వేస్టేషన్ ప్రధాన వనరు. ఇందుకోసం సికింద్రాబాద్, విజయవాడ రైల్వే డివిజన్ల నుంచి నిధులు దశలవారీగా మంజూరయ్యాయి. మరిన్ని నిధులు తెచ్చేందుకు జిల్లాకు చెందిన కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ అంచనాలను రూపొందించి కేంద్ర రైల్వే శాఖ మంత్రికి అందజేసినట్లు గతంలో ఆయన ప్రకటించారు. ఈమేరకు మరిన్ని నిధులు వచ్చే అవకాశం ఉన్నాయి.

ఫుట్ ఓవర్ బ్రిడ్జి

గూడెం రైల్వే స్టేషన్‌లో సౌకర్యాలు ఇలా..

1, 2, 3 ప్లాట్ ఫారంలను కలుపుతూ రూ.12 కోట్లతో(ఎఫ్ఒబి) ఫుడ్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టారు. దీని నుండి ప్రయాణికులు బయటకు వెళ్లేందుకు కూడా నిర్మాణం చేపట్టారు. రూ.3 కోట్లతో మోడరన్ టాయిలెట్లు నిర్మిస్తున్నారు. ఎస్కలేటర్, లిఫ్ట్‌లకు మరో రూ.3 కోట్లు వెచ్చించారు. రైల్వే స్టేషన్ ముఖద్వారం, స్వాగత ద్వారాలకు మరో మూడు కోట్లు వెచ్చించి నిర్మాణ పనులు చేపట్టారు. ప్రముఖుల కోసం విఐపి లాంచ్ ఏర్పాటు చేశారు. వికలాంగులకు ప్రత్యేక విశ్రాంతి గదులు, ప్లాట్‌ఫారాలన్నీ గ్రానైట్ టైల్స్‌తో నిర్మించారు. ఒకటో నెంబర్ ప్లాట్‌ఫారాన్ని స్టేషన్ చివరి వరకు విస్తరించారు. పాడుబడిన సిబ్బంది వసతి గృహాలను పార్కింగ్ ఏరియాగా విస్తరిస్తున్నారు.

నెలకు రెండున్నర కోట్ల ఆదాయం
స్టేషన్ మాస్టర్ ఎస్.వెంకట్రావు

జిల్లాలో తాడేపల్లిగూడెం ప్రధాన రైల్వే స్టేషన్ కావడంతో ప్రయాణికుల సంఖ్య విపరీతంగా పెరిగింది. దీనివల్ల నెలకు సుమారు రూ.కోటిన్నర ఆదాయం సమకూరుతుంది. రైల్వే గూడ్స్ షెడ్ నుంచి నిత్యం టన్నుల కొలది ఎరువులు ఎగుమతులు, దిగుమతులు జరుగుతుంటాయి. వీటివల్ల సుమారు నెలకు రూ.కోటి ఆదాయం సమకూరుతుంది. రానున్న రోజుల్లో మరిన్ని నిధులు తాడేపల్లిగూడెం రైల్వే స్టేషన్‌కు అందనున్నాయి.

చినకాపవరం డ్రెయిన్‌కు మోక్షమెప్పుడో..!

కోళ్లపర్రు వద్ద కనుమరుగైన చినకాపవరం డ్రెయిన్

ప్రజాశక్తి - ఆకివీడు

రైతుల పాలిట దుఃఖదాయనిగా పేరుగాంచిన చినకాపవరం డ్రెయిన్ నేడు పూర్తి ఆక్రమణలతో గుర్రపుడెక్క, తూడుతో నిండిపోయి ఒక చుక్క నీరు సైతం ముందుకు సాగని పరిస్థితి నెలకొంది. ఒకటి కాదు రెండు కాదు ఆరు మండలాల రైతుల పంట భూముల మురుగునీటి పారుదలకు ఏర్పడిన మురుగునీటి కాలువ ఈ చినకాపవరం డ్రెయిన్. గణపవరం పరిమళ లాకుల నుండి వచ్చిన వెంకయ్య కాలువ చినకాపవరం మొగలో చిన్న పాయ విడి పెదకాపవరం ఎగువ భాగానికి, చినకాపవరం దిగువ భాగానికి వరి సాగుకు పంటకాలువగా ఏర్పడింది. ఇక కాలువ హెచ్చు భాగం చినకాపవరం వరకు ప్రవహించి అక్కడ మూడు పాయలుగా చీలిపోయింది. ఒక పాయ ఓల్డ్ వయ్యేరు పేరుతో దిగువన ఉన్న చినకాపవరం శివారు ప్రాంతాలతో పాటు అప్పారావుపేట కొల్లేరు పంట భూములకు నీరు అందిస్తూ ఉప్పుటేరులోకి చేరుతోంది. మరో పాయ చినకాపవరం నుండి వెంకయ్య కాలువ పేరుతో గుమ్మలూరు, ఆకివీడు, ఏలూరుపాడు మీదుగా సముద్రం దగ్గరలో దిగువ ఉప్పుటేరులో కలుస్తోంది. ఇక మూడో భాగం ఇక్కడ మనకు సమస్యగా మారిన చినకాపవరం డ్రెయిన్. ఈ కాలువ ప్రధాన లక్ష్యం తాడేపల్లిగూడెం నుండి పరిమళ మీదుగా ఆకివీడు వద్ద ఉప్పుటేరులో కలిసి సముద్రంలోకి నీరు తీసుకెళ్లడం ప్రధాన ధ్యేయం. ఈ మార్గంలో తాడేపల్లిగూడెం, నిడమర్రు, అత్తిలి, గణపవరం, ఉండి, ఆకివీడు ఆరు మండలాలకు చెందిన సుమారు మూడు లక్షల ఎకరాల సాగు భూముల వాడకం మురుగునీరు ఈ కాలువగుండానే ఆకివీడు శివారున ఉప్పుటేరులోకి చేరుతుంది. ప్రధానంగా గోదావరి పశ్చిమ పాయలోని ఎక్కువ నీరు ఈ కాలువగుండానే దిగువకు చేరుతుంది. ఈ స్థితిలో గోదావరి ఎగువన కురిసిన వర్షాలకు చెప్పుకోదగ్గ స్థాయిలో నీరు ఈ కాలువకు చేరుతుంది. కాలువ నీరు ఏ మాత్రం పరిమితి దాటిన గట్ల మీద గుండా వరిచేలు మునిగి దిగువనున్న గ్రామాలు సైతం మునిగిపోతుంటాయి. వీటిలో ప్రధానంగా శివారు ప్రాంతాలైన మాదివాడ, ఆకివీడు పూర్తిగా మునిగిపోయే ప్రమాదముంది. ఈ గ్రామాల్లో పల్లపు ప్రాంతాలలో జనావాస ప్రాంతాలు ఖాళీ చేయవలసిన పరిస్థితి ఏర్పడుతోంది. దీంతోపాటు వేలాది ఎకరాల పంట నాశనం అయిపోతుంది. ఆరుగాలం రైతు కష్టం నీటిపాలుగా మారుతుంది. వేలు, లక్షలు కాదు, కోట్లాది రూపాయల వరి పంట చేతికి అందకుండా పోతుంది. ప్రస్తుతం ఇక్కడ వరిచేలతో పాటు చేపల చెరువుల సమస్య కూడా అదనంగా పెరిగింది. ఈ కాలువ నీరు ప్రవహించే దూరం వరకు ప్రతి సంవత్సరం రైతులు ఇన్సూరెన్స్ మీద ఆధార పడాల్సిన పరిస్థితి, ఇది అనాదిగా జరుగుతుంది. ఈ కాలువ సుమారు నాలుగు, ఐదు దశాబ్దాలుగా మెల్లమెల్లగా ఆక్రమణలకు గురవుతూ వచ్చింది. అదనంగా గుర్రపుడెక్క, తూడు సమస్య ఇక్కడ వేధిస్తోంది. సుమారు ముడు దశాబ్దాల క్రితం చేపల చెరువులు ఏర్పడే వరకు ఈ సమస్య కొద్ది మాత్రంగానే ఉండేది. చెరువులు ఏర్పడ్డాక వాటిలోని ఎరువుల నీటి ప్రభావంతో ఈ గుర్రపు డెక్క, తూడు భారీగా పెరిగాయి. ఇక ఆక్రమణల పరంపర చెప్పక్కర్లేదు. కాలువ మధ్యలోనే గట్లు ఏర్పాటు చేసుకుని ఇటీవల కాలం వరకు వరిచేలు సాగించారు. ఇప్పుడు అవి ఏకంగా చేపల చెరువుగా మారిపోయాయి. ఎవరూ పట్టించుకోకపోవడంతో వాటిని ఆక్రమణదారులు తమ సొంత భూములుగా చలామణి చేసుకుంటున్నారు. అధికారులు ఆవేశంతో కార్యక్రమాలు మొదలుపెట్టడం, ఆక్రమణదారుల పరపతి అడ్డం పడటంతో ఆగిపోవడం ఇది దశాబ్దాలుగా వస్తున్న పరిస్థితి. ఏ ప్రజాప్రతినిధి వచ్చినా కాలువ శుభ్రం చేస్తానని మొదలుపెట్టడం, గుర్రపుడెక్క తొలగించడం హడావిడిగా జరిగిపోతుంది. మళ్లీ నెల తిరగకుండానే గుర్రపుడెక్క మొదలు. ఒకప్పటి కాలువ చిక్కి శల్యమైంది. మూడు లక్షల ఎకరాలపైబడి మురుగునీటితో పాటు అన్ని ప్రాంతాల వర్షపునీరు, వాడుక నీరు సైతం దిగువకు వెళ్లేందుకు ఇదే మార్గం. ఇంతటి ప్రాధాన్యత ఉన్న కాలవని ఏ ఒక్కరూ పట్టించుకోకపోవడం గమనార్హం.

"సామాజిక జీవితం లేకపోతే సాహిత్యం అనేదే సాధ్యం కాదు. ఈ సంగతి జ్ఞప్తిలో ఉంచుకుంటే సాహిత్యం ఎందుకు? ఎవరికి? అనే రెండు ప్రశ్నలకూ జవాబు వస్తుంది.
- మహాకవి శ్రీశ్రీ

జన, కుల గణనలో కీలకాంశాలు

(8వ పేజీ నుంచి)

పంపింది. కర్ణాటక సైతం తన సామాజిక-ఆర్థిక, విద్యా సర్వే ద్వారా చర్యలు చేపట్టింది. అయితే రాజకీయ అనిశ్చితులు, డేటా చెల్లుబాటుపై ఆందోళనల నేపథ్యంలో ఆ నివేదికను ఇంకా ప్రచురించలేదు.

రాష్ట్రాలవారీగా జరిగిన కుల సర్వేలు, వివిధ వర్గాల నుంచి పెరుగుతున్న డిమాండ్లు, వాటి తక్షణ రాజకీయ ప్రయోజనాల రీత్యా కులాల వారీగా లెక్కలు సేకరించడానికి బిజెపి అంగీకరించాల్సి వచ్చింది.

2027 జనగణన రెండు దశలుగా జరుగుతుంది. 2026 అక్టోబరులో ప్రారంభమయ్యే తొలి దశలో మంచు కురిసే ప్రాంతాలలో జనగణన చేపడతారు. 2027 మార్చి 1న రెండో దశ ప్రారంభమవుతుంది. దీనిలో దేశంలోని మిగిలిన ప్రాంతాలలో జనాభా లెక్కలను సేకరిస్తారు. జనగణనలో రెండు భాగాలు ఉంటాయి. మొదటిది గృహాలను లెక్కించడం, గృహాల గణన. ఆ తర్వాత జనాభా లెక్కలు సేకరిస్తారు. మొదటిసారిగా జనగణనను పూర్తిగా డిజిటలీకరణ చేస్తున్నారు. మొబైల్ యాప్స్, స్వీయ గణన, రియల్-టైమ్ పర్యవేక్షణను అందులో చేరుస్తారు. జనాభా లెక్కల సేకరణ దశలో కుల సమాచారాన్ని తీసుకుంటారు. గణన పూర్తయిన పది రోజులలో ప్రాథమిక సమాచారాన్ని విడుదల చేస్తారు. అనంతరం ఆరు నెలలలో సవివరమైన విభజన డేటా విడుదలవుతుంది. ఈ కాలక్రమాన్ని పాటించినట్లయితే మొత్తం పునర్విభజన ప్రక్రియను 2029 ఎన్నికల లోగానే పూర్తి చేయవచ్చు. అయితే తన తక్షణ రాజకీయ ప్రయోజనాల కోసం ఈ మొత్తం ప్రక్రియను బిజెపి మార్చే అవకాశం కూడా ఉంది.

రాజకీయ చిక్కుముడులు, సవాళ్లు

జనగణనలో కులాన్ని చేర్చడం వల్ల వివిధ కులాల సంఖ్య, వాటి సామాజిక ఆర్థిక స్థితిగతులకు సంబంధించి విశ్వసనీయమైన సమాచారం లభిస్తుంది. రిజర్వేషన్ల పెంపు, ఓబీసీల ఉప-వర్గీకరణ, రిజర్వేషన్లపై ప్రస్తుతం అమలులో ఉన్న 50 శాతం పరిమితి తొలగింపు డిమాండ్లను బలపరచడానికి ఇది దోహదపడవచ్చు. ఆర్థికంగా బలహీన వర్గాలకు చెందిన (ఇ.డబ్ల్యు.ఎస్) వారికి పది శాతం కోటా వెనుక ఉన్న హేతుబద్ధతను ధృవీకరించడానికి లేదా తిరస్కరించడానికి కూడా ఈ డేటా ఉపకరిస్తుంది. ఓబీసీల క్రీమీలేయర్ ప్రమాణాలను పరిశీలించవచ్చు. ఈ డేటా కొత్త సమాచారాన్ని వెల్లడిస్తే ఎస్సీలకు కూడా విస్తరింపజేయాలన్న డిమాండ్ ఊపందు కోవచ్చు. అన్నింటికంటే ముఖ్యంగా ప్రైవేటు రంగానికి దీనిని విస్తరించాలనే అభిప్రాయం కులగణనతో బలపడుతుంది. విశ్వసనీయ కుల సమాచారం అందుబాటులో ఉన్న పక్షంలో న్యాయస్థానాలు విధానపరమైన ప్రాతిపదికన కాకుండా మెరిట్ ఆధారంగా తీర్పు చెప్పాల్సి వస్తుంది.

అయితే అనేక సవాళ్లు కూడా ఎదురవుతాయి. వివిధ ప్రాంతాలు, భాషలు, పేర్లకు సంబంధించిన సంప్రదాయాలలో వేలాది కులాలు, ఉప కులాల సమా చారాన్ని సేకరించడం ఒక గొప్ప పని. ప్రామాణికమైన వర్గీకరణ వ్యవస్థ లేకుం డా సమాచారాన్ని సేకరిస్తే అది అస్థిరంగా, నిరుపయోగంగా ఉంటుంది. అధి కంగా లెక్కించడం, తక్కువగా లెక్కించడం, తప్పుడు వర్గీకరణకు సంబం ధించిన సవాళ్లు కూడా ఉంటాయి. జనగణన రిజర్వేషన్లతో పాటు ఇతర ముఖ్యమైన రాజకీయ అంశాలను కూడా ప్రభావితం చేస్తుంది. ప్రధానంగా ఆందోళన కలిగించే అంశం నియోజకవర్గాల పునర్విభజన. 1976 నుండి ఈ ప్రక్రియ జరగడం లేదు. అయితే 2026 జనగణన ఆధారంగా దీనిని చేపట్టబోతున్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లు అమలు కూడా జనగణన, నియోజకవర్గాల పునర్విభజన తర్వాతే జరుగుతుంది.

అదీకాక ఇక్కడ ఒక భయాందోళన కూడా వ్యక్తమవుతోంది. జాతీయ జనాభా రిజిస్టర్ (ఎన్.పి.ఆర్)ను తాజా పరచడం కోసం దీనిని ఉపయోగించవచ్చునని, ఆ తర్వాత దానిని వివాదాస్పద జాతీయ పౌరుల రిజిస్టర్ (ఎన్.ఆర్.సి) కోసం కూడా ఉపయోగిస్తారని అనుమానిస్తున్నారు. పైగా అధికార పార్టీ విభజన ఎజెండాను ముందుకు తీసుకుపోవడానికి గణన ప్రక్రియను దుర్వినియోగం చేయవచ్చునని కూడా భయపడుతున్నారు. ఈ నేపథ్యంలోనే జనగణనతో పాటు ఎన్.పి.ఆర్‌ను తాజా పరచరాదన్న డిమాండ్ బలపడుతోంది.

జనగణన సమాచారాన్ని విస్తృతంగా ఉపయోగించవచ్చు. దానిని సక్రమంగా ఉపయోగించుకుంటే విధాన రూపకల్పనకు, ప్రభుత్వ వనరుల పంపిణీకి మార్గదర్శనం చేయడానికి దోహదపడుతుంది. విద్య, ఆరోగ్యం, మౌలిక సదుపాయాల పర్యవేక్షణకు మంత్రిత్వ శాఖలకు ఈ సమాచారం తప్పనిసరి. వలసలు, ఉపాధి, సామాజిక చలనశీల ధోరణులను అర్థం చేసుకోవడానికి విధాన నిర్ణేతలకు సాయపడుతుంది.

కుల సమాచారం ఉపయుక్తమైనదే అయినప్పటికీ అది అన్నింటికీ మందు కాదు. కుల సమాచారం అందుబాటులో ఉన్నచోట కూడా ఎస్సీ, ఎస్టీలలో అసమానతలు వేళ్లూనుకుపోయి ఉన్నాయి. కేవలం కులగణన ద్వారా న్యాయం చేకూరదు. కుల వ్యవస్థ నిర్మూలన కోసం పోరాడడంలో మన నిబద్ధతను అనవసరమైన భ్రమలు బలహీనపరుస్తాయి. ముఖ్యంగా మోడీ ప్రభుత్వ హయాంలో నయా ఉదారవాద విధానాలు సంక్షేమ కార్యక్రమాలను బలహీనపరిచాయి. ప్రైవేటీకరణను ప్రోత్సహించాయి. ప్రభుత్వ వ్యయాన్ని తగ్గించాయి. అట్టడుగు వర్గాల అభ్యున్నతికి ఉద్దేశించిన పథకాలను నీరుకార్చాయి. ఈ వ్యవస్థీకృత సమస్యలను సవాలు చేయని పక్షంలో కులగణన మాత్రమే పేదలు, అణగారిన వర్గాల జీవితాలను మార్చదు.

అయినా న్యాయం కోసం జరిపే పోరాటంలో కుల సమాచారం ఒక శక్తివంతమైన సాధనంగా ఉపయోగపడుతుంది. అసమానతల నిజ స్వభావాన్ని బహిర్గతం చేయడానికి, ప్రస్తుత విధానాల వైఫల్యాన్ని బయటపెట్టడానికి, కుల ఆధారిత రాజకీయాలను ఎండగట్టడానికి ఇది సాయపడుతుంది. ఒక్క మాటలో చెప్పాలంటే కులాల వారీగా జనాభా లెక్కలు సేకరిస్తే కులాలకు అతీతంగా నిర్మాణాత్మక మార్పుల కోసం పోరాడే విస్తృత ఉద్యమం ఊపిరి పోసుకుంటుంది. నాణ్యమైన విద్య, ఆరోగ్య సంరక్షణ, గృహ నిర్మాణం, భూసంస్కరణలు, ఉపాధి హామీలు, ప్రభుత్వ సేవల కల్పనలో సార్వత్రిక ప్రవేశం లభిస్తుంది.

-బి.వి. రాఘవులు,
సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు

“రాసిందంతా సాహిత్యం కాదు. అందమైన భాషలో సత్యాన్ని వ్యక్తీకరిస్తూ మనస్సు మీద ప్రభావాన్ని కలిగించేది మాత్రమే సాహిత్యం.”

– ప్రేమ్‌చంద్

హరిత విప్లవ ఆద్యుడు స్వామినాథన్

దేశ ఆహార భద్రతకు కీలకమైన గోధుమ పంట సాగును మలుపు తిప్పేందుకు (ప్రముఖ మెక్సికన్ శాస్త్రవేత్త నార్మన్ బోర్లాగ్ సహాయంతో) కృషి చేసి ఎందరో శాస్త్రవేత్తల్ని, విద్యావేత్తల్ని తయారుచేశారు. సమాంతరంగా ఆసియా దేశాల మూల వరి వంగడాల ప్రభావాలతో మార్చబడిన వారి వ్యవసాయాన్ని మలుపు తిప్పారు. ఆ నేపథ్యానికి, సాధనకు లాల్ బహదూర్ శాస్త్రి, ఇందిరా గాంధి, సుబ్రమణ్యం వంటి వారు తగిన నిధులనిచ్చే ప్రణాళికల్ని రూపొందించారు. ఫలితంగా 1980-85 నాటికి దేశంలో తిండిగింజల ఉత్పత్తి ఐదు రెట్లు పెరిగింది. సమాంతరంగా వివిధ ఆహార పంటలు, వ్యవసాయ ఉప వృత్తుల ఉన్నతికి తగిన మానవ వనరును రూపొందించగలిగిన సంస్థలెన్నో ఏర్పడ్డాయి. విలియం గాడ్, నార్మన్ బోర్లాగ్ వంటి ప్రముఖులు ఆయనను "భారత హరిత విప్లవ" ప్రేరకుడన్నారు.

ఆధునిక భారతదేశ చరిత్రలో అనేక మంది ప్రముఖులు దేశ రాజకీయార్థిక స్వావలంబన కోసం కృషి చేశారు. దేశ ఆహార భద్రతకు కీలకమైన, వ్యవసాయ రంగాన్ని ప్రభావితం చేసిన వారిలో ప్రొఫెసర్ స్వామినాథన్ ఒకరు. స్వామినాథన్‌ను "హరిత విప్లవ" పితామహుడిగా పేర్కొనటం చూస్తున్నాం. కాని ఆయన తరచుగా దేశ వ్యవసాయానికి పితామహుడు రైతని, ఆహార భద్రతకు కుటుంబ వ్యవసాయం కీలకమని అంటుండేవారు. జాతీయ రైతు కమిషన్ చైర్మన్‌గా స్వామినాథన్ ప్రభుత్వాల ముందుంచిన నివేదికలు చాలా విలువైనవి. దేశ రైతు-వ్యవసాయ ఉద్యమాలలో ముఖ్య పాత్ర పోషించిన కిసాన్ సంయుక్త మోర్చా...ప్రభుత్వ మెడలు వంచటానికి ఆయుధంగా పని చేసిన సిఫార్సులనిచ్చారు. స్వామినాథన్ తన 98 ఏళ్ల జీవితంలో అనేక వైవిధ్యమైన విజయాలను అందుకున్నారు. అదే సమయంలో అసంబద్ధ విమర్శలనూ ఎదుర్కొన్నారు. ఆయన 2005-2006 సంవత్సరాల్లో ప్రభుత్వం ముందుంచిన సమగ్ర జాతీయ రైతు కమిషన్ నివేదికలు పాలకుల పక్షపాత వైఖరిని బహిర్గతం చేశాయి.

బి.పి.పాల్, వెంకటాచలం, రామయ్య వంటి ప్రముఖ శాస్త్రవేత్తల వారసుడిగా స్వామినాథన్ దేశ ముఖ్య ఆహార పంటలైన గోధుమ, వరి వంటి వ్యవసాయాల్ని మలుపు తిప్పారనేది అందరూ అంగీకరించే విషయం!

స్వామినాథన్ తన కుటుంబ నేపథ్యమైన వైద్య వృత్తిని చేపట్టకుండా, దానికి భిన్నంగా దేశ అవసరాలకు కీలకమైన వ్యవసాయ రంగాన్ని ఎన్నుకోవటమే ప్రత్యేకమైన విషయం. అలానే సమాజంలో గుర్తింపు తెచ్చి, అధికారాన్ని అధికంగా అందించగల ఐ.పి.ఎస్ ఎన్నికను త్యజించి, వ్యవసాయ-జన్యు శాస్త్రవేత్తగా నైపుణ్యత పొందటమే విశేషం. ప్రఖ్యాత విదేశీ సంస్థల్లో, గుర్తింపు పొందిన శాస్త్రవేత్తల నేతృత్వంలో ఐరోపాలో పని చేసి, ధనిక దేశాల సౌకర్యాల కోసం ఎగబడకుండా, భారతదేశం రావటమే స్వామినాథన్ ప్రత్యేకత. ప్రముఖ వరి పరిశోధనా కేంద్రం, కటక్ (ఒడిస్సా) పరిశోధకుడిగా మొదలెట్టి పరిశోధన, విద్య రంగాల్లో ప్రసిద్ధ అఖిల భారత సంస్థలో ఉన్నత స్థాయికి ఎదగటం (డైరెక్టర్ ఐ.ఎ.ఆర్.ఐ) ఆయన మేధస్సు, స్వయంకృషికి నిదర్శనం. ఆ క్రమంలోనే ఆయన దేశ ఉన్నత వ్యవసాయ పరిశోధనా మండలి నిర్దేశకుడిగా ఎదగటం విలువైన విషయం. కేంద్ర ప్రభుత్వ ముఖ్య వ్యవసాయ సలహాదారుగా ప్రముఖ పాత్ర వహించారాయన. దేశ ఆహార భద్రతకు కీలకమైన గోధుమ పంట సాగును మలుపు తిప్పేందుకు (ప్రముఖ మెక్సికన్ శాస్త్రవేత్త నార్మన్ బోర్లాగ్ సహాయంతో) కృషి చేసి ఎందరో శాస్త్రవేత్తల్ని, విద్యావేత్తల్ని తయారుచేశారు. సమాంతరంగా ఆసియా దేశాల మూల వరి వంగడాల ప్రభావాలతో మార్చబడిన వారి వ్యవసాయాన్ని మలుపు తిప్పారు. ఆ నేపథ్యానికి, సాధనకు లాల్ బహదూర్ శాస్త్రి, ఇందిరా గాంధి, సుబ్రమణ్యం వంటి వారు తగిన నిధులనిచ్చే ప్రణాళికల్ని రూపొందించారు. ఫలితంగా 1980-85 నాటికి దేశంలో తిండిగింజల ఉత్పత్తి ఐదు రెట్లు పెరిగింది. సమాంతరంగా వివిధ ఆహార పంటలు, వ్యవసాయ ఉప వృత్తుల ఉన్నతికి తగిన మానవ వనరును రూపొందించగలిగిన సంస్థలెన్నో ఏర్పడ్డాయి. విలియం గాడ్, నార్మన్ బోర్లాగ్ వంటి ప్రముఖులు ఆయనను "భారత హరిత విప్లవ" ప్రేరకుడన్నారు.

ప్రతిభగల స్వామినాథన్‌ను ప్రపంచ స్థాయి వ్యవసాయ పరిశోధనా సంస్థ (సి.జి.ఐ.ఎ.ఆర్) తన ముఖ్య పరిశోధనా సలహాదారుగా గుర్తించింది. మనీలా (ఫిలిప్పైన్స్) అంతర్జాతీయ వరి పరిశోధనా సంస్థ నిర్దేశకుడిగా నియమించుకున్నారు. ఆ క్రమంలో ఆయన తనదైన ముద్రతో అనేక ఆసియా, ఆఫ్రికా దేశాల వ్యవసాయ పరిశోధనా రంగ ప్రగతికి తోడ్పడ్డారు. చైనా, వియత్నాం, ఆఫ్ఘనిస్థాన్, మయన్మార్ వంటి దేశాల పరిశోధనా రంగ ప్రగతికి తోడ్పాటునిచ్చారు. చైనా నెలకొల్పిన వ్యవసాయ వ్యవస్థ ప్రత్యేకతను గుర్తించారు.

స్వామినాథన్‌ను అనేక విశ్వవిద్యాలయాలు గౌరవ డాక్టరేట్లతో సత్కరించాయి. అలానే, అనేక సంస్థలు, వ్యక్తులు పురస్కాలిచ్చారు. ముఖ్యంగా ఐక్యరాజ్యసమితి ద్వారా ఆయన మొదటి 'ప్రపంచ ఆహార పురస్కారం' (వరల్డ్ ఫుడ్ ప్రైజ్) పొందటం విశేషం. అంతేగాక ఆయనకు 'పద్మ' అవార్డులన్నీ లభించాయి. మరణానంతరం "భారత రత్న" కూడా ఇచ్చారు.

స్వామినాథన్ రాజ్యసభ సభ్యుడిగా "మహిళా రైతుల" హక్కుల గురించి, పటిష్ట వ్యవసాయ రంగ అభివృద్ధి గురించి, సమగ్ర భూ, రైతు రక్షణ అంశాలతో ముడిపడిన సంస్కరణల విషయాల్ని ప్రస్తావించారు. మహిళా రైతులకు భూ వనరు, ప్రభుత్వ పథకాల విస్తరణకు తగిన చట్టాల్ని ప్రవేశ పెట్టిన ఘనత స్వామినాథన్‌ది. వ్యవసాయ సాంకేతికాల విస్తరణ, ఉత్పత్తి పరంగా ప్రభుత్వ పాత్ర పెరగాలని, ప్రభుత్వేతర సంస్థల ద్వారా రైతులకివ్వబడే సాంకేతికాల పరంగా, నియంత్రణ జరగాలని చట్ట సభలో వ్యక్తపరిచారు. ముఖ్యంగా కృత్రిమ జన్యు మార్పిడి ద్వారా జరిగిన సాంకేతికాల్ని విశ్లేషించి, పరిశోధించకుండా విస్తరింప చేయకూడదని చెప్పారు. విచ్చలవిడి రసాయనాల వాడకం, యంత్రాల వినియోగం వలన జరుగుతున్న నష్టాల్ని 1968 సైన్స్ కాంగ్రెస్ స్థాయిలోనే వివరించారు.

ప్రపంచ శాంతికి దోహదపడే లక్ష్యంతో ఏర్పడ్డ "పుగ్వాష్ సమూహం" (బెర్ట్రాండ్ రస్సెల్, ఐన్‌స్టీన్ వంటి ప్రముఖులు, ఇతర నోబెల్ పురస్కారాలు పొందిన శాస్త్రవేత్తలు కలిసి ఏర్పాటు చేసిన సంస్థ)కు 2002-2007 కాలంలో నిర్దేశకుడిగా ఎన్నికయ్యారు. తనకొచ్చిన పురస్కారాలను దేశ ప్రముఖ సంస్థల ఆర్థిక సహకారాల్ని, ప్రజా సైన్ ఉద్యమం కోసం స్వామినాథన్ పరిశోధనా సంస్థను నడపటం మరో ప్రత్యేకత (అనేక మంది ఉన్నత స్థాయి శాస్త్రవేత్తలు, ఉపకులపతులు కార్పొరేట్, ప్రైవేట్ కంపెనీల సలహాదారులుగా 'సేవ' చేయటాన్ని చూస్తున్నాం). భారతదేశం హరిత విప్లవ వరవడిలో నష్టపోయిన, స్థానిక చిరుధాన్య పంటల అభివృద్ధికి తన సంస్థ ద్వారా కృషి సల్పారు. అలానే వ్యవసాయ అనుబంధ వృత్తిగా ఉన్న మత్స్యకారులు అభివృద్ధికి తగిన పథకాలను రూపొందించి దక్షిణ భారతదేశ తీర ప్రాంతంలో పరిశోధనలు, విస్తరణ కార్యక్రమాలు నిర్వహించారు. మడ అడవుల్ని రక్షించి జలజీవాల మనుగడను కాపాడే పథకాలను అమలు చేశారు. ఆహార భద్రత పథకాల అమలు విషయంలో ప్రభుత్వాల ఆచరణ అంశాలను విశ్లేషించగల శాఖల్ని నిర్వహించారు.

తాను హరిత విప్లవ పితామహుడిని అనిపించు కోవటం కంటే ముగ్గురు మహిళా శాస్త్రవేత్తలకు తండ్రిని అనిపించుకోవటానికే గర్వపడతానన్న వ్యక్తి స్వామినాథన్. అలాగే విద్యారంగ విస్తరణ ఉద్యమంలో పని చేసి అనేక సంస్కరణలకు ప్రేరకురాలిగా జీవించిన మీనా (భూతలింగం) భర్తగా తాను చెప్పుకోదగిన స్థాయికి చేరానని భావించారాయన. జీవిత చివరి దశలో జాతీయ రైతు కమిషన్ బాధ్యుడిగా, భారతదేశ రైతులకు తగిన సంస్కరణలను ముఖ్యంగా ఆదివాసీలకు, చిన్న సన్నకారు వృత్తిదారుల అభివృద్ధికి తగిన విధంగా సూచనలివ్వటం గర్వించదగిన విషయమని చెప్పుకొన్నారు. అఖిల భారత కిసాన్ సభ నాయకులతో కలిసి, తను ఆశించిన ప్రభుత్వాల వైఖరిలో రావాల్సిన మార్పుల్ని వ్యక్తపరిచారు. వామపక్షాలు కోరే వ్యవసాయ వనరుల విషయంలో జరిగిన సంస్కరణల్ని తన నివేదికల్లో పొందుపరిచారు. పరోక్షంగా భూసారం, పర్యావరణం కాపాడబడాలంటే, దున్నే వారికే (వ్యవసాయం చెయ్యగలిగిన రైతుకే) భూమి, సాగునీటి వనరు ఉండాలని వివరించారు. అలాగే ప్రపంచ వాణిజ్య సంస్థ అసమంజస విధానాల్ని సరిచెయ్యాలంటే "భారత వాణిజ్య సంస్థ" ద్వారా రైతు రక్షించబడాలని స్పష్టంగా పేర్కొన్నారు. పంట భూములు వ్యవసాయేతర రంగాలకు, సంస్థలకు మరల్చకూడదని సూచించారు. వ్యవసాయ రక్షణకు ప్రత్యేక వ్యవసాయ మండళ్లను రూపొందించాలని సూచించారు. "ఇంటర్నేషనల్ యూనియన్ ఫర్ కన్సర్వేషన్ ఆఫ్ నేచర్" నిర్దేశకుడిగా అభివృద్ధి చెందుతున్న దేశాలకు తగిన సంస్కరణలు అమలుజరగాలని వివిధ దేశాల ప్రభుత్వాలకు ఐక్యరాజ్య సమితి ద్వారా సూచించారు.

ప్రొ.స్వామినాథన్ శతజయంతి (ఆగస్టు 7, 2025) సందర్భంగా ఆయన స్మృత్యర్థం స్వామినాథన్ పరిశోధనా సంస్థ (చెన్నై), భారత దేశ వ్యవసాయ శాఖ వారు సంయుక్తంగా న్యూ ఢిల్లీలో అంతర్జాతీయ సెమినార్ నిర్వహించారు. అందుకు వారిని అభినందిస్తూ ఆయనిచ్చిన విలువైన జాతీయ రైతు కమిషన్ సిఫార్సుల్ని ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు జరపాలని కోరుకుందాం! అప్పుడే ఆయనకిచ్చిన "భారత రత్న"కు సార్థకత లభిస్తుందని, ప్రభుత్వాలు "హిపోక్రసీ" ప్రవాహం నుంచి బయట పడగలవని ఆశిద్దాం!!

'ప్రజాశక్తి'కి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
జల్లి కాకినాడ గ్రామ పంచాయితీ
గణపవరం మండలం, ప॥గో॥ జిల్లా
పత్రికా రంగంలో అంచెలంచెలుగా అభివృద్ధి చెందుతూ... ప్రజల ఆకాంక్షకు ప్రతిబింబంగా పనిచేస్తున్న 'ప్రజాశక్తి' దినపత్రికకు శుభాకాంక్షలు
బాతు నాగేశ్వరరావు
సర్పంచ్, జల్లి కాకినాడ
మరియు సిబ్బంది

ఉద్యమాల మార్గదర్శి, అక్షరాల రూపశిల్పి ఎంహెచ్

(12వ పేజీ నుంచి)

చరిత్ర విషయాలు, అనుభవాలు తెలుసుకోవడం మరచిపోలేని అనుభవం. క్లిష్ట పరిస్థితులను, సమస్యలను సమన్వయం చేయగల వాస్తవికత ఆయన స్వంతం. తర్వాత కాలంలో నేను బుక్‌హౌస్ బాధ్యతలకు వెళ్లగా వి.శ్రీనివాసరావు మొదట ఎగ్జిక్యూటివ్ ఎడిటర్‌గా, 2001 తర్వాత పూర్తి స్థాయి సంపాదకుడుగా ప్రజాశక్తి బాధ్యతలు చేపట్టారు. శ్రీనివాసరావు ఢిల్లీ వెళ్లాక ఎస్.వినయ కుమార్ సంపాదకుడుగా పనిచేశారు. 2013లో మళ్లీ నేను పత్రిక సంపాదక బాధ్యతల్లో వుండగా రాష్ట్ర విభజనతో పాటూరు రామయ్య ఎడిటర్‌గా ఎస్.వెంకట్రావు ఎగ్జిక్యూటివ్ ఎడిటర్‌గా ప్రజాశక్తి విజయవాడకు మారింది. 2018 నుంచి ఎం.వి.ఎస్.శర్మ, ప్రస్తుతం తులసీదాస్ సంపాదకులుగా ఎం.హెచ్ ఒరవడిని కొనసాగిస్తూ వస్తున్నారు. మా అందరికీ ప్రేరణ ఎం.హెచ్ అన్నది నిజం. ఆయన కుటుంబం మొత్తం అదే బాటలో కొనసాగించడం మరింత విశేషం.

రాజకీయంగా రాజీ పడని సైద్ధాంతిక స్పష్టత పాటిస్తూనే భిన్నాభిప్రాయాలను గౌరవించడం, ప్రజాస్వామిక ప్రమాణాలను అనుసరించడం ఇందుకు కారణమైంది. మీడియా విస్తరణ తర్వాత నిట్టనిలువునా చీలిపోయి అసత్యాలు అసభ్యతలు తాండవిస్తున్న నేటి తరుణంలో ఎం.హెచ్ పెట్టిన వరవడి ప్రజాశక్తిని విభిన్నంగా నిలబెట్టగలిగింది. అంతర్జాతీయంగా సోషలిస్టు శక్తులకు ఎదురుదెబ్బ తగిలినప్పుడు, జాతీయంగా మతతత్వ రాజకీయాల ముప్పు ఎదుర్కొనవలసి వచ్చినప్పుడు ఇదే దీక్షా పటిమ ప్రత్యామ్నాయం చూపగలిగింది. రాజకీయంగా విభేదించేవారు కూడా ప్రజాశక్తి విశ్వసనీయతను ప్రశంసిస్తారు. పాలక వర్గాల పాచికలనూ ప్రపంచీకరణ తాకిడిని, మత మార్కెట్ తత్వాల సవాళ్లనూ ఎదుర్కొంటూ ప్రతి అక్షరం ప్రజల పక్షంగా ముందుకు సాగుదాం.

- తె.ర

ప్రజాశక్తికి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు...
శ్రీ భూపతిరాజు సుబ్బతాతరాజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల
వేండ్ర, పాలకోడేరు మండలం, ప॥గో॥జిల్లా
కేతా సుమ 572/600
రేలంగి భరత్ కుమార్ 572/600
మాదా సునవ జ్యోతి 563/600

ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మరియు సిబ్బంది

మతతత్వాన్ని ఎదుర్కోవడంలో సాంస్కృతిక ఉద్యమాల ప్రాముఖ్యత

మతోన్మాదాన్ని ఎదుర్కొనడంలో సాంస్కృతిక రంగానికి సామర్థ్యం ఉన్నప్పటికీ నేడు సాంస్కృతిక రంగం అనేక సవాళ్ళను ఎదుర్కొంటోంది. మతపరమైన శక్తులు తరచుగా సాంస్కృతిక వారసత్వంలోకి చొరబడి వక్రీకరణలకు పూనుకుంటున్నాయి. కొన్ని చారిత్రక అంశాలను ఈ శక్తులు కో-ఆప్ట్ చేసుకోవడం ద్వారా మతోన్మాదానికి పూనుకుంటున్నాయి. భారతదేశ స్వాతంత్ర్య పోరాటంలో విభజన రాజకీయాల కోసం మతపరమైన చిత్రాలను, కళలను, కథనాలను ప్రోత్సహించినట్లే ఇప్పుడు కొన్ని శక్తులు మతోన్మాదాన్ని ప్రోత్సహిస్తున్నాయి.

మతతత్వం అనేది సమాజాన్ని మతపరమైన లేదా జాతిపరమైన విబేధాల ద్వారా విడదీసే ఒక సిద్ధాంతం. అది తరచుగా అసహనం, సంఘర్షణలను ప్రోత్సహిస్తుంది. ముఖ్యంగా భారతదేశం లాంటి దేశాల్లో సామాజిక సామరస్యానికి ఇది తీవ్రమైన ముప్పుగా పరిణమించింది. దీనిని ఎదుర్కోవాలంటే సాహిత్యం, విద్య, సాంస్కృతిక ఉద్యమాల ప్రాముఖ్యత చాలా ఉంది. మతతత్వంతో సంబంధంలేని ఉమ్మడి ఆచారాలు, సాంప్రదాయాలు, సామాజిక విలువలతో కూడిన సమైక్య ప్రయత్నాలు అందుకు చాలా అవసరం. గతంలో సాంస్కృతిక ఉద్యమాలు మతోన్మాదానికి శక్తివంతమైన విరుగుడుగా పనిచేశాయి. మతతత్వాన్ని తిరస్కరించడంలో చరిత్రలో దీనికి ఎన్నో ఉదాహరణలు ఉన్నాయి. రవీంద్రనాథ్ టాగూర్ రచించిన 'గీతాంజలి' రచన ప్రజా సమూహాల్లో ఐక్యత, పరస్పర అవగాహన, మానవతా విలువల్ని గొప్పగా చాటి చెప్పింది. ఆనాటి (1910-12) పరిస్థితుల్లో హిందు, ముస్లిం ఉమ్మడి సాంప్రదాయాలతో యావత్తు దేశం ఐక్యం అవ్వాల్సిన ప్రాధాన్యతను చాటింది. 'గీతాంజలి' రచనలో రవీంద్రనాథ్ టాగూర్ వలస పాలనకు వ్యతిరేకంగా ఐక్యతా శంఖారావాన్ని పూరించారు.

మతతత్వం దాని ప్రభావంపై సరైన అవగాహన

భారతదేశంలో మతతత్వం, మతపరమైన వైవిధ్యం చారిత్రక, రాజకీయ, సామాజిక, ఆర్థిక పరిణామాల్లో అవకాశవాదంతో పుట్టింది. విభజించు - పాలించు అన్న బ్రిటిషు విధానాలే దీనికి పునాది. స్వాతంత్ర్యానంతర కాలంలో మతోన్మాద రాజకీయ శక్తులు, స్థానిక ప్రభుత్వ వైఫల్యాల్ని వినియోగించుకొని బలపడడానికి పూనుకొన్నాయి. మతపరమైన లేదా జాతిపరమైన ప్రయోజనాలు, ప్రజల సామూహిక ప్రయోజనాల కంటే ప్రాధాన్యత కల్గిన సిద్ధాంతంగా వీరు ముందుకు తెచ్చారు. ఇది తరచుగా హింస, సామాజిక విభజన వంటి వాటివల్ల ప్రజల్లో మత ప్రాతిపదికన విభజనను పెంచింది. 1947లో మతపరమైన రాజకీయాలు "రెండు జాతులు" సిద్ధాంతాన్ని ప్రేరేపించింది. నాటి దేశ విభజన హింసాయుతంగా మారి ఇల్లు వాకిలి వదిలి వలసలకు దారితీసింది. ఇది మన సామాజిక నిర్మాణంలో, బలమైన గాయాలను మిగిల్చింది. నేడు విభజన రాజకీయాలు మరోసారి ముందుకు వచ్చాయి. ఇది మన ప్రజా సమూహాలను మత ప్రాతిపదికన విభజించి జాతీయ ఐక్యతను విచ్ఛిన్నం చేయాలని చూస్తుంది.

దేశంలో సాంస్కృతిక ఉద్యమాల పాత్ర

మతోన్మాద శక్తులు పెరుగుతున్న నేపథ్యంలో, సాహిత్యం, కళలు, విద్య, జీవన శైలి వంటి వాటి ద్వారా సామాజిక స్పృహను, సామరస్యాన్ని పెంపొందించడానికి సాంస్కృతిక ఉద్యమం ప్రారంభమైంది. విభజన కథనాలను సవాలు చేస్తూ మతతత్వానికి ఒక ప్రతిఘటనా శక్తి రాజకీయ, ఆర్థిక విధానాల ద్వారానే కాకుండా సామూహిక ఐక్యత మీద, మతసామరస్యం మీద నిమగ్నమైన కృషి సాంస్కృతిక రంగంలో ముందుకు వచ్చింది. ప్రధానంగా సామాజిక విలువలు, సహకారం, వైవిధ్యంలో అస్థిత్వం వంటి వాటిని స్వాగతిస్తూ వైజ్ఞానిక కార్యక్రమాలు విస్తారంగా ప్రారంభమయ్యాయి. ఇవి వైవిధ్యాన్ని గుర్తించి, సామరస్యాన్ని ప్రోత్సహించి ప్రజల సానుభూతిని పొందాయి. మతతత్వం యొక్క మూలాలైన అజ్ఞానం, అశాస్త్రీయ భావనలను సాంస్కృతిక ఉద్యమాలు విమర్శనాత్మకంగా ఎదుర్కొన్నాయి. సైన్సు, చరిత్ర, సాహిత్యం, కళలు అందుకు పునాదిగా నిలిచాయి.

కళలు - సాహిత్యం - మానవతా దృష్టి

సాంస్కృతిక ఉద్యమాలు మతపరమైన, జాతిపరమైన హద్దులను దాటి ప్రజలను సామూహిక జీవనంలో భాగస్వాములను చేశాయి. కళలు, సాహిత్యం ద్వారా మానవతా విలువల్ని బలంగా ప్రజల ముందు ఉంచగలిగాయి. ఉదాహరణకు రవీంద్రనాథ్ టాగూర్ 'గీతాంజలి' రచన భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమానికి ఎంతగానో తోడ్పడింది. జనగణమన జాతీయ గీతమే పెద్ద ఉదాహరణ. భక్తి, ఉపనిషత్తులు, సాంప్రదా యాలతో సనాతన ధర్మం, పాతుకుపోయిన భావజాలం నేపథ్యంలో 'గీతాంజలి' పద్యాలు ప్రజల ఉమ్మడి ప్రయోజనాల్ని ముందుకు తెచ్చాయి. ఆధ్యాత్మిక ధోరణి, వ్యక్తిగత ధోరణి అంశాల్ని అధిగమించి ప్రజల్ని ఐక్యం చేయడానికి గీతాంజలి రచన గొప్పగా తోడ్పడింది. 'గీతాంజలి' "పద్యం - 35" భయాన్ని అధిగమించే, (ఉత్తేజపరిచే) భావజాలాన్ని పూరించింది, వలస వ్యతిరేక ఐక్యతను ప్రేరేపించింది. మతపరమైన విభజనలను మించి విశాల దృష్టితో పరిణామాల్ని పరిశీలించడానికి పాఠకులను ప్రోత్సహించింది. అదే విధంగా 1930 - 1940ల్లో 'ప్రేమ్‌చంద్', 'ఫైజ్ అహ్మద్ ఫైజ్' వంటి ప్రముఖుల నేతృత్వంలోని 'ప్రోగ్రెసివ్ రైటర్స్ మూవ్‌మెంట్' సాహిత్యం - రచనలు లౌకికతత్వం, సమానత లాంటి అంశాలను ముందుకు తెచ్చాయి.

వివిధ సమూహాల మధ్య సఖ్యత - అవగాహన

కళలు, సాహిత్యంతో విభిన్నమైన సంప్రదాయాలతో సర్దుబాటు కావడానికి సాంస్కృతిక రంగం వేదికగా తోడ్పడింది. సమాజంలో బలంగా వేళ్లానుకున్న మూఢవిస్వాశాలు, వివిధ సమూహాల మధ్య సఖ్యతకు ఆటంకంగా ఉన్న ధోరణులపై కళలు, సాహిత్యం ధ్వజమెత్తాయి. అటు హిందూ ఇటు ముస్లిం ఆధ్యాత్మిక సాంప్రదాయాలను మేళవించి సాంస్కృతిక కార్యక్రమాలు, భక్తి, సూఫీ ఉద్యమాలు ముందుకొచ్చాయి. 'కబీర్', 'రూమీ' వంటి కవులు తమ రచనల ద్వారా మతతత్వంపై నిరసన తెలిపి ప్రజల మధ్య ప్రేమ, ఐక్యతను ప్రోత్సహించారు. ఆధునిక కాలంలో 'జాతీయ మతసామరస్య ఫౌండేషన్' కార్యక్రమాలు పాఠశాలల్లో లౌకిక భావనలతో

..18లో

ప్రజాశక్తికి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు...
SJSZ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల
ఆకివీడు మండలం, ప॥గో॥జిల్లా
పత్రికా రంగానికి తలమానికం, ప్రజా ఆశయాలకు తన వంతు కృషి చేస్తున్న "ప్రజాశక్తి" దినపత్రికకు హృదయపూర్వక శుభాకాంక్షలు
K. జ్ఞానానందం ప్రధానోపాధ్యాయులు
P. అరుణశ్రీ ఉపాధ్యాయురాలు

ప్రజాశక్తికి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు...
మత్స్యశాఖ అభివృద్ధి అధికారి వారి కార్యాలయం
గణపవరం మండలం, ప॥గో॥జిల్లా

"ప్రతి అక్షరం - ప్రజల పక్షం"గా నిలుస్తూ... అక్షరమే ఆయుధంగా మలుస్తూ... ప్రజా శ్రేయస్సు కొరకు నిరంతరం శ్రమిస్తున్న 'ప్రజాశక్తి' దినపత్రికకు 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు...
శివరామకృష్ణ
మత్స్యశాఖాధికారి

ప్రజాశక్తికి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు...
మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల రామచంద్రపురం
మహాదేవపట్నం, ఉండి మండలం, ప॥గో॥జిల్లా
'ప్రతి అక్షరం - ప్రజల పక్షం' అనే నినాదంతో ప్రజల పక్షాన నిలిచి ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతున్న 'ప్రజాశక్తి' దినపత్రికకు 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు...
జి.వి. మురళీకృష్ణ ప్రధానోపాధ్యాయులు

పి. సత్యం ఉపాధ్యాయులు

ప్రజాశక్తికి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు...
ఆర్ అండ్ బి గణపవరం
పశ్చిమ గోదావరి జిల్లా
పత్రికా రంగంలో అంచెలంచెలుగా అభివృద్ధి చెందుతూ... ప్రజల ఆకాంక్షకు ప్రతిబింబంగాపనిచేస్తున్న 'ప్రజాశక్తి'దినపత్రికకు శుభాకాంక్షలు
డి.కె. రవిబాబు
ఆర్ అండ్ బి.జె.ఇ
గణపవరం

ప్రజాశక్తికి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు...
మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల
పెదపేట, ఉండి మండలం, ప॥గో॥జిల్లా
"ప్రతి అక్షరం-ప్రజల పక్షం"అనే నినాదంతో ముందుకుసాగుతున్న 'ప్రజాశక్తి' దినపత్రికకు 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు...

K.K.D. బంగారం ప్రధానోపాధ్యాయురాలు

ప్రజాశక్తికి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు...
మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల పెదపేట
చెరుకువాడ, ఉండి మండలం, ప॥గో॥జిల్లా
పత్రికా రంగానికి తలమానికం, ప్రజా ఆశయాలకు తన వంతు కృషి చేస్తున్న "ప్రజాశక్తి" దినపత్రికకు హృదయపూర్వక శుభాకాంక్షలు

G.S.R. మంగతాయారు ప్రధానోపాధ్యాయురాలు
V. శ్రావణి ఉపాధ్యాయురాలు

ప్రజాశక్తికి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు...
మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల మెయిన్
ఉణుదుర్రు, ఉండి మండలం, ప॥గో॥జిల్లా
"ప్రతి అక్షరం-ప్రజల పక్షం" అనే నినాదంతో ముందుకుసాగుతున్న 'ప్రజాశక్తి' దినపత్రికకు 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు...
K.వామనమూర్తి ప్రధానోపాధ్యాయులు
R. విజయ్‌కుమార్ ఉపాధ్యాయులు
V.K. సుభద్ర ఉపాధ్యాయురాలు
A. అంజిబాబు ఉపాధ్యాయులు

మండల పరిషత్ ప్రాథమిక స్పెషల్ పాఠశాల
ఉండి, ప॥గో॥జిల్లా
ప్రజాశక్తికి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
"ప్రతి అక్షరం-ప్రజల పక్షం" అనే నినాదంతో ముందుకుసాగుతున్న 'ప్రజాశక్తి' దినపత్రికకు 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు...

G. విమలాభాయమ్మ P.S ప్రధానోపాధ్యాయురాలు
M. శివరామరాజు ఉపాధ్యాయులు
M.L. మీనాక్షి ఉపాధ్యాయురాలు
G. లక్ష్మి ఉపాధ్యాయురాలు
K. శివకుమార్ గుప్తా ఉపాధ్యాయులు

ప్రజాశక్తికి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు...
శ్రీ గాంధీ మెమోరియల్ మండల ప్రాథమిక పాఠశాల
ఉండి మండలం, ప॥గో॥జిల్లా

పత్రికా రంగానికి తలమానికం, ప్రజా ఆశయాలకు తన వంతు కృషి చేస్తున్న "ప్రజాశక్తి" దినపత్రికకు హృదయపూర్వక శుభాకాంక్షలు

M. శాంతి ఫ్లారెన్స్ ప్రధానోపాధ్యాయులు

ఎమర్జెన్సీతో తలపడిన ఒక తరం యువ కార్యకర్తలు

యాభై ఏళ్ల తర్వాత వెనక్కి తిరిగి చూసుకుంటే మన దేశ ప్రజాస్వామిక వ్యవస్థ మీద తొలిసారి గా జరిగిన దాడిగా 'ఎమర్జెన్సీ' అందరి మదిలో నిలిచిపోతుంది. అయితే ఇది హఠాత్ పరిణా మంగా భావించరాదు. 1950ల నుంచే ప్రజల ప్రజాస్వామిక హక్కుల మీద, పౌరహక్కుల మీద క్రమేణా పెరుగుతూ వచ్చిన దాడులకు కొన సాగింపుగా జరిగిన పెను దాడిగా మనం గుర్తించాలి. అలాగే ఇవాళ దేశంలో నెలకొన్న పరిస్థితులను ఎమర్జెన్సీ కాలంతో సాపత్యం పెట్టి చూడడం కూడా పొరబాటు. గత పద కొండేళ్లుగా మోడీ హయాంలో సాగుతున్న పాలనను 'అప్రకటిత ఎమర్జెన్సీ'గా పేర్కొనడం కూడా సరైన అవగాహన కాజాలదు. ప్రస్తుతం ప్రజాస్వామ్యం మీద, రాజ్యాంగ సూత్రాల మీద జరుగుతున్నది సంస్థాగతంగా నిరంకుశత్వాన్ని నెలకొల్పుతున్న దొంగ దాడి. ఇవాళ దేశం యావత్తు చవిచూస్తున్న అపరిమిత నిరంకుశ పోకడలతో పోల్చి చూస్తే ఎమర్జెన్సీ తేలిపోతుంది.

ఎన్నికలలో ఓడిన ఇందిరా గాంధీ జె.ఎన్.యు ఛాన్సలర్ పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ...ఆమె సమక్షంలో తీర్మానాన్ని చదువుతున్న అప్పటి ఎస్.ఎఫ్.ఐ-జె.ఎన్.యు నాయకుడు సీతారాం ఏచూరి (ఫైల్ ఫోటో)

ప్రధాని ఇందిరా గాంధీ 1975లో ప్రకటించిన ఎమర్జెన్సీ...ప్రజాస్వామ్య పరిరక్షణకు కీలకమైన పోరాట సందర్భంగా, రాజ్యాంగ హక్కుల బోలుతనాన్ని వెల్లడించేదిగా, నిరంకుశ అధికారం తలెత్తడానికి దారితీసిన పరిస్థితిగా ముందుకు వచ్చింది. ఎమర్జెన్సీ ప్రకటనను, దేశ ప్రజానీకం మీద నిరంకుశ పరిపాలన శాశ్వతంగా రుద్దడానికి చేపట్టిన దుర్మార్గపు చర్యగా సి.పి.ఐ (యం) నాయకత్వం తొలుత భావించింది. సుదీర్ఘ కాలంపాటు పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని పాతర వేసే అవకాశం ఉన్నదని అంచనా వ్యక్తం చేసింది. అయితే కొద్ది వారాలలోనే ఇది ప్రతిపక్ష రాజకీయ పక్షాలను చెదరగొట్టడానికి శ్రీమతి గాంధీ చేపట్టిన తెలివిమాలిన చర్యగా స్పష్టమయ్యింది.

1971లో జరిగిన లోక్‌సభ ఎన్నికలలో 'గరీబీ హఠావో' నినాదంతో శ్రీమతి గాంధీ అధికారాన్ని గెలుచుకున్నారు. అయితే ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన అనేక వాగ్దానాలను శ్రీమతి గాంధీ ప్రభుత్వం నెరవేర్చని ఫలితంగా ప్రజలలో పెద్ద ఎత్తున అసంతృప్తి గూడుకట్టుకున్నది. 1974లో రైల్వే కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె, బీహార్‌లో జయప్రకాష్ నారాయణ మొదలు పెట్టిన 'సంపూర్ణ విప్లవం' ఉద్యమం–ఈ రెండూ నాడు ప్రజలలో నెలకొన్న అసంతృప్తికి తార్కాణాలు. శ్రీమతి ఇందిరా గాంధీ ఎన్నిక చెల్లనేరదని అలహాబాద్ హైకోర్టు తీర్పు ఇవ్వడంతో అధి . కారాన్ని నిలబెట్టుకోవడానికి ఈ అసాధారణమైన అప్రజాస్వామిక చర్యకు శ్రీమతి గాంధీ పూనుకున్నారు. చిల్లర రాజకీయ ప్రయోజనం కోసం చేపట్టిన ఈ చర్యను ప్రజాస్వామిక పరిరక్షణ కోసం ప్రజానీకాన్ని పెద్ద ఎత్తున కదిలించడం ద్వారా వమ్ము చెయ్యవచ్చు.

దేశంలో ఎమర్జెన్సీ ప్రకటించే నాటికి నేను భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్.ఎఫ్.ఐ) జాతీయ కార్యదర్శిగా, సిపిఐ(యం) కార్యకర్తగా పని చేస్తూ జవహర్‌లాల్ నెహ్రూ యునివర్శిటీ (జె.ఎన్.యు)లో డాక్టరేట్ పరిశోధక విద్యార్థిగా ఉన్నాను. అప్పటికి ఎస్‌ఎఫ్‌ఐ స్థాపించి (1970) ఐదేళ్లు అయింది. కానీ విద్యార్థుల హక్కుల పరిరక్షణలో, ఇందిరా గాంధీ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ఉద్యమించడంలో సమరశీల సంఘంగా పేరు తెచ్చుకున్నది. ఈ కారణంగానే ఎమర్జెన్సీలో ఎస్‌ఎఫ్‌ఐ మీద దాడులు జరిగాయి. ఎస్‌ఎఫ్‌ఐకి చెందిన తొమ్మిది మంది కీలక ఆఫీస్ బేరర్లను, నాయకులను అరెస్టు చేసి అంతర్గత భద్రతా చట్టం (మీసా) కింద జైల్లో కుక్కారు. తదనంతరం మరో 60 మందిని మీసా చట్టం కింద జైలు పాల్జేశారు. దేశవ్యాప్తంగా వందల మంది విద్యార్థి నాయకులను, క్రియాశీల కార్యకర్తలను మరో నిర్బంధ చట్టం డిఐఆర్ కింద అరెస్టు చేసి జైల్లో పెట్టారు. ఈ నేపథ్యంలో అరెస్టుకి చిక్కకుండా అజ్ఞాతంలో ఉండి పని చేయమని పార్టీ నన్ను ఆదేశించింది. విద్యార్థి సంఘం జాతీయ స్థాయిలో కనీస కార్యకలపాలు నిర్వహించేలా చూడమని నాకు బాధ్యత అప్పచెప్పింది.

ఢిల్లీలో అధికారగణం జె.ఎన్.యు విద్యార్థుల మీద, విద్యార్థి సంఘం మీదా దాడులు ముమ్మరం చేసింది. జులై 7వ తేదీన వందలాది మంది పోలీసుల విశ్వవిద్యాలయ హాస్టళ్లను చుట్టుముట్టి ఇంటరాగేషన్ పేరిట అనేక మందిని పోలీసు స్టేషన్‌కు తరలించారు. అందులో పది మందిని అదుపులోకి తీసుకుని మిగిలిన వారిని విడిచిపెట్టారు. ఎస్.ఎఫ్.ఐ నాయకత్వంలో జె.ఎన్.యు విద్యార్థులు ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా ప్రతిఘటనోద్యమాన్ని నిర్వహించసాగారు. పోలీసులు విద్యార్థి సంఘం అధ్యక్షుడు డి.పి. త్రిపాఠీని అరెస్టు చేయ్యడానికి విశ్వ ప్రయత్నాలు చేశారు. కర్కోటక పోలీసుగా పేరొందిన డి.ఐ.జి పి.యస్ భిందర్ పోలీసు యూనిఫారం లేకుండా హాస్టల్లోకి ప్రవేశించి ఎస్.ఎఫ్.ఐ కార్యకర్త ఒకరిని కిడ్నాప్ చేసి తీసుకెళ్లాడు. అయితే డి.పి త్రిపాఠీ అనుకుని ప్రబీర్ పుర్కాయస్థను ఎత్తుకెళ్లారు. జరిగిన పొరపాటును సరిదిద్దుకోవడానికి బదులుగా పోలీసులు ప్రబీర్ మీద అక్రమ అభియోగాలు మోపి మీసా కింద అరెస్టు చేసి ఎమర్జెన్సీ ముగిసేంతవరకూ జైల్లో పెట్టారు. విశ్వవి ద్యాలయ అధికారులు విద్యార్థి నాయ కుడిని బహిష్కరించిన నేపథ్యంలో జె.ఎన్.యు విద్యార్థులు మూడు రోజుల పాటు సమ్మె చేశారు.

వివిధ భావజాలాలతో పలు విద్యార్థి సంఘాలలో పని చేస్తున్న విద్యార్థులందరూ దేశవ్యాప్తంగా ఐక్యమై నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. అజ్ఞాత జీవితం గడుపుతున్నప్పటికీ నేను విద్యార్థి సంఘం కార్యకలాపాలు నడిచేలా చూడడానికి వివిధ రాష్ట్రాలు తిరిగాను. కొన్ని చోట్ల అజ్ఞాత సమావేశాలు నిర్వహించాను. నాడు తమిళనాడు ముఖ్యమంత్రిగా డి.ఎం.కె పార్టీకి చెందిన కరుణానిధి ఉండడం, ఆయన ఎమర్జెన్సీని బహిరంగంగానే వ్యతిరేకించడంతో ఎమర్జెన్సీ వ్యతిరేక శక్తులు సమావేశాలు నిర్వహించు కోవడానికి చెన్నై సురక్షిత స్థావరంగా మారింది. ఇది పసిగట్టిన ఇందిర ప్రభుత్వం 1976 జనవరిలో కరుణానిధి ప్రభుత్వాన్ని అక్రమంగా రద్దు చెయ్యడంతో ఆ గూడు కాస్తా చెదిరి పోయింది.

21 నెలల్లో ఎమర్జెన్సీ ముగిసిపోయింది. ఈ కాలంలో నా వ్యక్తిగత జీవితం కూడా అనేక మలుపులు తిరిగింది. సిపిఐ(యం)లో పనిచేస్తున్న తోటి కార్యకర్త బృందాతో నా వివాహం జరిగింది. మేం ఇద్దరం పాక్షికంగా అజ్ఞాత జీవితం గడుపుతున్నందున మా వివాహం ఒక కామ్రేడ్ నివాసంలో గుట్టుచప్పుడు కాకుండా జరిగిపోయింది. బృందా 'రీటా' అనే మారు పేరుతో, నేను 'సుధీర్' అనే మారు పేరుతో అజ్ఞాత జీవితం గడిపాం. జీవితంలో అనేక ఒడిదుడుకులు ఎదుర్కొంటుండగా...నన్ను పెంచి పెద్ద చేసి విద్యాబుద్ధులు నేర్పించిన మా అమ్మ కూడా ఈ కాలంలోనే మరణించి నాకు తీరని విషాదాన్ని మిగిల్చింది. నేను అజ్ఞాత జీవితం గడుపుతున్న మూలాన కొద్దికాలం అమ్మకు దూరం కావాల్సిన పరిస్థితి ఏర్పడింది. అయితే బృందాతో వివాహమయ్యాక అమ్మను తీసుకొచ్చి మాతోనే ఒక చిన్న అవుట్‌హౌస్‌లో అట్టేపెట్టుకున్నాం. నాలుగు నెలలు తిరగకుండానే 54 ఏళ్ల వయసులో అమ్మ చనిపోయింది.

ఒక తరం పార్టీ కార్యకర్తలకు అప్పుడే మొదలైన ఉద్యమ జీవితంలో ఎమర్జెన్సీ అనేక అనుభవాలను మిగిల్చింది. ప్రజాస్వామ్యం, ప్రజాస్వామిక హక్కులలో బోలుతనం ఏమిటో అర్థమయ్యేలా చేసింది. ప్రజాస్వామ్య హక్కుల పట్ల బేఫర్వాగా ఉండకూడదని తెలియజెప్పింది. అలాగే ప్రజల మధ్య ఉండి పనిచేయడం, ముఖ్యంగా విద్యార్థులతో కలిసి పని చెయ్యడం ద్వారా శ్రమకోర్చి సాధించుకున్న హక్కులను చేజారనీకుండా పరిరక్షించుకునేది అంతిమంగా ఆ ప్రజలే అన్న సత్యం బోధపడింది.

ఎమర్జెన్సీ కాలంలో చురుగ్గా పని చేసి తీవ్ర నిర్బంధాలను ఎదుర్కొన్న ఎస్.ఎఫ్.ఐ నాయకులు, కార్యకర్తలు తదనంతర కాలంలో సిపిఐ(యం) అగ్ర నాయకులుగా ఎదిగారు. మాణిక్ సర్కార్, కొడియేరి బాలకృష్ణన్, సీతారాం ఏచూరి, యం.ఎ.బేబి వంటి వారు ఈ కోవకు చెందినవారే. ఎమర్జెన్సీ కాలంలో విద్యార్థి, యువజన ఉద్యమాలకు నాయకత్వం వహించిన అనేక మంది వారి, వారి రాష్ట్రాలలో వివిధ రాజకీయ పార్టీలలో అగ్ర నాయకులుగా ఎదిగారు.

యాభై ఏళ్ల తర్వాత వెనక్కి తిరిగి చూసుకుంటే మన దేశ ప్రజాస్వామిక వ్యవస్థ మీద తొలిసారిగా జరిగిన దాడిగా 'ఎమర్జెన్సీ' అందరి మదిలో నిలిచిపోతుంది. అయితే ఇది హఠాత్ పరిణామంగా భావించరాదు. 1950ల నుంచే ప్రజల ప్రజాస్వామిక హక్కుల మీద, పౌరహక్కుల మీద క్రమేణా పెరుగుతూ వచ్చిన దాడులకు కొనసాగింపుగా జరిగిన పెను దాడిగా మనం గుర్తించాలి.

అలాగే ఇవాళ దేశంలో నెలకొన్న పరిస్థితులను ఎమర్జెన్సీ కాలంతో సాపత్యం పెట్టి చూడడం కూడా పొరబాటు. గత పదకొండేళ్లుగా మోడీ హయాంలో సాగుతున్న పాలనను 'అప్రకటిత ఎమర్జెన్సీ'గా పేర్కొనడం కూడా సరైన అవగాహన కాజాలదు. ప్రస్తుతం ప్రజాస్వామ్యం మీద, రాజ్యాంగ సూత్రాల మీద జరుగుతున్నది సంస్థాగతంగా నిరంకుశత్వాన్ని నెలకొల్పుతున్న దొంగ దాడి. ఇవాళ దేశం యావత్తు చవిచూస్తున్న అపరిమిత నిరంకుశ పోకడలతో పోల్చి చూస్తే ఎమర్జెన్సీ తేలిపోతుంది.

ఆకర్షణీయంగా పాఠశాల

దొడ్డనపూడి ఆదర్శ ప్రాథమిక పాఠశాల హెచ్ఎం అడ్డాల వెంకట సుబ్బరాజు

ప్రజాశక్తి - కాళ్ల

ప్రభుత్వ నిధు లతో పాటు గ్రామ సర్పంచి కొల్లి సుబ్బారావు సహకారంతో పాఠశాలను ఆకర్షణీయంగా తయారు చేశామని దొడ్డనపూడి ఆదర్శ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అడ్డాల వెంకట సుబ్బరాజు తెలిపారు. ఆయన ప్రజాశక్తికి ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల అభివృద్ధితో విద్యార్థుల్లో చదువు పట్ల ఆసక్తి పెరిగిందన్నారు. పాఠశాలలో తాగునీరు కల్పించామని, మరుగుదొడ్లు, ప్రహరీ నిర్మాణం తదితర ఆధునికీకరణ పనులు జరిగాయని తెలిపారు. పాఠశాల ఎంతో ఆకర్షణీయంగా ఉందని తెలిపారు. విద్యార్థులకు అవసరమైన డిజిటల్ తరగతి గదులు వంటి సౌకర్యాలు ఏర్పాటు చేశామన్నారు.

మతతత్వాన్ని ఎదుర్కోవడంలో సాంస్కృతిక ఉద్యమాల ప్రాముఖ్యత

(17వ పేజీ నుంచి)

సాంస్కృతిక కార్యక్రమాలను ప్రోత్సహించాయి. పిల్లలకు జాతి, మతపరమైన వైవిధ్యం గురించి వివరించి ఉమ్మడి జీవన ప్రాధాన్యతను బోధించాయి. వివిధ మత సమూహాల మధ్య సఖ్యత కోసం సంగీత కచ్చేరీలు, రంగస్థల నాటికలు రూపంలో సాంస్కృతిక ఉత్సవాలు జరిగాయి. విభిన్న సాంప్రదాయాలతో కూడుకున్న (నాటకాలు, పాటలు, చారిత్రక కథలు) తమ భావాలు పంచుకునే వేదికలుగా వెలిశాయి.

విభజన కథనాలు - సాంస్కృతిక రంగం

ప్రస్తుతం మతతత్వం వక్రీకరించిన చారిత్రక కథనాల ద్వారా, ప్రింట్ / ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా తప్పుడు సమాచారం ప్రజల్లోకి వస్తోంది. మతపరమైన విభజన గీతలు గీయడానికి సోషల్ మీడియా దుర్వినియోగం అవుతుంది. ఈ నేపథ్యంలో బాధ్యతాయుతమైన మీడియా ప్రవేశించి ఈ విభజన పోకడలను ఎదుర్కొంటున్నాయి. శాస్త్రీయ విద్య ప్రచారానికి వేదికలయ్యాయి. 19వ శతాబ్దపు భారత పునరుజ్జీవనం, హేతువాదం, సమానత్వం, మత సామరస్యాన్ని ముందుకు తెచ్చిన అంశాలే నేడు పునాదిగా నిలిచాయి. మొఘలాయుల పాలనను, బలవంతపు మత మార్పిడుల పాలనగా చిత్రించినా, వివేకానందుడిని హిందూవాదిగా పేర్కొన్నా, చారిత్రక కథనాలు అందుకు అంగీకరించడం లేదు. ఎన్నో కథనాలు ఎదురొడ్డి నిలుస్తున్నాయి. మొఘలుల సామ్రాజ్యంలో సాగిన మతాంతర వివాహాల ప్రోత్సాహం మత సామరస్యాన్ని చాటింది. అంతేకాదు వారి పాలనలో హిందువులను ఉన్నత పదవులలో నియమించి సామరస్యాన్ని చాటారు. మొఘలాయుల పాలన కంటే ముందు హిందువుల మీద ఉన్న పన్నులను తొలగించి సఖ్యతను చాటారు. సామాజిక సఖ్యత కోసం మొఘలుల పాలనలో సల్పిన కృషి మతసామరస్యానికి భూమికగా నిలిచింది. ఒకవేళ నేడు మత దృష్టితో స్కూళ్లల్లో పాఠ్యాంశాలు మార్చినా మొఘలాయుల కాలం నాటి చరిత్రను తుడిపేయడం సాధ్యం కాదు. విద్య, సాహిత్యం, శాస్త్రీయ పరిశోధనలు ఈ ప్రయత్నాలకు అడ్డుగా నిలుస్తున్నాయి. మొఘలాయులు బలవంతంగా మత మార్పిడిని ప్రోత్సహించినారని నేడు కేంద్ర పాలకులు ప్రచారం సాగిస్తుంటే, సాహిత్య చరిత్ర దాన్ని అవకాశవాద ప్రచారంగా రుజువు చేస్తోంది. బెంగాల్‌లో భారీగా పెరిగిన ముస్లిం జనాభాను చూపి మత మార్పిడులు జరిగాయని మతోన్మాదులు ఆరోపించారు. బ్రాహ్మణాధిపత్య సామాజిక అణచివేతను ఎదుర్కోవడానికి, అలాగే బెంగాల్ ప్రావెన్స్‌లో హిందూ సంస్థానాధిపతుల అధిక పన్నులు, దౌర్జన్యాలు భరించలేక చాల మంది దేశీయంగా ఇస్లాంను స్వీకరించారని స్వామి వివేకానందుడు 'సెలెక్టడ్ రైటింగ్స్'లో పేర్కొన్నాడు. మత మర్పిడులు బలవంతంగా చేశారన్నది వాస్తవం కాదని ఆయన అన్నారు. రవీంద్రనాథ్ టాగూర్ గీతాంజలి అయినా, వివేకానందుని సెలక్టెడ్ రైటింగ్స్ అయినా ఎన్నో సంవత్సరాల కిందట పేర్కొన్న అంశాలే. అయితే నేడు సాంస్కృతికోద్యమం ఈ చరిత్ర ఆధారంగానే నేటి మతోన్మాదుల్ని ఎదుర్కొంటోంది. ఇదే సాంస్కృతికోద్యమం ప్రత్యేకత, ప్రాముఖ్యత.

అణగారిన వర్గాలను శక్తివంతం చేయడం

ఆర్థికంగానూ, సామాజికంగానూ అణగతొక్కబడటం, ముఖ్యంగా మైనార్టీల విషయంలో మతపరమైన ఉద్రిక్తతలను పెంచుతుంది. మసీదుల ధ్వంసం, గోరక్షక దళాల అకృత్యాలు, 370వ అధికరణం రద్దు, ఏకరూప పౌర స్మృతి పోకడ, పౌరసత్వ చట్ట సవరణ, లాంటి ఎన్నో ఉదాహరణలు మతోన్మాదుల పోకడలను బట్టబయలు చేస్తున్నాయి. మతతత్వాన్ని ఎదుర్కోడానికి సాంస్కృతికోద్యమంలో కళలు, సాహిత్యం సాధనాలుగా ఉన్నాయి. వీటిని సాంస్కృతిక వారసత్వం ముందుకు తెస్తుంది. సామాజిక న్యాయాన్ని దళిత సాహిత్యం, మాలపల్లి నవల లాంటి రచనలు బలంగా నిలబెడుతున్నాయి. దళిత సాహిత్యం, సాంస్కృతిక ఉద్యమాలు, కుల ఆధారిత మతతత్వాన్ని సవాలు చేయడానికి ముందుకొచ్చాయి. అణగారిన వర్గాల గౌరవాన్ని నొక్కి నిలబెట్టే సాహిత్యమే కాదు, సామాజిక న్యాయంలో నిలబెట్టే కథనాలు, మహిళలు, ముస్లిం మైనారిటీల సామాజిక న్యాయాన్ని ముందుకు తెస్తున్నాయి. జైన సమాజ సంక్షేమ కార్యక్రమాలు, సాంస్కృతిక కార్యక్రమాలు సామాజిక శ్రేయస్సుకు దోహద పడ్డాయి. సాంస్కృతిక కార్యక్రమాలు అణగారిన వర్గాలను శక్తివంతం చేసేందుకు ప్రయత్నిస్తున్నాయి.

చారిత్రక సమకాలీన ఉదాహరణలు..

జాతీయోద్యమంలో భాగంగా మతతత్వాన్ని ఎదుర్కోవడంలో సాంస్కృతిక ఉద్యమాలు గతంలో కీలక పాత్ర పోషించాయి. 'టాగూర్' పాటలు, సంస్కరణోద్యమాల మత సామరస్యం దళిత, గిరిజన సాహిత్యం విభిన్న సమాజాలను ఐక్యం చేసింది. స్వాతంత్ర్యానంతరం అమర్ అక్బర్ ఆంథోనీ వంటి వాటి ద్వారా మత సామరస్యం ప్రోత్సహించబడింది. వీధి నాటికలు సినిమా పాటలు, కవులు, కళాకారుల రచనలు జాతీయ సమైక్యతకు, మత సామరస్యానికి ఎనలేని కృషి చేశాయి. ప్రపంచంలో సైతం నేడు సాంస్కృతిక కార్యక్రమాలు సామాజిక న్యాయం మీద దృష్టి సారించాయి. "బ్లాక్ లైవ్స్ మ్యాటర్" (వికేంద్రీకరణతో సామాజిక, రాజకీయ ఆందోళన 2013లో రేసిజానికి వ్యతిరేకంగా) క్రాస్ కల్చరల్ సంఘీభావాన్ని ప్రోత్సహించాయి. సాంస్కృతిక క్రియాశీలత విబేధాలను సైతం ఎలా తగ్గించగలదో రుజువు చేశాయి. బ్రిటన్‌లోని 'డిస్మాలాండ్' సర్కస్ టెంట్లు లాగా కళారూపకం సాంస్కృతిక రంగంలో ప్రధాన స్రవంతి విబేధాలను విస్మరించేలా చేసింది. సాంస్కృతిక క్రియాశీలత మత సామరస్యాన్ని, సామాజిక న్యాయాన్ని చాటుతున్నాయి.

సవాళ్ళు-భవిష్యత్ మార్గం

మతోన్మాదాన్ని ఎదుర్కొనడంలో సాంస్కృతిక రంగానికి సామర్థ్యం ఉన్నప్పటికీ నేడు సాంస్కృతిక రంగం అనేక సవాళ్ళను ఎదుర్కొంటోంది. మతపరమైన శక్తులు తరచుగా సాంస్కృతిక వారసత్వంలోకి చొరబడి వక్రీకరణలకు పూనుకుంటున్నాయి. కొన్ని చారిత్రక అంశాలను ఈ శక్తులు కో-ఆప్ట చేసుకోవడం ద్వారా మతోన్మాదానికి పూనుకుంటున్నాయి. భారతదేశ స్వాతంత్ర్య పోరాటంలో విభజన రాజకీయాల కోసం మతపరమైన చిత్రాలను, కళలను, కథనాలను ప్రోత్సహించినట్లే ఇప్పుడు కొన్ని శక్తులు మతోన్మాదాన్ని ప్రోత్సహిస్తున్నాయి. వక్రీకరణలు ఎంతవరకు పోయాయంటే, రవీంద్రనాథ్ టాగూర్ గీతాంజలిలో మత సామరస్యాన్ని నిలపడానికి, ఐక్యతను సాధించడానికి పేర్కొన్న అన్ని అంశాలనూ పక్కకు నెట్టి ఆధ్యాత్మిక అంశాన్నే బలంగా ముందుకు తెస్తున్నాయి. వేమనను, జాషువాను ఇలాగే కో ఆప్ట్ చేసుకొని ప్రచారం చేస్తున్నాయి. శివాజీని, పటేల్‌ను, ఆఖరికి సంస్కరణోద్యమాలను కో-ఆప్ట్ చేసుకొంటున్నాయి. అయితే, శాస్త్ర, సాంకేతిక విజయాలు, చారిత్రక సాంస్కృతిక వారసత్వం, ఈ వక్రీకరణలను మనిషిని నీడ వెంబడించినట్లే వెంబడిస్తున్నాయి. జాతీయోద్యమ రోజుల్లో మతోన్మాదాన్ని ఎదుర్కొన్నట్లే నేడు మతోన్మాదాన్ని సాంస్కృతికోద్యమం ద్వారా ఎదుర్కోవలసి ఉంది. సాంస్కృతికోద్యమ ప్రాముఖ్యత ఇదే.

- పి.మధు, సిపిఎం పూర్వ రాష్ట్ర కార్యదర్శి

జైలుశిక్ష అనుభవించిన తొలి జర్నలిస్టు గాడిచర్ల

తాను రచించిన వ్యాసాల కారణంగా మూడు సంవత్సరాలకు పైగా కఠిన కారాగార శిక్షను అనుభవించిన జర్నలిస్టు గాడిచర్ల హరిసర్వోత్తమరావు. రాయలసీమ ప్రాంతంలో జన్మించిన గాడిచెర్ల మద్రాసు (చెన్నై) విద్యాలయంలో ఎంఎ పట్టా పొందారు. తరువాత రాజమండ్రిలో ఉపాధ్యాయ శిక్షణ పొందుతూనే వందేమాతరం ఉద్యమంలో పాల్గొన్నారు. 'స్వరాజ్య' పత్రికలో 'విపరీత బుద్ధి' అనే శీర్షికతో "అరెరె ఫిరంగీ క్రూరవ్యాఘ్రమా, నిష్కారణంగా నీవు ముగ్గురు భారతీయులను ఒక్కసారిగా పొట్టను పెట్టుకుంటివి గదా!" అంటూ తమిళనాడులో జరిగిన పోలీసుల కాల్పులను ఖండిస్తూ ఒక వ్యాసం రాశారు. దీనితోపాటు "సాత్విక ప్రతిఘటన-నిష్ఫలత్వం' పేర అప్పట్లో బెంగాల్‌లో ప్రవేశపెట్టిన "రాజద్రోహకర సభల చట్టాన్ని" నిరసించుతూ మరో వ్యాసాన్ని రాశారు. "యుద్ధం అనివార్యం" అనే రీతిలో "మాతృ సందర్శనం- రాబోవు యుద్ధం" వ్యాసాన్ని కూడా రాశారు. మూడు వ్యాసాలూ బ్రిటీష్ పాలకులకు ఆగ్రహం కలిగించాయి. హరిసర్వోత్తమరావుపై రాజద్రోహం నేరాన్ని మోపుతూ 1908 జూన్ 18వ తేదీన అరెస్టు చేశారు. కృష్ణాజిల్లా సెషన్స్ జడ్జి ఆరు నెలల జైలుశిక్షను విధించాడు. ఆయన చేసిన రాజద్రోహ నేరానికి కింది కోర్టు విధించిన శిక్ష ఏ మాత్రం చాలదని హైకోర్టు మూడు సంవత్సరాలకు శిక్షను పెంచింది. జైలులో ఆయన అత్యంత బాధాకరమైన నిర్బంధ విధానాన్ని అనుభవించారు. రాజద్రోహం నేరం కింద ఇంతటి దారుణ జైలు శిక్షను అనుభవించిన హరిసర్వోత్తమరావు గారితో మాట్లాడటానికి అనేకమంది భయపడిన రోజులవి. తొలి తెలుగు దినపత్రికను ప్రారంభించిన కాశీనాథుని నాగేశ్వరరావుగారు ఆయనను 'ఆంధ్రపత్రిక' దినపత్రికకు మొదటి సంపాదకుడుగా నియమించే సాహసానికి సిద్ధపడ్డారు. అప్పట్లో దత్త మండలాల పేర వాడుకలో వున్న ప్రాంతానికి రాయలసీమ అన్న పేరును ప్రచారం చేసింది గాడిచెర్లే. అలాగే 'ఎడిటర్' అన్న ఇంగ్లీషు పదాన్ని తెలుగులో "సంపాదకుడు" అని మొదట వాడినది కూడా ఆయనే. ఆ తరువాత కాలంలో ఆయన క్రియాశీల రాజకీయాల నుండి విరమించి గ్రంథాలయ ఉద్యమానికి జీవితాన్ని అంకితం చేశారు. ఆంధ్ర గ్రంథాలయోద్యమ కార్యాలయానికి విజయవాడలో హరిసర్వోత్తమరావు భవనం అని నామకరణం చేశారు.

దొందు దొందే..



మన రాష్ట్రంలోని ప్రధాన పత్రికలు రెండు రాజకీయ శిబిరాలుగా చీలిపోయిచాలా కాలం అయ్యింది. ఒకరు అవునంటే మరొకరు కాదనడం అందుకు అనుగుణంగా వార్తలను వండివార్చడంలో పోటాపోటీలు పడుతుంటాయి. పరస్పర యుద్ధ భేరీలు మోగిస్తుంటాయి. అయితే ఈ రెండు శిబిరాలు ప్రజా సమస్యలను, ఉద్యమాలను తమ పత్రికల్లో కనిపించకుండా చేయడంలో ఒకే విధానాన్ని అనుసరిస్తున్నాయంటే ఆశ్చర్యంగా వున్నా అదే సత్యం. ఈ వారంలో రాష్ట్రంలో జరిగిన కొన్ని పరిణామాలు వాటిపట్ల ఈ పత్రికలు అనుసరించిన వైఖరులు గమనిస్తే వీరి ఏకత్వం మరింత స్పష్టంగా అర్థమవుతుంది.

మన రాష్ట్రాన్ని పట్టిపీడిస్తున్న సమస్యల్లో పోలవరం ముంపు బాధితుల సమస్య అతి ప్రధానమైంది. ప్రకృతి ఒడిలో అతి నిర్మలంగా బ్రతికే గిరిజనులను పాలకులు అభివృద్ధి పేరుతో శాపగ్రస్తులుగా మార్చేసారు. విద్య, వైద్యం, రోడ్లు, మంచినీటి సదుపాయాలు లేని వెలివాడలలో అనాదబిడ్డలుగా వొదలేసారు. ఈ దీనుల పక్షాన నిలవాల్సిన ప్రధాన మీడియా అటువైపు కన్నెతి చూడడంలేదు. ఎప్పుడైనా చూస్తే పోలవరంలో అద్భుతం జరిగిపోతుందని, లేదా అధ:పాతాళానికి దిగజారిపోతుందని రాజకీయ కోణంలో రాయడమేతప్ప ప్రాజెక్టుకు సమిధలైపోతున్న గిరిజనుల బ్రతుకుల గురించి రాసిన పాపాన పోవడం లేదు. అంతరిక్షయానంలో దూసుకుపోతున్న నేటి కాలంలో డోలి మోతల్లో గర్భవతులను తీసుకవెడుతున్న గాథలు, రోజు కిలోమీటర్లకు పైగా నడిచి ప్రాథమిక పాఠశాలకు వెలుతున్న పసిబిడ్డలు, రోగాలతో రొప్పులతో ప్రాణాలు కోల్పోతున్న యువతీ యువకుల గురించి రాయడానికి వీరి కళంలో సిరావుండదు, వీరి పతిక్రల్లో చోటు దక్కదు. ముంపు బాధితుల సమస్యలు ప్రత్యక్షంగా తెలుసుకుని ప్రభుత్వం దృష్టికి తేవడానికి, పార్లమెంట్‌లో వినిపించడానికి సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి ఎం.ఎ. బేబి, ఉత్తమ పార్లమెంటేరియన్ జాన్ బ్రిట్రాస్ ఆధ్వర్యంలో రెండు బృందాలు గత శని, ఆదివారాల్లో అటవీ ప్రాంతాల్లో పర్యటించాయి. కొండలు, గుట్టలు, వాగులు, వంకలు దాటి చెట్టుకొకరు పుట్టకొకరుగా వున్న గిరిజనుల దరికి చేరి వారి బాధలను పరిశీలించిన వార్తలు ఈ రెండు శిబిరాల ప్రధాన మీడియా సంస్థలకు కనిపించలేదు. జాతీయ పత్రికలు రాసిన తర్వాత కూడా వీరి కనీస కంటిచూపునకు ఆ దీనుల బాధలు నోచుకోలేదు. ఇది ఏదో కాకతాళీయమో, అశ్రద్ధో, నిర్లక్ష్యమో అనుకుంటే పొరపాటు. ముంపు బాధితుల బాధలు రాస్తే దానికి కారణమైన కేంద్రం గురించి రాయాలి, కేంద్ర పాలకుల ఆగ్రహానికి గురికాకుండా వారి కరుణకటాక్షాలు తమ బాసుల మీద కొనసాగేలా చూడడం కోసం గిరిజన బిడ్డల గాధలను అడవికి ఒదిలేశారు.

నెల్లూరు జిల్లా కరేడు గ్రామంలో బలవంతపు భూ సేకరణకు వ్యతిరేకంగా రైతులు ఊరుమ్మడిగా ఏకమై పోరాడుతున్నారు. తమ గ్రామంలో తాము కలిసి కూర్చొని మాట్లాడుకోవడానికి వీలులేకుండా 30 యాక్ట్ నిర్భందంలో గ్రామస్తులు బ్రతుకుతున్నారు. మా భూమి ఇవ్వం అంటున్నందుకు అక్రమ కేసులను ఎదుర్కొంటున్నారు. వాస్తవ పరిస్థితులను పరిశీలించేందుకు, ఆ అన్నదాతలకు అండగా నిలిచేందుకు సోమవారం రైతు, వ్యవసాయ కార్మిక సంఘాలు, వామపక్ష పార్టీల నేతలు కరేడు గ్రామానికి వెళ్లారు. పరమార్శకు వచ్చిన నాయకులను ప్రజలు కలవకుండా గ్రామాన్ని వందల మంది పోలీసులు చుట్టుముట్టి నాయకులను బలవంతాన అరెస్టు చేసి పోలీసు స్టేషన్స్‌లో రోజంతా నిర్భంధించారు. ఇంత జరిగితే ఈ రెండు మీడియా శిబిరాలకు ఇది ప్రజా వార్తగా కనిపించలేదు. ఏదో ఇచ్చామంటే ఇచ్చామన్నట్లు ఓ మూలకు ఇంత రాశారు. ఇదే భూ సేకరణ మీద గతంలో పేజీల కొద్ది రాసిన వారు ఇప్పుడు దీర్ఘనిద్రలో వుంటే, అప్పుడు కీర్తించిన వారు కాగల కార్యం జరిగిపోతున్నందుకు మౌనదీక్షలో వున్నారు. కారణం ఏ కంపెనీ కోసం భూ సేకరణ జరుగుతుందో ఆ యజమాని ఈ రెండు మీడియా శిబిరాల రాజకీయ శ్రేయోభిలాషులకు అస్మదీయుడు కావడమే.

విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సుదీర్ఘకాలం కార్మికులు పోరాడుతుంటే అది ఆంధ్రుల హక్కుగా వీరికి గుర్తుకు రావడంలేదు. వేలాది కాంట్రాక్టు కార్మికులను బలవంతాన తొలగిస్తున్నా, పర్మినెంట్ కార్మికులను విఆర్ఎస్ పేరుతో ఇంటికి సాగనంపుతున్నా, 33 యూనిట్లను ప్రైవేటికరిస్తున్న కేంద్రం గురించి రాయకపోవడం దేనికి సంకేతం? అయితే ఓ పత్రిక మాత్రం అప్పుడప్పుడూ ప్రయివేటీకరణ గురించి రాస్తోంది. గత పదకొండు సంవత్సరాలుగా రాష్ట్రానికి అన్ని రకాలుగా తీరని అన్యాయం చేస్తున్న కేంద్ర బిజెపి ప్రభుత్వానికి మరోసారి ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో మద్ధతు ఇవ్వడానికి పాలక, ప్రతిపక్షాలు పోటీలు పడుతుంటే ప్రధాన మీడియా కనీసం పల్లెత్తు రాత రాయలేక పోవడం ఆంధ్రుల ఆత్మాభిమానానికి క్షోభ కాదా! నిత్యం సవాళ్ళు, ప్రతిసవాళ్ళు, ప్రాంతాల పేర్లతో పులులు, సింహాలు అంటూ ప్రగల్భాలు పలికే పార్టీల నేతలు కేంద్రం ముందు ఇంతలా సాగిలపడుతుంటే ఒక్క మాట కూడా రాయలేని స్థితికి మీడియా దిగజారడం పాఠకులు హర్షించరని గుర్తించాలి.

రౌడిషీటర్ రాసలీలలు, కిలాడి లేడి జిత్తులు, వారల కొద్ది ఒకే వార్తను పేజీల కొద్ది రాయడానికి స్థలం వున్న పత్రికల్లో ప్రజావార్తలకు చోటు దక్కాలంటే పాఠకుల నిశిత విమర్శతో పాటు అక్షరాన్ని నిజంగా ప్రజాపక్షం నిలుపుతున్నదేవరో గుర్తించాలి, వాటిని ఆదరించాలి.

-విఆర్

నాటి రాయలకుదురు.. నేటి రాయకుదురు


నేటికి ఆనవాలుగా ఉన్న లింగాకారం సెంటర్ వద్ద ఆనాటి శివలింగం

ప్రజాశక్తి - వీరవాసరం

ఉన్న ఊరు, కన్న తల్లి స్వర్గం కంటే గొప్పది అని అంటారు. ఎవరైనా పరిచయం కాగానే ఏం పేరు? అన్న తరువాత ఏ ఊరు? అని అడుగుతాం అది సంప్రదాయం.. అటువంటి ఊరుకు ఆపేరు ఎలా వచ్చిందని తెలుసుకుంటే ఇలా వచ్చిందా... అని అనుకుంటాం. వీరవాసరం మండలంలో రాయకుదురు అనే పేరుతో ఒక గ్రామం ఉంది. ఆ గ్రామానికి ఆ పేరు ఎలా వచ్చిందో తెలసుకుందాం..

పదహారవ శతాబ్ధంలో గజపతుల పైకి దండయాత్ర చేసిన విజయనగర సామ్రాజ్య చక్రవర్తి శ్రీకృష్ణదేవరాయులువారు కొంతకాలం విడిది చేసిన గ్రామం అగుటచే అంతకుపూర్వం సుందరపురం అనే పేరుతో ఉన్న ఆ గ్రామం రాయలకుదురుగా మారింది. కాలక్రమేనా నేడు రాయకుదురుగా పిలువబడుతుంది. శ్రీకృష్ణదేవరాయులు వారు పదహారవ శతాబ్ధంలో ఈ గ్రామంలో దివానం ఏర్పాటు చేసుకుని, ఇటు మొగల్తూరు, అటు ఆచంట (తూర్పు) పరిగాణ వరకు పరిపాలన సాగించినట్టు చరిత్ర చెబుతుంది. నేటికి ఆయన నివసించిన ఆనవాళ్ల ఇప్పటికీ ఉన్నాయి. ఆయన కొంతకాలం నివసించాడు కాబట్టి కన్నడం భాషలో కుదురు అంటే ఉండటం అని అర్థం. దాంతో రాయలు ఉన్నాడు కాబట్టి రాయలకుదురుగా నేడు రాయకుదురుగా పిలవబడుతుంది. నాడు గుర్రాలు కట్టిన ప్రాంతాన్ని గుర్రాల బీడుగాను, రాయలు వారు ఏనుగుల కొరకు పెద్ద సరస్సును తవ్వించాడు ఆ ప్రాంతాన్ని ఏనుగులకోడుగాను, గుర్రాలకు ఉలవలు ఉడికించే ప్రాంతాన్ని ఉలవలదొడ్డని, నాడు శత్రువుల నుంచి రక్షణ కొరకు ఊరు చుట్టూ తవ్వించిన కందకాన్ని ముడుగుగా, ఊరికి దక్షిణం వైపున ఉన్న చెరువులో మహామంత్రి తిమ్మరుసు స్నానమాడేవారని అందుచేత ఆ చెరువును తిమ్మరాజు చెరువుగా నేటికీ పిలుస్తున్నారు.

రాయకుదురు ప్రథమంగా ఉన్న పేరు సుందరపురం. ఆ పేరుకు కూడా ఒక చరిత్ర ఉంది. పదమూడవ శతాబ్ధికి పూర్వం నేడు లింగాకారం సెంటర్‌గా పిలువబడుతున్న ప్రాంతంలో బాలాత్రిపురసుందరీ సమేత సకల సుందరేశ్వరస్వామివారి ఆలయం ఉండేదని, కాకతీయులు జైత్రయాత్ర జరిపే సమయంలో ఈ గ్రామాన్ని సందర్శించినప్పుడు అప్పటి శిథిలావస్థలో ఉన్న ఆ ఆలయాన్ని కాకతీయ రుద్రుడు చూసి, ఇప్పుడు శివాలయం ఉన్న ప్రాంతంలో ఆ లింగాన్ని తెచ్చి ప్రతిష్ట చేయుటకు ప్రయత్నించగా శివుడు ఆ లింగాన్ని పెకలించవద్దని, తాను ఆలయం లేకపోయినా ఇక్కడే ఉండగలనని చెప్పాడని అంటారు. ఏకరాతి శిలతో నడిరోడ్డు మీద ఉన్న ఆ లింగాన్ని దేవతలు ప్రతిష్టించారని ప్రతీతి. ఈ స్వామివారు సుందరేశ్వరుడు కనుక పూర్వం ఈ గ్రామాన్ని సుందరపురంగా పిలిచేవారు. ఇప్పటికీ ఈ ప్రాంతంలో నడిరోడ్డుపై ఉన్న శివలింగం గ్రామస్తులచే పూజలందుకుంటుంది.

సామాజిక రుగ్మతలన్నిటికీ మూల కారణం...అనేక మందిపై ఆధిపత్యం వహించాలనే కోర్కె.. ఇతరుల శ్రమను దోచుకుని సుఖాలు అనుభవించాలనే కోర్కె.. ఒక తెగకు లేక ఒక గణానికి నాయకునిగా వున్న వ్యక్తి ఆ సామూహిక బలం వల్ల తనకు వచ్చిన శక్తిని...తన వ్యక్తిగత బలంగా భ్రమించి తనను తాను అతిగా ఊహించుకునే తత్వం.

- మగ్జిమ్ గోర్కీ
ప్రపంచ ప్రసిద్ధ రష్యన్ రచయిత.



'ప్రజాశక్తి' వెన్నెముక బొమ్మారెడ్డి



ఆంధ్ర దేశంలో కమ్యూనిస్టు పార్టీ నిర్వహించిన అన్ని పత్రికల్లోనూ పనిచేసిన ఘనత ప్రజాశక్తి'మంతుడు' బొమ్మారెడ్డికే దక్కింది. అన్ని దశలలోను బొమ్మారెడ్డి పత్రికకు వెన్నెముకగా నిలిచారు. 'ప్రజాశక్తి' దినపత్రిక తెలుగు పత్రికా రంగంలో గుర్తింపు తెచ్చుకుని నేడు ఇంతటి సమున్నత స్థితికి చేరుకుని 45వ వసంతంలోకి అడుగు పెట్టిందంటే ఇందులో బొమ్మారెడ్డి కృషి, త్యాగం మరువలేనిది. బొమ్మారెడ్డి పలు పుస్తకాలు, అనువాద రచనలు చేశారు.

1917లో కృష్ణా జిల్లా తేలప్రోలు గ్రామంలో ధనిక రైతు కుటుంబంలో బొమ్మారెడ్డి జన్మించారు. 2006 అక్టోబరు 13న కన్నుమూశారు. ఆయనకు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. ఆ ముగ్గురికి ఆయన కోరుకున్న పద్ధతిలోనే సంస్కరణ వివాహం జరిపించారు. తొమ్మిది పదుల నిండైన జీవితంలో అయిదు పదుల కమ్యూనిస్టు పత్రికా సంపాదకునిగా ప్రస్థానం సాగించారు. 1942లో కమ్యూనిస్టు పార్టీ పత్రిక ప్రజాశక్తి రావడంతో అందులో సబ్ఎడిటర్గా చేరారు. కొన్నాళ్లకే పత్రికను ప్రభుత్వం నిషేధించినా బొమ్మారెడ్డి పత్రికా రంగాన్ని విడనాడలేదు. ఆనాటి 'ఆనంద వాణి' పత్రికకు వ్యాసాలు రాస్తుండేవారు. కమ్యూనిస్టు నాయకులందరూ అజ్ఞాత వాసంలోకి వెళ్లగా బొమ్మారెడ్డి మాత్రం గన్నవరం తాలూకా కపిలేశ్వరపురం వద్ద రహస్యంగా రాజకీయ తరగతులు నిర్వహి స్తుండేవారు. అప్పట్లో 'జనత' పత్రికను ఉపయోగించు కోవలసిందిగా గంగినేని వెంకటేశ్వరరావు కమ్యూనిస్టు పార్టీ నాయకత్వానికి కబురంపారు. 'జనత' పత్రికను కమ్యూనిస్టు పార్టీ తీసుకుని బొమ్మారెడ్డి, మా భూమి నాటక కర్త వాసిరెడ్డి భాస్కరరావును సంపాదక వర్గంగా నిర్వహించారు. ఆలోగా విజయవాడలో పార్టీ నాయకులపై నిర్బంధం ముమ్మరం కావడంతో పత్రికను మూసేసి బొమ్మారెడ్డిని మద్రాసు వెళ్ళమని పార్టీ ఆదేశించింది. మద్రాసులో కమ్యూనిస్టు పార్టీ ఒక లా విద్యార్థి పేరుతో 'సందేశం' అనే వార పత్రికను నడిపింది. బొమ్మారెడ్డి ఆ పత్రికలో కొద్దికాలం పనిచేశారు. ఇంతలో తాపీ ధర్మారావు గారి 'జనవాణి'లో చేరవలసిందిగా పార్టీ ఆదేశించింది. దాంతో బొమ్మారెడ్డి తాపీధర్మారావు కుమారుడు మోహనరావుతో కలిసి ఆ పత్రికలో పనిచేశారు.

మద్రాసులో బొమ్మారెడ్డి లాంటి కమ్యూనిస్టుల పరిస్థితి మరీ ఇబ్బందికరంగా ఉండేది. ఆంధ్రలో పార్టీమీద ప్రభుత్వ నిఘా ఎక్కువ కావడంతో నాయకులు మద్రాసుకొచ్చి తలదాచుకునేవారు. వారికి వసతి ఏర్పాట్లు చేసే బాధ్యత బొమ్మారెడ్డి లాంటి యువకులపై ఉండేది. ఎప్పుడు పోలీసులు కన్ను తమపై పడుతుందోననే వాతావరణంలో నాయకులు ప్రాణాలకు తెగించి పనిచేయాల్సి వచ్చేది. ఇంతలో తెలంగాణా పోరాటం ముగిసి ఆంధ్రలోకి తిరిగి వచ్చి పని చేయడానికి అనువైన పరిస్థితులేర్పడడంతో బొమ్మారెడ్డి విజయవాడ చేరుకుని 'ప్రజాశక్తి' వారపత్రికలో పనిచేయడం ప్రారంభించారు. విశాలాంధ్ర సంపాదకవర్గంలో చేరి పన్నెండేళ్లపాటు అంటే పార్టీలో చీలిక వచ్చే వరకు అందులో పనిచేశారు. చీలిక తరువాత సిపిఐ(ఎం) తరపున 'జనశక్తి' వార పత్రిక నిర్వహించబడుతుండేది. అప్పట్లో 'జనశక్తి' ఎడిటర్ను అరెస్టు చేయడంతో పత్రికా నిర్వహణ బాధ్యతను బొమ్మారెడ్డికి పార్టీ అప్పగించింది.

నాయకులు విడుదలైన తరువాత 'జనశక్తి' దినపత్రికగా మారినా కొన్నాళ్లకు అది మార్క్సిస్టు లెనినిస్టుల చేతికిపోయింది. ఆ తరువాత 'ప్రజాశక్తి' వారపత్రికగా మొదట కొంత కాలం నడిచి తరువాత ద్వైవార పత్రికగా, అటుపిమ్మట దినపత్రికగా మారింది. అన్ని దశలలోను బొమ్మారెడ్డి పత్రికకు వెన్నెముకగా నిలిచారు.

ప్రజాశక్తిని మరువకోయి..

ప్రజాశక్తిని చాటేది
ప్రజలను మేలుకొలిపేది
పెద్దోళ్లను పొగడనిది
పేదోళ్లని మరువనిది
ప్రజాశక్తి పత్రికని మరువకోయి
నిరుపేదల కన్నీళ్లను అక్షరాలలో
నింపి తానున్నది నీకోరకని
చాటి చాటి చెప్పనది
ప్రజాశక్తి పత్రికని
మరవకోయి, మరువకోయి
ప్రజా సమస్యలెక్కడున్నా
అక్కడే నేనున్నానని
దశాబ్దాల తరబడి
చాటిచాటి చెబుతున్నది
ప్రజాశక్తి పత్రికని
మరువకోయి, మరువకోయి

కాలానికి అనుగుణంగా
తనను తాను మార్చు కుంటూ
ప్రజలచేతి ఆయుధమై
పరుగులు తీస్తున్నది
ప్రజాశక్తి పత్రికని
మరువకోయి,
మరువకోయి
ప్రతి అక్షరం ప్రజల పక్షం
ప్రజాబలమే తన బలముగా
జనులను జాగృతి చేయగా
అహర్నిశలు కృషి చేస్తున్నది
ప్రజాశక్తి పత్రికని
మరువకోయి,
మరువకోయి
నీదేరా ప్రజాశక్తి..
నీవేరా ప్రజాశక్తి..